**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తల్లి పాలు తాగి రొమ్మును గుద్దినట్లు మాట్లాడుతున్నాడని కోనసీమ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభాకరరావు వైసిపి మంత్రులపై ధ్వజమెత్తారు. నిన్న కాంగ్రెస్ పార్టీను ఒక శవంతో పోల్చిన మంత్రి పెద్దిరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ పెద్దిరెడ్డి మీ రాజకీయ జీవితం ఎక్కడి నుండి ప్రారంభమైంది తెలుసుకుని మాట్లాడటం మంచిదని, నీకు రాజకీయ భిక్ష పెట్టిన తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం నీ దిగజారుడు తనానికి నిదర్శనమని కామన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నీవు శవంగా పోల్చడం నీవు మీ ప్రభుత్వం వైఎస్ షర్మిల బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి మీ నాయకుడు మీరు అభద్రతకు లోనై ఏం మాట్లాడాలో తెలియకుండా పిచ్చపిచ్చగా మాట్లాడుతూ అధికారం కోల్పోతున్నాం అన్న భయంతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మీరు చేస్తున్న విమర్శలు ప్రజలు గమనిస్తున్నారని తొందరలోనే నీకు ప్రజలు గుణపాటం చెబుతారని,

ఇప్పటికైనా మంచిగా మీరు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని కాంగ్రెస్ పార్టీకి క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంటెద్దు బాబి, మహమ్మద్ ఇస్మాయిల్ ఆరిఫ్, కుడిపూడి శ్రీను, వడ్డీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట పార్లమెంటుపై టిడిపి నజర్

## - మదనపల్లె కేంద్రంగా కొత్త జిల్లా ఎత్తుగడ
## - బరిలోకి బలమైన అభ్యర్థి బాల సుబ్రమణ్యం
## - మంత్రి పెద్దిరెడ్డి లక్ష్యంగా పావులు కదుపుతున్న బాబు

**కడప ఫిబ్రవరి 05, ప్రభాతవార్త బ్యూరో:** వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహ న్‌రెడ్డిని ఢీ కొనడం ఒక ఎత్తు అయితే సొంత జిల్లాలో కొరకరాని కొయ్యగా మారిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని దెబ్బతీయడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగా రాజంపేట పార్లమెంట్‌పై బాబు ప్రత్యేక దృష్టి సారించారు. రాజంపేట పార్లమెంట్ నంద రైల్వేకోడూరు ,రాజంపేట, రాయచోటి,పీలేరు, మదనపల్లె, పుంగనూరు, తంబళ్ళపల్లె నియోజక వర్గాలు ఉండగా పెద్దిరెడ్డి తనయుడు మిథు న్‌రెడ్డి ఎంపిగా కొనసాగుతుండగా, పుంగనూరు అసెంబ్లీకి పెద్దిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పుంగనూరు చిత్తూరు పార్లమెంట్ జిల్లాలో ఉన్నప్పటికి పార్లమెంట్‌కు మాత్రం రాజంపేటలో భాగంగా ఉంది. అంతే కాక ఇదే పార్లమెంట్ పరిధిలోని తంబళ్ళపల్లెఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి సోదరుడు ద్వారకనాథరెడ్డి ఉన్నారు. పెద్దిరెడ్డి పరివారం మొత్తం ఇదే పార్లమెంట్‌లో తమ హవా కొనసాగిస్తున్నారు. గత శాసన సభ ఎన్నికల్లో ఈ పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజకవర్గాలను వైసిపి హస్తగతం చేసుకుంది. వచ్చే ఎన్నికల్లో కూడా తన సత్త చాటాలని పెద్దిరెడ్డి కుటుంబం ప్రయత్నిస్తోంది. వీరి ఆధిపత్యానికి గండి కొట్టాలని తెలుగుదేశం పార్టీ వ్యూహం పన్నుతోంది. తాము అధికారంలోకి వస్తే మదనపల్లె కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేస్తామని ఇటీవల పీలేరు బహిరంగ సభలో చంద్రబాబు ప్రకటించారు. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో భాగంగా ఉన్న పీలేరు, పుంగనూరు, తంబళ్ళపల్లె నియోజకవర్గాలను కలిపి నూతన జిల్లా ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. వ్యూహాత్మకంగానే కొత్త జిల్లాను ప్రకటించి నట్లు తెలుస్తోంది. 2004 నుండి ఇప్పటి వరకు తెలుగుదేశం పార్టీ ఇక్కడ గెలవలేదు. ఈ సారి మాత్రం ఈ ఎంపి స్థానాన్ని దక్కించుకోవాలని బలమైన అభ్యర్థిని బరిలోకి దింపుతున్నారు. రాయచోకికి చెందిన మాజీ ఎంపి, మాజీ ఎమ్మెల్యే అయిన సుగవాసి పాలకొండ్రాయుడు కుమారుడు సుగవాసి సుబ్రమణ్యంను రాజంపేట పార్లమెంట్ బరిలో నిలుపనున్నారు. ఈయన గతంలో కడప జిల్లా జెడ్పీ చైర్మెన్‌గా పనిచేశారు. 2012లో జరిగిన రాయచోటి ఉప ఎన్నికల్లో టిటిపి తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. విద్యావంతుడైన సుబ్రమణ్యం రాజకీయంగా మంచి అనుభవంతో పాటు నియోజకవర్గంలో గట్టి పట్టు ఉంది. ఆయన తండ్రి సుధీర్ఘ కాలం ఎమ్మెల్యేగా, ఎంపిగా పనిచేయడం సుబ్రమణ్యంకు కలిసి వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈయన పార్లమెంట్ వ్యాప్తంగా పర్యటనలు చేస్తూ అందరి మద్దతును కూడగడుతున్నారు. ఏడు నియోజకవర్గాల ఇన్‌చార్జీల అమోదంతోనే సుబ్రమణ్యంను ఎంపి అభ్యర్థిగా ఆ పార్టీ నిర్ణయించింది. పార్లమెంట్ పరిధిలో బలిజల ఓట్లు అధికంగా ఉండడంతో జనసేనతో టిడిపి పొత్తు కూడా ఆ పార్టీకి లాభించే అవకాశం ఉంది. అయితే పుంగ నూరు, పీలేరు, నియోజకవర్గాలు మినహాయించి మిగిలిన ఐదు చోట్ల టిడిపి అభ్యర్థులను ప్రకటించలేదు. పీలేరుకు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, పుంగనూరుకు చల్లా రామకృష్ణారెడ్డిలను ప్రకటించారు. రాజంపేట అసెంబ్లీపై జనసేన ఆశలు పెట్టు కుంది. రాయచోటిలో టికెట్టు కోసం ముగ్గురు నేతలు పోటీ పడుతుండగా మదనపల్లె స్థానాన్ని ముస్లిమ్ మైనార్టీలకు కేటాయిస్తారనే ప్రచారం జరుగుతోంది. రైల్వేకోడూరు ఎస్సీ రిజర్వుడు కాగ తంబళ్ళపల్లెలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ కుటుంబం నుండి కాని లేదా మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ పేర్లు పరిశీనలో ఉన్నట్లు తెలిసింది. వైసిపి మాత్రం రాజంపేట, మదనపల్లె ఎమ్మెల్యేలను మార్చింది. రాజంపేటకు సిట్టింగ్ ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి స్థానంలో కడప జిల్లా జెడ్పీ చైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌భాషాను మార్చి నిస్సార్ అహ్మద్‌ను ప్రకటించారు. మిగిలిన ఐదు నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకే సీట్లు దక్కే అవకాశాలు ఉన్నాయి.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకుంటున్న రష్యాదేశస్తులు

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో శివరాత్రికి సన్నాహాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని పంచభూత లింగాల్లో వాయులింగే శ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు సిద్ధమౌతుంది. ఓ వైపు పాలకుల ఆదేశాలతో అధికారులు పరుగులు తీస్తున్నారు. పనుల నిర్వహణలో తలమునకలై ఉన్నారు. వచ్చేనెల 3 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు ప్రారంభం కానున్నాయి. అయితే ఇక్కడి ఆలయానికి నియమించిన ఇఓ నాగేశ్వరరావు ఇంకా బాధ్యతలు చేపట్టలేదు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో అత్యధిక ప్రాధాన్యత కల్గిన ఉత్సవం మహాశివరాత్రి.ఈ ఉత్సవాలను 13రోజుల పాటు బ్రహ్మోత్సవాలుగా నిర్వహించటం ఆనవాయితిగా వస్తుంది.ఈ నేపథ్యంలో ఈ నెలంతా ఆలయంలో ఉత్సవాల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు.ఈ నెల 9న శ్రీకాళహస్తీశ్వ రాలయంలో తై అమావాస్య సందర్భంగా భక్తుల సందడి అధికంగా ఉంటుంది. ఈ నేల 9 వ తేది శుక్రవారం వస్తుంది. ఆ రోజు భరద్వాజ మహాముని తపస్సు చేసిన భరద్వాజ తీర్థంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు, పూజలు నిర్వహిస్తారు.ఈ ఉత్సవాన్ని స్థానికుల అత్యధిక సంఖ్యలో పాల్గొంటారు. ఏడాదిలో ఒకే ఒక రోజు లోబావిలో స్వామి అమ్మవార్లను తరలించి అక్కడ సేవలందిస్తారు. ఈ మేరకు భరద్వాజ మహర్షి పూజలు నిర్వహించిన 'భరద్వాజేశ్వరుని లింగానికి' విశేష పూజలు నిర్వహిస్తారు. తరువాత గ్రామోత్సవం నిర్వహిస్తారు. కాగా ఈనెల 16న రథ సప్తమి. ఈ ఉత్సవానికి కూడా అత్యంత ప్రాధాన్యత ఉంది. సూర్యప్రభవాహనంపై స్వామి అమ్మవార్లను గ్రామోత్సవం నిర్వహిస్తారు. కాగా 20న భీష్మఏకాదశిని నిర్వహిస్తారు. 24న పవిత్ర స్వర్ణముఖిలో ఏటి ఉత్సవాన్ని నిర్వహిస్తారు.ఇక్కడ పంచమూర్తులను తీసుకెళ్ళి పూజలు నిర్వహిస్తారు. త్రిశూల స్నానాన్ని నిర్వహిస్తారు. ఉత్సవం ప్రాధాన్యతను వివరిస్తారు.ఈ ఉత్సవానికి పట్టణం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు, మహిళా భక్తులు హాజరౌతారు. ఈ నెల 25న ధోపోత్సవం నిర్వహిస్తారు.ఈ మేరకు ఏర్పాట్లు ను అధికారులు చేపట్టారు.

శివయ్య సేవలో రష్యా భక్తుల పూజలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇటీవల కాలంలో విదేశీ భక్తులు పూజలు జరుపుకుంటున్నారు.ఈ నేపథ్యంలో సోమవారం స్వామి అమ్మవార్లకు ప్రతిపాత్రమైన రోజు.సాధారణంగా భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. అలాగే రాహుకేతు నివారణ పూజలు జరుపుకోటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో రష్యా దేశస్థులు రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకున్నారు.

# మృత్యుంజయస్వామికి అభిషేకం

**శ్రీకాళహస్తి, జనవరి 5 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభి షేకాలతో పునీతమౌతుంది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల వినరగహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్య క్రమూలు నిర్వహించారు. శ్రీ కాళహస్తీశ్వ రాల యంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమ వారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వ హించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆన వాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షా భావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్న పుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించేవారు.

# కాకాణీ.. చంద్రబాబు కాళ్లు పట్టుకున్న నువ్వు విచారణకు పిలవమంటావా?

## టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**నెల్లూరు ఫిబ్రవరి 5, ప్రభాతవార్త-వైద్యం** తనపై నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన కేసులో నువ్వు 7ఏళ్ళు కటకటాపాలు అవడం ఖాయమని, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పష్టంచేశాడు. సోమవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని గాంధీనగర్‌రోడ్డులో ఉన్న సోమిరెడ్డి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులో జరిగిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఫైళ్ళ దొంగతనం కేసులో కుక్కే గెలిచిందన్నాడు. పాత ఇనుముకోసం ఇద్దరు దొంగలు కోర్టు ఆవరణలోకి వెళితే కుక్క అరిచిందని, 17కోర్టులున్న సముదాయంలో కాకాణి కేసుకు సంబంధించిన ఫైళ్ళు ఉన్న కోర్టులోకే దొంగలు వెళ్ళేలా కుక్క మొరిగిందని, ఆనాటి ఎస్పీ విజయరావు చెప్పడం సిగ్గుచేటన్నాడు. విజయరావు చెప్పిన మాటనే నేడు సీబిఐ చెప్పడం దారుణమన్నారు. అయితే ఆ ఫైళ్ళ దొంగతనం కేసులో చివరిగా లబ్ధి పొందింది మాత్రం గోవర్ధన్‌రెడ్డేనన్నారు. అందు లో నూటికి నూరుపాళ్ళు విజయరావు హస్తం ఉందని సోమిరెడ్డి వక్కాణించాడు. కోర్టు ఆవరణలో 15వేల కేసులకు సంబంధించిన ఫైళ్ళు ఉంటే ఆ దొంగలకు ఒక్క కాకాణి కేసుకు సంబంధించిన ఆధారాలున్న ఫైలు మాత్రమే దొరకడం ఆశ్చర్యంగా ఉందని, అందులో ఎంత నిజం ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చన్నాడు. ఫ్లాట్‌ఫారంపై బతికే చిల్లరదొంగలు ల్యాప్‌టాప్, మొబైల్‌లోని డేటాను కూడా కుక్క డైరెక్షన్‌లోనే తొలగించేశారని సోమిరెడ్డి ప్రశ్నించాడు. ఇప్పటికే సీబిఐ చార్జిషీటు మాత్రమే ఫైలు చేసిందని, కోర్టు అనుమతించి కేసు క్లోజ్ చేయవచ్చు లేకపోతే మరలా రివ్యూ చేసి పునర్విచారణకు ఆద ేశించే అవకాశం కూడా ఉందని ఆయన గుర్తు చేశాడు. ఈ కేసులో నువ్వేదో గెలిచి నట్లు టపాసులు కాల్చు కుని కాలర్ ఎగరేస్తూ చంద్ర బాబుని ద మ్ముంటే



విచారణకు సిబిఐని కోరమని, నీకు నోటికొచ్చినట్లు మాట్లాడడం సరికాదని కాకాణి అంటూ సోమిరెడ్డి హెచ్చరించాడు. నువ్వు 8కేసులు, మీ నాయకుడు జగన్ 31కేసుల్లో ముద్దాయిలుగా ఉంటూ నిజా యతీపరుడైన చంద్రబాబుపై అవాకులు, చవా కులు పేలితే మర్యాదగా ఉండదని హెచ్చరిం చాడు. ఇప్పుడు గెలవవచ్చేమో, నకిలీ డాక్యు మెం ట్ల కేసులో కటకటాలు పాలవడంఖాయమన్నారు.

# భీమవరం మావుళ్లమ్మకు దుర్గమ్మ సారె

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 5, ప్రభాత'వార్త' :** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన బీమవరం మావుళ్ళమ్మ అమ్మవారికి ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మ సోమవారం సారెను పంపింది. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు ఆదేశాల మేరకు వైదిక పండితులు సారెను మావుళ్ళమ్మ దేవస్థానంఅధికారులకు అందజేయగా అక్కడ దుర్గమ్మ సమర్పించిన సారెకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మావుళ్ళమ్మ దేవస్థానం వేదపండితులు తదుపరి మావుళ్ళమ్మ అమ్మవారికి ఆ సారెను సమర్పించారు. వైదిక పండితులు ఉండి శ్రీనివాస్ శాస్త్రి, కుందుర్తి శేఖర్‌శర్మ, దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు వెంకట రాజు, ఫెస్టివల్ సెక్షన్ కె శ్రీనివాస్ రెడ్డిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ కు అలంకరణ నిమిత్తం 25 గ్రాముల బరువైన 3 బంగారు నాణేలను సోమవారం వైజాగ్‌కు చెందిన శ్రీకాంత్ వర్మ సాగి, ఆయన కుటుంబ సభ్యులు ఆలయ అధికారులకు అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం పలికి దుర్గమ్మ చిత్రపటాన్ని అందజేశారు. దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రాలను బహుకరించారు. ధర్మ పథంలో భాగంగా దుర్గమ్మ ఆలయంలో శ్రీ అమ్మవారిని కీర్తిస్తూ సాగిన కీర్తనలకు కళాకారిణులు అందించిన నృత్య ప్రదర్శనలు భక్తులను అలరించాయి. మహాగణపతి ం అంటూ ప్రారంభమైన ఈ నృత్యరీతులు నారాయ ణాచ్యుత, కొండలలో నెలకొన్న, ముద్దుగారే యశోద, చక్కని తల్లికి చాంగుభళా అంటూ కొనసాగి అటుపై నందగోపాల, జయజనార్ధన వంటి కీర్తనలతో ఆబాల గోపాలన్ని భక్తితన్మయత్వంలో ఓలలాడించాయి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ

నిట్ నెం.281 టు 282/ఏటీఓ/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 01.02.2024

ఏలూరు జిల్లాలోని వివిధ గ్రాంట్‌లో మంజూరు కాబడిన 2 పనులకు అంచనా విలువ : రూ.20.00 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ల స్వీకరణ తేది: 04.02.2024 నుండి 19.02.2024, మ.3.00గం. వరకు. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in లో పొందవచ్చును.

సం/-. కార్యనిర్వాహక ఇంజనీర్, పి.ఆర్., పి.ఐ.యు. డివిజన్, ఏలూరు.

DIPR.No. 12795/CL/Advt/1/1/2022-23 తేదీ: 05.02.2024

వార్త

బ్రహ్మాండమైన తప్పులు ఎన్నో చేసిన తరువాత గాని ఎప్పుడూ, ఎవరూ గొప్పవారు కాలేరు.

-మొలియర్

## ప్రకృతితో చెలగాటాలొద్దు

మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణనష్టం, ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనేక మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది మానవుడినే. పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సాలకు, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతున్నా పట్టించుకునే వారే లేకుండాపోతున్నారు. పర్యావరణాన్ని కాపాడడాన్ని అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు చేస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు మొదలుపెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనవాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ, విధ్వంసం కొనసాగుతూనే ఉంది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో దశాబ్దంలో భారత జనాభా దాదాపు 150 కోట్లకు చేరుకుంటుందని అందుకు తగినట్లుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి పెరుగుతుందని, ముఖ్యంగా అటవీ సంపద హరించుకుపోతుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారత్‌లో దాదాపు ప్రతి రోజూ మూడువందల ఎకరాలకుపైగా అటవీ భూములు అదృశ్యమైపోతున్నాయని ఐక్యరాజ్య సమితి నివేదికలో వెల్లడించింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు, నదీలోయలో ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలెన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ కాగితాలు మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలుపడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమైపోతున్నాయి. ప్లాస్టిక్ వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. ఈ ప్లాస్టిక్ పర్యావరణానికి ఎంతటి నష్టం చేకూరుస్తున్నదో ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికార వర్గాలు విఫలమవుతున్నాయనే చెప్పొచ్చు. ఇక పెట్రోల్ డీజిల్ వంటి ఇంధనాల వాడకం గురించి చెప్పక్కర్లేదు. వాహన కాలుష్యనియంత్రణ మాటలకే పరిమితమవుతుంది. ఎన్ని చట్టాలు చేసినా, మరెందరిపై జరిమానా విధించినా పెరుగుతున్న వాహనాల సంఖ్య రెట్టింపుస్థాయిలో వాహన కాలుష్యాన్ని పెంచుతున్నది. ఇక పరిశ్రమలు వదులుతున్న పొగ, ధూళికణాలు తదితరవన్నీ కలిసి వాయుకాలుష్యాన్ని పెంచుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ లాంటి ప్రదేశంలో వాయుకాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. నీటి కాలుష్యం పరిస్థితి అదుపు తప్పుతున్నదేమో. పెరుగుతున్న మురికివాడల నుండి వెలువడుతున్న కలుషిత నీరు అంచలంచెలుగా నదుల్లోకి చేరుకొని పెద్దపెద్ద నదులనే మురికి కూపాలుగా మారుస్తున్నాయి. ఇలాంటి కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీరప్రాంతాలు, దీవులతో సహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఏనాడో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతిగా ప్రకృతి తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురియడం లేదు. కురిస్తే అదే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల పెరిగిపోతున్నది. వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు లాంటి ఉపద్రవాలు చోటుచేసుకుంటున్నాయి. యేటా 380కిపైగా ప్రపంచవ్యాప్తంగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ఉపద్రవాలతో ప్రాణాలు పోగొట్టుకుంటే కోట్ల సంఖ్యలో రోగపీడితులు అవుతున్నారు. పాకిస్థాన్, ఇరాన్, హైతీ, న్యూజిలాండ్, నేపాల్ లాంటి ఎన్నో దేశాల్లో గత యేడాది వచ్చిన భూకంపాలు విలయమే సృష్టించాయని చెప్పొచ్చు. సిరియాలో భూకంపం కారణంగా దాదాపు తొమ్మిదివేల మందికిపైగా అసువులు బాశారు. ఆ తర్వాత మొరోకోలో వచ్చిన ప్రకంపనాలతో దాదాపు నాలుగువేల మంది జీవితాలు సజీవమయ్యాయి. పశ్చిమ అఫ్ఘానిస్థాన్‌లో వచ్చిన భూప్రకంపనాలు విలయమే సృష్టించాయని చెప్పొచ్చు. మనదేశానికి సంబంధించి కూడా అనేక ప్రాంతాల్లో భూప్రకంపనాల వార్తలు వింటూనే ఉన్నాం. చెన్నై, ముంబయి, కోల్‌కోత, పూణె, ఢిల్లీ లాంటి దాదాపు 70 నగరాలకు భూకంపాలు పొంచి ఉన్నట్లు శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఇక వరదలు, తుఫాన్‌లతో వ్యవసాయరంగం కుదేలైపోతున్నది. తుఫాన్ బారి నుంచి తీరప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివి సీమలో సంభవించిన తుఫాన్ సిరి ధాన్యాలతో తులతూగే ఆ ప్రాంతాన్ని శవాల సీమగా మార్చివేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి మరిచిపోలేకపోతున్నారు. ఏదిఏమైనా ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. ప్రధానంగా ప్రజల్లో అవగాహన పెంచాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మరెన్నో వలయాలు తప్పవు. భారీ మూల్యం చెల్లించక తప్పదు.



మీరు సాహసంతో పనిని చేపట్టలేకపోతే, మీరు ఓటమికి గురికానేకారు. కాని మీరు జీవితంలో ఏదీ సాధించలేకపోతారు.

వినోబాభావే



మీ గౌరవ మర్యాదలు పెరగాలంటే మంచి గుణాలున్న వారి సాంగత్యాన్ని పెంచుకోండి. చెడు సహవాసం చేయడం కంటే ఒంటరిగా ఉండటం మంచిది.

వివేకానంద

# ఆర్థిక అంతరాలు అంతరిస్తేనే అభివృద్ధి సాధ్యం

**భారతదేశం జనాభా దేశాభివృద్ధికివరంగా భావించవచ్చు. ఇదే సందర్భంలో యువతను వ్యసనాలకు దూరంగా ఉంచాలి. యువతకు నాణ్యమైన విద్యనందించాలి. వారిలో నైపుణ్యాలను పెంచాలి. వారికి తగిన ఉపాధిఅవకాశాలను కల్పించాలి. నైపుణ్యత గల యువత వలన దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధిబాటలో పయనిస్తాయి. జిడిపి వృద్ధిశాతం పెరుగుతుంది. పేదరిక నిర్మూలన, యువత నిర్మాణాత్మకమైన వైఖరిపై అభివృద్ధి ఆధారపడి ఉంది. భారతదేశంలో పేదరికం సమసి పోతున్నదని ఇటీవల ప్రధాని మోడీ వివరించారు. దేశంలోని ప్రజల జీవన ప్రమాణాలు, వారి వ్యక్తిగత సందప పెరగాలి. ఆర్థిక అంతరాలు అంతరించాలి. అదే నిజమైన అభివృద్ధి.**



సుంకవల్లి సత్తిరాజు

ప్రపంచ ఆర్థిక గమనంలో అప్పుడప్పుడూ అల్లకల్లోల పరిస్థితులు ఏర్పడతాయి. కరోనా మహమ్మారి నుండి తేరుకునేలోగా రష్యా, ఉక్రెయిన్ల మధ్య భీకరయుద్ధం సంభవించింది. కేవలం కొద్దిరోజుల్లో ముగుస్తుందనుకున్న ఈ యుద్ధం క్యాలెండర్లు మారినా పరిసమాప్తి కావడం లేదు. గతంలో మాదిరిగా యుద్ధ ప్రభావం కేవలం ఒక ప్రాంతానికో, ఒక దేశానికో పరిమితమయ్యే పరిస్థితులులేవు. ఎక్కడ ఏచిన్న తప్పిదం జరిగినా, ఆ పరిణామ ఫలితం ప్రపంచవ్యాప్తంగా పెను ప్రభావం చూపే అవకాశం ఉందనడానికి వర్తమాన ప్రపంచంలో నెలకొన్న ఆర్థిక సంక్షోభమే ప్రత్యక్ష నిదర్శనం. ప్రపంచదేశాలు ఆర్థికంగా బలపడాలంటే ఆయాదేశాల్లో ఉండే ఆర్థిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. సుస్థిరమైన, అవినీతి రహితమైన పాలనా వ్యవస్థలు ఏర్పడాలి. శాంతి భద్రతల పరిస్థితులు సజావుగా ఉండాలి. జనాభా పెరుగుదల అదుపులో ఉండాలి. నిరంతరమైన అభివృద్ధి ప్రణాళికలతో, పకడ్బందీగా కార్యాచరణ కొనసాగాలి. అప్పుడే పేదరికం అంతమవుతుంది. ప్రపంచంలో రెండువందల సంవత్సరాల క్రితం 100 కోట్ల జనాభా ఉండేది. అది 2024సంవత్సర ప్రారంభానికి 800 కోట్లకు దాటింది. భారతదేశం స్వాతంత్య్రం వచ్చే నాటికి కేవలం 34కోట్ల జనాభా ఉండేది. భారతదేశంలో జనగణన జరగని కారణంగా ప్రస్తుత జనసంఖ్యను కచ్చితంగా నిర్ధారించకపోయినా కొన్ని విశ్వసనీయ గణాంకాల ప్రకారం144 కోట్లుగా అంచనా వేయడం జరిగింది. చైనా 142కోట్లు, అమెరికా 34కోట్లు, రష్యా 14కోట్లు, జర్మనీ 83కోట్లు, ఫ్రాన్స్ 64 కోట్లు, యు.కె 67 కోట్ల జనాభా కలిగి ఉన్నాయి. ప్రపంచ జనాభాలో భారతదేశం, చైనాలు సుమారు 35శాతం భాగస్వామ్యం కలిగి ఉన్నాయి. అమెరికా నాలుగు శాతం, ఇండోనేషియా మూడున్నరశాతం, పాక్ సుమారు మూడు శాతం ప్రపంచ జనాభాలో భాగస్వామ్యం కలిగి ఉన్నాయి. నైజీరియా, బ్రెజిల్ దేశాలు మూడుశాతానికి దగ్గరగా, బంగ్లాదేశ్ రెండు శాతానికి కొంచెం ఎక్కువగా ప్రపంచంలో జనాభా భాగస్వామ్యం కలిగి ఉన్నాయి. అయితే జనాభాను బట్టి పూర్తిస్థాయిలో అభివృద్ధిని అంచనా వేయలేం. జనాభా ఎక్కువగా ఉన్నా యువజనం తక్కువగా ఉన్నా ఆర్థికంగా అభివృద్ధి చెందడంకష్టసాధ్యం. ఏదైనా ఒక దేశం ఆర్థిక పరిస్థితిని నిర్ణయించే ప్రాతిపదికన జిడిపి (గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్)అని ఆర్థిక శాస్త్రనిపుణుల భావన. ఒకదేశం అభివృద్ధి, ఆ దేశంలో ఉండే ఆర్థికఅనుకూల పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. సహజ వనరుల సక్రమ వినియోగం, ఎగుమతులు, దిగుమతులు, కొనుగోలు శక్తి ప్రజల జీవన ప్రమాణాలు, ప్రభుత్వం వివిధ రంగాలకు, ప్రజాప్రయోజనాలకు పెడుతున్న ఖర్చులు, ప్రభుత్వానికి వివిధ మార్గాల ద్వారా లభిస్తున్న ఆదాయం తదితర విషయాలన్నీ జిడిపి లెక్కింపులో ప్రధాన పాత్ర వహిస్తాయి. ఏ దేశమైనా ఆర్థికంగా బలంగా ఉంటేనే ఇతర దేశాలు ఆయా దేశాల్లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకువస్తాయి. రాజకీయ సుస్థిరత, అలజడులకు తావులేని ప్రశాంతమైన వాతావరణం, భద్రత, ఇతర దేశాలతో గల సౌహార్ద వాణిజ్యసంబంధాల వలన పెట్టుబడులకు అవకాశమేర్పడుతుంది. ఇతర దేశాల పెట్టుబడులను సద్వినియోగం చేసుకుని, విద్యాధిక యువతకు ఉద్యోగఅవకాశాలు కల్పిస్తే వారి జీవన ప్రమాణాల స్థాయి పెరుగుతుంది. కొనుగోలు శక్తి పెరుగుతుంది. ప్రభుత్వాలకు వివిధరకాల పన్నులద్వారా ఆదాయం సమకూరుతుంది. నాణ్యమైన ఉత్పత్తుల వలన విదేశాల్లో గిరాకీ పెరుగుతుంది. తద్వారా ఆదాయం పెరిగి జిడిపిలో వృద్ధిరేటు కనిపిస్తుంది. జిడిపి ఆధారంగా 2024 ప్రారంభం నాటికి అమెరికా, చైనా, జపాన్, జర్మనీలు బలమైన ఆర్థికవ్యవస్థలుగా ఏర్పడ్డాయని గణాంకాలు సూచిస్తున్నాయి. ఇండియా 3730బిలియన్ల యు.ఎస్‌డాలర్ల జిడిపితో ప్రపంచంలో ఐదవ బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏర్పడింది.



గత రెండు సంవత్సరాలుగా బ్రిటన్‌లో సంభవించిన ఆర్థిక మాంద్యం వలన జిడిపి తగ్గి ఆర్థికవ్యవస్థ కుప్పకూలిపోయింది. ప్రస్తుతం బ్రిటన్ కొంతవరకు పుంజుకుంటున్నప్పటికీ ఇంకాపూర్తిస్థాయిలో ఆర్థికంగా కోలుకోలేదని చెప్పాలి. ప్రపంచంలో అతి చిన్నదేశాలు కూడా ధనిక దేశాలుగా ఉన్నాయి. ఐర్లాండ్, సింగపూర్, ఖతార్, లక్సంబర్గ్ దేశాల జిడిపి అధికంగానే ఉంది. ఐర్లాండ్ నాలెడ్జ్ ఎకానమీలో, హైటెక్ విధానాల్లో, వ్యవసాయ ఉత్పత్తులు, వ్యాపారంలో ముందుకు దూసుకుపోతున్నది. ఫోర్బ్స్ నివేదికప్రకారం అమెరికా జిడిపి సుమారు 27 ట్రిలియన్ డాలర్లు, చైనా సుమారు 18ట్రిలియన్ల యు.ఎస్‌డితో, రష్యా 1.8ట్రిలియన్ల డార్లతో జర్మనీ, 4.4 ట్రిలియన్ డాలర్లతో యు.కె 3.3 ట్రిలియన్ డాలర్లతో ఫ్రాన్స్, మూడు ట్రిలియన్‌డాలర్ల జిడిపితో తమ ఆర్థికమనుగడ కొనసాగిస్తున్నాయి. గతంలో జనాభా తక్కువ ఉండడం వలన రవాణా సౌకర్యాలు పరిమితం కావడంవలన, సాంకేతిక వ్యవస్థలు ఇప్పటిమాదిరిగా అభివృద్ధిచెందని కారణంగా ప్రపంచం ఆర్థికగమనం అంతగా వేగం పుంజుకోలేకపోయింది. ఏదేశ ఉత్పత్తులు ఆ దేశానికే పరిమితమై ప్రపంచం ఎక్కడో దూరతీరాల మధ్య ఉన్నట్టు అగుపించేది. అయితే ప్రస్తుత పరిస్థితులు వేగంగా మారిపోతున్నాయి. అన్నిదేశాలు ఇతర దేశాలపై ఆధారపడక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి. సరళీకృత ఆర్థిక విధానాలు, ప్రపంచీకరణ వలన వివిధదేశాల ప్రజల మధ్య రాకపోకలు విస్తృతమైనాయి. ఆధునిక రవాణా సౌకర్యాలు పెరిగాయి. సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు సంతరించుకున్నాయి. ఒకప్పుడు ఇతర దేశాలకు పోయి విద్యార్జన చేసినా, ఉద్యోగాలు చేసినా మేధాశక్తి తరలిపోయిందని, బ్రెయిన్ డ్రెయిన్ వలన నష్టం వాటిల్లుతుందనే వాదనలు వినిపించేవి. అయితే వర్తమానంలో ఈ అనుమానాలన్నీ పటాపంచలైపోయాయి. ప్రపంచమే కుగ్రామంగా మారిపోయింది. వివిధ దేశాలు వివిధ రూపాల్లో పరస్పరం మేధస్సును పంచుకునే మార్గాలు పెరిగాయి. ఇలాంటి నేపథ్యంలో ప్రతీ దేశం అనుకూల పరిస్థితులను అధిగమించి తమ దేశాల ప్రజల ఆర్థికస్థితిగతులను మెరుగుపరుచుకోవాలి. అందుబాటులో ఉన్న సహజ వనరులను, మానవ వనరులను తెలివిగా ఒడిసిపట్టుకుని ఆర్థికంగా బలోపేతం కావడానికి అనేక అవకాశాలున్నాయి. ఆధిపత్య ధోరణులు, అహంకార పూరిత వైఖరి వలన ప్రపంచంలో ఇప్పటికే అనేక యుద్ధాలు జరిగాయి. మనసుంటే మార్గముంటుందనే భావన అక్షరసత్యం. లోయలు, సముద్రాలు అరణ్యాలతో అభివృద్ధికి ఆవల ఉన్న దేశాలు కూడా టూరిజాన్నిపెంచి అభివృద్ధిని సాధించి ప్రజల అవసరాలను తీర్చవచ్చు. స్విట్జర్లాండ్‌లో ప్రజల తలసరి ఆదాయం అధికం. సర్వీసు రంగం స్విట్జర్లాండ్ జిడిపి పెరుగుదలలో ప్రధాన పాత్ర వహిస్తున్నది. ప్రపంచంలోని అత్యంత బలమైన పది ఆర్థిక వ్యవస్థల్లో సింగపూర్ ఒకటి. యునైటెడ్ స్టేట్స్ కంటే 200రెట్ల అధిక సాంద్రతగల సింగపూర్ అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నది. భారతదేశ స్థూల జాతీయోత్పత్తి 3730 బిలియన్ డాలర్లు, చైనా జిడిపి 17,786 బిలియన్ల డాలర్లు. ఇండియా చైనాల జనాభా కంటే నాలుగో వంతు జనాభా కూడా లేని అమెరికా సుమారు 27వేల బిలియన్ డాలర్ల జిడిపి కలిగి ఉంది. అధిక జనాభాతో, ఎక్కువ జనసాంద్రతతో, ఆర్థికంగా వెనుకబడి ఉన్నదేశాలు వివిధమార్గాల ద్వారా అభివృద్ధిని సాధించవచ్చు. జనాభా పెరుగుదలలో హేతుబద్ధమైన వైఖరి అవలంబించాలి. యువ జనాభా తగ్గకుండా చూడాలి. యువ జనాభా తగ్గితే చాలా ప్రమాదకరం. సమీప భవిష్యత్తులో భారతదేశ జనాభాలో సగం మంది నగరాల్లోనే ఉండే అవకాశంఉంది. భారతదేశ అర్బన్ జనాభా 36 శాతం. దీనివలన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, ఇతర వృత్తులు పూర్తిగా అంతరించిపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వ ప్రో అర్బన్ విధానాలకు మాత్రమే కాకుండా ప్రో రూరల్ విధానాలకు కూడా పెద్దపీట వేయాలి. భారతదేశమంటే గ్రామీణ ప్రాంతాల సమాహారం. అలాంటి గ్రామీణ ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడం అభివృద్ధికి విఘాతం. భారతదేశంలో ఉన్న యువశక్తి మరేదేశంలోను లేదు. భారతదేశం జనాభా దేశాభివృద్ధికివరంగా భావించవచ్చు. ఇదే సందర్భంలో యువతను వ్యసనాలకు దూరంగా ఉంచాలి. యువతకు నాణ్యమైన విద్యనందించాలి. వారిలో నైపుణ్యాలను పెంచాలి. వారికి తగిన ఉపాధిఅవకాశాలను కల్పించాలి. నైపుణ్యత గల యువత వలన దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధిబాటలో పయనిస్తాయి. జిడిపి వృద్ధిశాతం పెరుగుతుంది. పేదరిక నిర్మూలన, యువత నిర్మాణాత్మకమైన వైఖరిపై అభివృద్ధి ఆధారపడి ఉంది. భారతదేశంలో పేదరికం సమసి పోతున్నదని ఇటీవల ప్రధాని మోడీవివరించారు. దేశంలోని ప్రజల జీవన ప్రమాణాలు, వారి వ్యక్తిగత సందప పెరగాలి. ఆర్థిక అంతరాలు అంతరించాలి. అదే నిజమైన అభివృద్ధి. •

# పొంచి ఉన్న దుష్ప్రచార ప్రమాదం

మేకిరి దామోదర్

ప్రపంచంలో ఎంతటి ఘనకార్యాన్నైనా తప్పుడు మార్గంలోనో, దుష్ప్రచారంతోనో సాధించలేం. వాస్తవాలు, మంచితనంతో అన్నిపనులూ సాధించవచ్చు. విజయాలను సంతోషంతో అపజయాలను ధీరత్వంతో స్వీకరించడం ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి. అహంకారం, గర్వం తలకెక్కితే ఎన్నో అనర్థాలకు దారి తీస్తుంది. పాలకులు ఎప్పుడూ సేవలకులుగా నిబద్ధతను, చిత్తశుద్ధిని అలవర్చుకుంటే నాయకులయ్యేయోగ్యతకు అర్హులు. తప్పుడు సమాచారంతో వాస్తవాలను దాచడం, ఉద్దేశపూర్వక దుష్ప్రచారం, ఆర్థిక అసమానతలు, యుద్ధభయం, ప్రకృతివైపరీత్యాలు, కాలుష్యం, అనారోగ్యం, అశాంతిలాంటి వాటి మూలంగా ప్రపంచఆర్థిక, సామాజిక, జీవ మనుగడే పెనుప్రమాదంలో పడుతుందన్న ఆందోళనలో నేడు ప్రపంచంఉంది. ఎలాగైనా అధికారాన్ని, ఆధిపత్యాన్ని చెలాయించాలన్న దురాశ, చెడు ఆలోచనలు, దుష్ప్రచారాలు తాత్కాలికమైన రాజసాన్ని ఇస్తాయేమో! కానీ వాస్తవాలు తెలిసిపోయిన తర్వాత ఎంత గొప్పవారినైనా సర్వనాశనం చేస్తుందనేది మరిచిపోకూడదు. నిజం చెప్పులేసుకోకముందే, అ(బద్ధం) వాస్తవం ప్రపంచాన్ని చుట్టేస్తోందన్న సామెతలా సామాజిక మాధ్యమాలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాయి. వీటిని కట్టడి చేయాలనే చర్చ కూడా జరుగుతుంది. నిజాయితీయే నిలబడుతుంది. వాస్తవాలే ఉనికికి ఊపిరి పోస్తాయనేది కఠినసత్యం. ప్రపంచంలో భారత్, అమెరికా, బ్రిటన్‌తోసహా పలుదేశాలలో ఎన్నికల వేళ దుష్ప్రచారంతో సమాజం చీలికలు పీలికలయ్యే ముప్పు పొంచి ఉందని ప్రపంచ ఆర్థిక నివేదిక ఈ మధ్యనే తాజాగా వెల్లడించింది. త్వరలో జరగబోయే భారత్, అమెరికా, బ్రిటన్లతో సహా ప్రపంచంలోని పలు దేశాలు ఎన్నికలకువెళ్లబోతున్నాయి. ఈసందర్భంగా ఆన్‌లైన్‌లో, సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం, తప్పుడు సమాచార వ్యాప్తి పెరిగిపోతున్నదని, అది కొత్తగా ఎన్నికైన ప్రభుత్వాల అర్హతను, చట్టబద్ధతను శంకించడానికి దారితీస్తుందని ప్రపంచ ఆర్థిక నివేదిక హెచ్చరిస్తుంది. ఇలా వచ్చేరెండేళ్లలో ఎన్నికల వేళ దుష్ప్రచారం ఫలితంగా సమాజం భిన్నవర్గాలుగా చీలిపోవడమే అతిపెద్ద ముప్పుగా నివేదిక తెలిపింది. దీంతోపాటు అంటువ్యాధులు, అక్రమ, ఆర్థిక కార్యకలాపాలు, ఆదాయ అసమానతలు, కార్మిక, కొరతను స్వల్పకాలిక ముప్పుగా వర్గీకరించింది. వచ్చే పదేళ్లలో వాతావరణ వైపరీత్యాలను తీవ్ర ముప్పుగా డబ్ల్యుఈఎఫ్ నివేదిక పరిగణించింది. మొత్తం మీద ఎన్నికలవేళ దుష్ప్రచారం, ప్రకృతి ప్రకోపాలు, సమాజం భిన్న వర్గాలుగా చీలిపోవడం, సైబర్‌అభద్రత, దేశాలమధ్య సంఘర్షణలను ప్రపంచానికి ఎదురవుతున్న ఐదుస్వల్పకాలిక, దీర్ఘకాలిక ముప్పులుగా డబ్ల్యుఈఎఫ్ పరిగణిస్తుంది. ఇలా భారత్‌తోసహా రెండేళ్లలో ఎన్నికలు జరుగుతున్న దేశాలలో తప్పుడు సమాచారం ప్రభుత్వాల చట్టబద్ధతకు ఆశనిపాతంగా మారనుంది. ఈ కృత్రిమ మేధస్సు సృష్టించే తప్పుడు సమాచారం, డీప్‌ఫేక్ లాంటి ప్రసార, ప్రచారాలనుగుర్తించడం చాలాకష్టంగా మారిందని, మైనార్టీ కమ్యూనిటీ నిర్దిష్ట సమూహాలను లక్ష్యంగా చేసుకుంటుందని కూడా నివేదిక హెచ్చరించింది. ఇప్పటికే తప్పుడు ప్రచార పరిపాలన ప్రభావం ఎంతగా ఉంటుందో వరల్డ్ ఎకనామిక్ ఫోరం వచ్చే రెండేళ్ల ముందే హెచ్చరించింది. ఆధునిక టెక్నాలజీకాలంలో దేనికి ప్రచారంఉంటే అదే గొప్పదనే భావన ఈ సమాజంలో ఉంటుంది. ఇలాంటి వేళ 'నిజం' కూడా ప్రతి రోజు ప్రచారంలో ఉంచాలి. లేకుంటే అబద్ధం నిజంగా మారి రాష్ట్రాన్ని, దేశాన్నేకాదు ప్రపంచాన్నే నాశనం చేస్తుంది. •



## ప్రజావాక్కు

### తెరపైకి అప్రెంటిస్ విధానం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 6000 టీచర్ పోస్టులు భర్తీచేస్తూ, చేసిన ప్రకటనలో అప్రెంటిస్ విధానాన్ని మళ్లీ తెరపైకి తెచ్చారు. 2012 వరకు అప్రెంటిస్ విధానంలోని టీచర్ పోస్టులు భర్తీఅయ్యేవి. ఆ విధానం ప్రకారం టీచర్ ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరూ మొదటి రెండు సంవత్సరాలు జీతం తీసుకోకుండా కేవలం గౌరవభృతితోనే సరిపెట్టుకోవాల్సి వచ్చేది. అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలని అన్ని ఉపాధ్యాయసంఘాలు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు సంవత్సరాల తరబడి చేసి చివరికి 'అప్రెంటీస్ రద్దు'నుసాధించుకున్నారు. అలాంటిది మరలా ఇప్పుడు అప్రెంటిస్ విధానాన్ని తెరపైకి తీసుకురావటాన్ని అన్ని ఉపాధ్యాయ సంఘాలు, నిరుద్యోగులు ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. ఈ ప్రకటనను వెనక్కి తీసుకోవాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

-పారేపల్లి సత్యనారాయణ, జంగారెడ్డి గూడెం

### తగ్గుతున్న ఉపాధి అవకాశాలు

దేశంలో జిడిపి పెరుగుతున్నా ఉపాధి అవకాశాలు పెరగడం లేదు. ఈ రకమైన వృద్ధిని ఉపాధి రహిత వృద్ధిగా పేర్కొంటున్నా ఇది దేశ ఆర్థికానికి ఎంత మాత్రం మంచిది కాదు. దేశంలో రీసెర్చ్, అభివృద్ధికి నిధుల కేటాయింపు తగ్గుతున్న నేపథ్యంలో యువతకు నైపుణ్యం కొరత కూడా ఏర్పడుతున్నది. దేశంలో నిరుద్యోగం పెరగడం చాలా ఆందోళనకరం.

-భారత అవినాష్, జనగామ

### అసూయపరులు

దుర్యోధనుడు పాండవులను అనేక విధాలుగా బాధిస్తాడు. వాళ్లనెప్పుడూ సుఖంగా ఉండనివ్వడు. తెల్లారితే పట్టాభిషేకం జరిగే రాముడ్ని మందర అడవులకు పోయేలాచేస్తుంది. మునీశ్వరుడికి అందమైన భార్య ఉండటమేంటని అహల్యపై కన్నేసి ఆమెను లోబర్చుకోవాలని చూస్తాడు ఇంద్రుడు. అసూయతోనే వీరిలా ప్రవర్తించారు. అయితేఅసూయలో వీరినిమించిపోయారు గత నాయకులు. పేదలకు మంచి చేద్దామని కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడుతుంటే చూడలేకపోతున్నారు. తమపదవులు పోయాయని, కాంగ్రెస్‌కి అధికారం దక్కిందనే అసూయతో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిత్యం ఏదో ఒక విమర్శ చేస్తున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### భారతరత్న ఎల్‌కే అద్వానీ

సీనియర్ రాజనీతిజ్ఞుడు లాల్‌కృష్ణ అద్వానీకు కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రకటించడం హర్షణీయం. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా సుదీర్ఘకాలం పనిచేసిన అద్వానీ 2019నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. పాతతరం రాజకీయ నాయకులలో గొప్ప రాజనీతిజ్ఞుడుగా పేరుపొందారు. మంచి వాగ్ధాటి అయిన అద్వానీ పార్లమెంటులోఇతరపార్టీ నాయకుల మన్ననలు పొందేవారు. విద్యార్థిదశ నుంచే నాయకత్వ లక్షణాలు కలిగిన అద్వానీ క్షేత్రస్థాయిలో చిన్నపార్టీ పదవుల నుంచి అంచెలంచెలుగా ఎదిగి దేశ ఉపప్రధాని స్థాయికి ఎదిగారు. జాతిఐక్యత, సాంస్కృతిక పరిరక్షణకు పరితపించేవారు. రథయాత్ర పేరుతో దేశమంతా పర్యటించి భారతీయ జనతాపార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి అమోఘం. అద్వానీ భారతరత్నకు అన్ని విధాలా అర్హులు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

కులవృత్తులు చితికిపోవడం, కుటీర పరిశ్రమలు క్షీణించడం వల్ల అనేక మంది నిరుద్యోగులు ఆటోలు నడుపుకొంటూ పొట్ట నింపుకుంటున్నారు. కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం సదుద్దేశంతో ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యం మహాలక్ష్మి పథకం, మహిళలకు ఆర్థిక సాధికారిత కల్పించేదే అయినప్పటికీ దీనివల్ల ఆటోలకు గిరాకీలు తగ్గి అనేక మంది ఆటోడ్రైవర్ల పనికి ముప్పు ఏర్పడింది. పల్లెటూళ్లలో అత్యవసర పరిస్థితుల్లో ఏ అర్ధరాత్రి అపరాత్రి అయినా ఆటో డ్రైవర్లు అందించే సేవలు వెలకట్టలేనివి. కరోనా కాలంలో కూడా వీరు అందించిన సేవలు నిరుపమానం. కావున ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు సుస్థిర భవిష్యత్ కల్పించేందుకు వీలుగా వీరికి ఆర్థిక, సామాజిక భద్రత కల్పించాలి.

–శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

### గద్దర్ పేరిట అవార్డులు

నూతన ప్రభుత్వం ప్రకటించిన ప్రజాగాయకుడు గద్దర్ పేరిట నందిస్థానంలో అవార్డులు ఏర్పాటు చేయడం అందరూ మెచ్చదగిన అంశం. అయితే వీటిని అమాయకులైన పేదవారైన, పుస్తకం చేతపట్టకుండా దప్పుతో ఆలపించగల జానపద గాయకులకు గద్దర్ అవార్డు ప్రదానంచేస్తే సముచితం. వారు స్వయం ప్రతిభతో రాణించగలరు. ఉపాధికి తోడ్పడేలా, జనాపదులకు, ఆర్థిక సహకారం అందించేలా ప్రభుత్వ సహాయాలు ఉండాలి.

-ఆర్‌కె. హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# అగ్రరాజ్య బరిలో యువతకు అవకాశం లేదా?

వి.వి. వెంకటేశ్వర రావు

అగ్రరాజ్యమైన అమెరికా ఎన్నికలను పరిశీలిస్తేఅక్కడ వయస్సుపైబడిన వారే తప్ప యువతరం అగ్రపీఠాన్ని అధిరోహించే అవకాశాలు దగ్గరలో ఉన్నట్లు ఎక్కడా కనిపించడం లేదు. ప్రపంచదేశాలను శాసించే స్థాయిలో యువతరం ఎప్పుడు ఎదుగుతుందా అని ప్రపంచవ్యాప్తంగా ఎదురు చూస్తుంటే అందుకు భిన్నంగా అగ్రరాజ్యం ఎన్నికలు జరుగుతుండడం ఇప్పుడు ప్రధానమైన చర్చకు దారితీసింది. ఇదిలా ఉంటే పలుఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పీఠాన్ని అధిరోహించేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఎప్పుడు జరిగినా యావత్ ప్రపంచం ఎంతోఆసక్తిగా పరిశీలిస్తూ ఉంటుంది. ముఖ్యంగా శత్రుదేశాలపై అమెరికా నూతన అధ్యక్షుడు వ్యూహం ఎలాఉంటుందో అన్నఆందోళనతో ఒకరైతే ద్వైపాక్షిక సత్సంబంధాలుకొనసాగించడానికి సరికొత్త మార్గాలను అన్వేషించడానికి అమెరికా మిత్ర దేశాలు ఉవ్విళ్లూరుతుంటాయి. ప్రపంచ దేశాలను శాసించేలా కీలక నిర్ణయాలు తీసుకోవడంలో అగ్రరాజ్యానిదే పెద్దపీట. ఆ తరువాతే ఇతర దేశాలు అభిప్రాయాలుంటాయి. ఇటువంటి నేపథ్యంలోఅధ్యక్ష ఎన్నికలు మరింత కీలకం కానున్నాయి. దశాబ్దాల కాలంగా అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎప్పుడైనా, ఎవరైనా యువ నాయకుడు పోటీ చేస్తారా?లేదా? అనే విషయంలో ప్రపంచ దేశాలు ఎదురుచూస్తూనే ఉంటున్నాయి. కానీ ఎప్పటికప్పుడు ఆ ఎదురుచూపులు అడియాశలైపోతున్నాయి. తాగాజా అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో అభ్యర్థులు శరవేగంతో తమ గెలుపు ఓటములపై కసరత్తు ముమ్మరం చేశారు. అయోవా రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో గెలిచిన అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు న్యూహ్యాంప్‌షైర్ రాష్ట్ర ప్రైమరీలోనూ మెజారిటీతో గెలవాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ట్రంప్ వరుసగా రెండు రాష్ట్రాల్లో గెలిస్తే దేశాధ్యక్ష ఎన్నికలో రిపబ్లికన్ పార్టీ నామినేషన్ ఆయన్నే వరించవచ్చు. అటువంటి పరిస్థితుల్లో ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ (డెమొక్రటిక్ పార్టీ)తో డొనాల్డ్ ట్రంప్ తలపడటం ఖాయమవుతుంది. అధ్యక్ష పదవికి బైడెన్ (81), ట్రంప్ (77) వంటి వృద్ధ సింహాలు తప్ప మరో గతి మెజారిటీ అమెరికన్ ఓటర్లు ఇప్పుడు మధనపడుతున్నారు. అధ్యక్ష పదవికి నామినేషన్ కోసం పోటీపడిన అభ్యర్థుల్లో ముగ్గురు ఇప్పటికే తప్పుకోవడంతో రిపబ్లికన్ పార్టీలో పోటీ అంతా ట్రంప్, భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ మధ్యనే కేంద్రీకృతమైంది. భారత సంతతికే చెందిన మరో అభ్యర్థి వివేక్ రామస్వామి, న్యూజెర్సీ గవర్నర్ క్రిస్ క్రిస్టీ, ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిశాంటిస్‌లు బరి నుంచి వైదొలగిన సంగతి



తెలిసిందే. రామస్వామి, డిశాంటిస్‌లు ట్రంప్‌కు తన మద్దతు ప్రకటించారు. క్రిస్టీ మాత్రం మొదటి నుంచి ట్రంప్‌ను వ్యతిరేకించడంతో ఆయన మద్దతుదారులు నిక్కీ హేలీ వైపు మొగ్గుచూపించే అవకాశాలున్నాయి. ఇది ఇలాఉండగా, న్యూహ్యాంప్‌షైర్ గవర్నర్ సునును మద్దతు ఉన్న హేలీ ఆ రాష్ట్ర ప్రైమరీలో ట్రంప్‌నకు గట్టిపోటీ ఇవ్వనున్నారు. ఇక్కడ కూడా అయోవాలో మాదిరిగా ట్రంప్‌గెలిస్తే, పోటీ నుంచి తప్పుకోవలసిందిగా హేలీపై ఒత్తిడి పెరగడం ఖాయమనిపిస్తోంది. న్యూహ్యాంప్‌షైర్‌లోని కుగ్రామం డిక్స్ విల్‌నాచ్‌లో జరిగిన ప్రైమరీ ఎన్నికల్లో హేలీయే గెలుపొందారు. ఆ గ్రామంలోని మొత్తం ఆరుగురు ఓటర్లు హేలీకే ఓటు వేశారు. వీరిలో నలుగురు రిపబ్లికన్ పార్టీ ఓటర్లుగా నమోదు కాగా, మిగిలిన ఇద్దరు తటస్థ ఓటర్లు, ఆరుగురు ఓటర్ల పోలింగ్ ప్రక్రియ కవరేజికి 60 మందికిపైగా విలేకరులు హాజరయ్యారు. సాండర్స్ చాలా పాతవాడు. అలాగే బిడెన్ కూడా. ట్రంప్ కూడా. అమెరికా 2024 సార్వత్రిక అధ్యక్ష ఎన్నికలకు ఇద్దరు రిపబ్లికన్ అభ్యర్థులు తమ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా ఉండేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. అధ్యక్షుడు జోబిడెన్ డెమొక్రాటిక్ పార్టీ ఊహాత్మక నామినీగా ఉండగా, అనేకమంది మూడవ పార్టీ ఆశావహులు పోటీలో చేరారు. మాజీఅమెరికా అధ్యక్షుడిగా విధులు నిర్వర్తించిన డొనాల్డ్ ట్రంప్ నాలుగు వేర్వేరు క్రిమినల్ కేసుల్లో తన నేరారోపణలను ఎదుర్కొంటున్నారు. మాజీ అమెరికన్ అధ్యక్షుడికి రిపబ్లికన్‌లలో తన ప్రజాదరణను పెంచుకోవడానికి అలాగే అవసరమైన నిధులను సేకరించడానికి తన శక్తులను వాడుకుంటున్నారు. మళ్లీ ఎన్నికైతే ట్రంప్ తన శత్రువులపై ప్రతీకారం తీర్చుకుంటానని ప్రమాణం చేశారు. అత్యంత కట్టుదిట్టమైన భద్రతాచర్యలతో ఇమ్మిగ్రేషన్ విధానాలను విధించడం వంటి ఇతర భారీ మార్పులను తీసుకువస్తానని ట్రంప్ వాగ్దానంచేశాడు. ఒబామా కేర్‌హెల్త్ ఇన్సూరెన్స్‌ను తొలగిస్తామని, చైనాతో వాణిజ్యంపై కఠిన ఆంక్షలు విధిస్తామని కూడా ట్రంప్ అమెరికా ప్రజలకు హామీ ఇస్తున్నారు. జో బిడైన్ ఇప్పటికే ఆయన అమెరికా అధ్యక్షపీఠంపై ఉన్నారు. ట్రంప్‌ను ఓడించగల ఏకైక డెమొక్రాటిక్ అభ్యర్థి అతనేనని బిడెన్ మిత్రపక్షాలు చెబుతున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా దాడికి పాశ్చాత్య ప్రభుత్వాలు ప్రతిస్పందనకు బిడెన్ నాయకత్వం వహించారు. మాస్కోను మంజూరు చేయడానికి కైవ్‌కు మద్దతు ఇవ్వడానికి మిత్రదేశాలను ఒప్పించగలిగారు. గాజాలోని హమాస్ మిలిటెంట్‌లతో తలెత్తిన వివాదంలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలబడ్డారు. అయినప్పటికీ పాలస్తీనా భూభాగంలో కాల్పుల విరమణ కోసం పిలుపునిచ్చేందుకు విఫలమైనందుకు అతను తన పార్టీలోని కొంత మంది నుండి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నారు. అమెరికా పారిశ్రామిక ఉత్పత్తిని పెంచడానికి భారీ ఆర్థిక ఉద్దీపన కార్యక్రమాన్ని చేపట్టారు. అవస్థాపన ఖర్చు ప్యాకేజీల ద్వారా ముందుకు వచ్చారు. అయినప్పటికీ అతను ఓటర్ల నుండి ఆశించినంతగా గుర్తింపు పొందలేకపోయారు. బిడెన్ ఇమ్మిగ్రేషన్ పాలసీని నిర్వహించడం రిపబ్లికన్లతోపాటు డెమొక్రాట్‌ల నుండి పెద్ద ఎత్తున విమర్శలకు దారితీసింది. అతని పరిపాలనలో అమెరికా, మెక్సికో సరిహద్దు వద్ద వలసదారులు రికార్డుస్థాయికి చేరుకున్నారు. •

# ప్రచార కార్యక్రమాల్లో పిల్లలను ఉపయోగించొద్దు




## పార్టీలకు ఇసి హెచ్చరిక

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** దేశంలో ఎన్నికల సందడి నెలకొంది. రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కొనాల్సి ఉంది. మార్చిలో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నాయి. మే చివరి వారం నాటికి కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మంగా తీసుకుంటోన్నాయి. అన్ని పార్టీలు, వరుసగా మూడోసారి అధికారంలోకి రావడానికి భారతీయ జనతా పార్టీ సారథ్యంలో ఎన్డీఎ, ఈ సారి గద్దెనెక్కడానికి ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియా సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. దీనికి అనుగుణంగా వ్యూహ, ప్రతివ్యూహాలను రూపొందించుకుంటోన్నాయి. ఈ పరిస్థితుల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ కొత్త మార్గదర్శకులను విడుదల చేసింది. ఎన్నికల ప్రచారంలో చిన్న పిల్లలను వినియోగించుకునే రాజకీయ పార్టీలకు హెచ్చరికలను జారీచేసింది. మైనర్ బాలురు/బాలికలతో ఎన్నికల ప్రచారం చేసే రాజకీయ పార్టీలు గానీ, వాటి తరపున పోటీ చేసే అభ్యర్థులపై గానీ కఠిన చర్యలను తీసుకుంటామని తెలిపింది. ర్యాలీలు, బహిరంగ సభలు, రోడ్‌షో, ఇంటింటికీ తిరగడం, తమకు అనుకూలంగా నినాదాలు చేయడం, పోస్టర్లు, పామ్ ప్లేట్లను పంచడం వంటి ప్రచారాలు లేదా దానికి సంబంధించిన కార్యక్రమాల్లో చిన్న పిల్లలను దూరంగా ఉంచాలని ఇసి అన్ని రాజకీయ పార్టీలు/అభ్యర్థులకు సూచించింది. తమ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా అభ్యర్థులు పిల్లలను ఎత్తుకోవడం, తమ వాహనాల్లో తిప్పడాన్ని కూడా నిషేధించినట్లు ఇసి తెలిపింది. అలా చేయడం మార్గదర్శకాల ఉల్లంఘన కిందికి వస్తుంది. ఒక రాజకీయ పార్టీ లేదా అభ్యర్థికి అనుకూలంగా పాటలు, పద్యాలు పాడడం, డాన్స్ చేయడం, అనుకూలంగా మాట్లాడడం వంటివీ ప్రచారం కిందకే వస్తాయి.

# మాజీ ప్రధాని అయినా.. జైల్లో పనిచేయాల్సిందే!

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 5:** మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఆయనకు పలు కేసులలో యేళ్లకొద్దీ శిక్షలు పడుతున్నాయి. మాజీ ప్రధాని కావడంతో హై ప్రొఫైల్ హోదా కల్పించారు. అయినా సరే, ఆయన జైల్లో పనులు చేయాల్సి ఉంటుందని అంతర్జాతీయ వార్తా కథనాల్లో వెల్లడయింది. అధికారిక రహస్యపత్రాలదుర్వినియోగం కేసులో మాజీ ప్రధాని ఇమ్రాన్, ఆయన సన్నిహితుడు, విదేశాంగ శాఖ మాజీ మంత్రి షా మహమ్మద్ ఖురేషికి పదేళ్ల జైలు శిక్ష పడింది. వారిద్దరూ ప్రస్తుతం రావల్పిండిలోని అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉన్న అడియాలా జైల్లో ఉన్నారు. వారికి హైప్రొఫైల్ హోదా ఉండటంతో మిగతా ఖైదీల నుంచి విడిగా ఉంచుతారు. జైలు మాన్యువల్ ప్రకారం వారికి రెండు జతల యూనిఫాం కూడా ఇచ్చారు. అయితే మిగతా కేసుల్లో ఇమ్రాన్‌పై విచారణ జరుగుతుండటంతో ప్రస్తుతం ఆయన యూనిఫాం ధరించాల్సిన అవసరం లేదు. కానీ వీరిద్దరూ జైలు ప్రాంగణంలో పనిచేయాల్సి ఉంటుందని రాతపూర్వక ఆదేశాలు ఉన్నాయి. సంబంధిత వర్గాల ప్రకారం మిగతా వారిలా హైప్రొఫైల్ ఖైదీలను తోటపని, వంటపని, కర్మాగారాలు, ఆసుపత్రుల్లో పని చేయించరు. వారు మెయింటెనెన్స్ విభాగంలో లేక జైలు అధికారులు అప్పగించిన మిగిలిన పనులు చేస్తుంటారు. వారి హోదా ప్రకారం వారి ఆహారాన్ని వారే తయారుచేసుకునే వెసులుబాటు ఉంది. ఇమ్రాన్‌తోపాటు ఆయన భార్య బుష్రా బీబీ కూడా జైలు శిక్ష ఎదుర్కొంటున్నారు. తోషఖానా కేసులో వీరిద్దరికి 14 యేళ్లు శిక్ష పడగా నిబంధనలకు విరుద్ధంగా వివాహం చేసుకున్నారన్న ఆరోపణలకు సంబంధించి తాజాగా మరో యేడేళ్ల జైలు శిక్ష పడింది.

# లక్నో జైలులో 63 మందికి హెచ్ఐవి!

**లక్నో, ఫిబ్రవరి 5:** ఉత్తరప్రదేశ్‌లోని లక్నో జిల్లా జైలులో కలకలం రేగింది. శిక్ష అనుభవిసునతన్న 63 మంది ఖైదీలకు హెచ్ఐవి పాజిటివ్‌అని నిర్ధారణ అయింది. డిసెంబరులో నిర్వహించిన పరీక్షల్లో 36 మందికి ఈ వైరస్‌సోకినట్లు తేలగా తాజాగా ఆ సంఖ్య మరింతపెరిగినట్లు అధికారులు వెల్లడించారు. అయితే వైరస్ వ్యాప్తికి గల కారణాలపై స్పష్టత కొరవడిందని వీరిలో చాలామందికిడ్రగ్స్ తీసుకునే అలవాటు ఉందని, వాటిని శరీరంలోకి ఎక్కించుకునే క్రమంలో ఒకరు ఉపయోగించిన సిరంజిని మరొకరు వాడటంవల్లే ఈవైరస్ వ్యాపించిందని ప్రాథమిక అంచనావేసారు. వీరందరికి ముందే హెచ్ఐవి ఉందని, ఈజైలులోకి వచ్చిన తర్వాత ఎవరికీ సంక్రమించలేదన్నారు. బాధితులందరికీ లక్నోలోని ఒక ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు జైలు అధికారులు తెలిపారు. వారి ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు ఆరాతీస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో ఈజైలులో ఇంతపెద్ద మొత్తంలో హెచ్ఐవికేసులు బయటపడటం ఇదే తొలిసారి. దీనికి గల కారణాలనుగుర్తించేందుకు ప్రత్యేకంగా దర్యాప్తుచేపడుతున్నట్లు తెలిపారు. ఒక్కసారిగా భారీ సంఖ్యలోకేసులు నమోదు కావడంతో ఇక్కడ మిగిలినఖైదీల ఆరోగ్యభద్రతపై ఆందోళన వ్యక్తం అవుతోంది. కేసుల సంఖ్య పెరగకుండా వైద్య ఆరోగ్యశాఖ సూచనమేరకు నియంత్రణ చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

# 28 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు అవివాహిత పిటిషన్‌ను కొట్టేసిన ఢిల్లీ కోర్టు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** తన 28 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతించాలని ఓ అవివాహిత వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు సోమవారం కొట్టేసింది. '28 వారాల పిండంలో ఎలాంటి అసాధారణ లోపాలు లేవు. ఇలాంటి భ్రూణహత్యలను అనుమతించలేము' అని ఈ పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్లు జస్టిస్ సుబ్రమణియం ప్రసాద్ ఆదేశాలు వెలువరించారు. పిండాన్ని తొలగించేందుకు చట్టబద్ధంగా 24 వారాలలోపే అనుమతి ఉండడంతో ఆమె 28 వారాల పిండాన్ని తొలగించడానికి వైద్యులు నిరాకరించారు. దీంతో మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం ప్రకారం తన 28 వారాల గర్భాన్ని అబార్షన్ చేసుకోవడానికి అనుమతించాలని ఆ యువతి హైకోర్టును ఆశ్రయించింది. ఆమెతరపు న్యాయవాది అమిత్ మిశ్రా మాట్లాడుతూ గర్భం దాల్చిన విషయం ఆమెకు తెలియదని, జనవరి 25న ఆమె 27 వారాల గర్భవతి అని తెలిసిందనిచెప్పారు. యువతి అవివాహితురాలని, ఆమె గర్భం దాల్చిన విషయం ఆమె కుటుంబంలో ఎవరికీ తెలియదని, పరిస్థితిని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. మహిళ మానసిక, శారీరక స్థితితో పాటు పిండం ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికి ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌ని వైద్య పరీక్షలకు ఆదేశించాలని ఆయన కోర్టును కోరారు. దీనిపై కోర్టు ఆదేశాలు వెలువడనున్నాయి.

# బలపరీక్ష నెగ్గే వ్యూహాలతో ఢిల్లీకి బీహార్ సిఎం!



**పాట్నా, ఫిబ్రవరి 5:** తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలుచేపట్టిన నితీష్‌కుమార్ ఈనెల 12వ తేదీ బలపరీక్షకు సిద్ధం అవుతున్నారు. ఇందులో భాగంగానే ఆయన ఏడో తేదీ ప్రధాని నరేంద్ర మోడీతోపాటు హోంమంత్రి అమిత్‌షా, పార్టీ అగ్రనేత జెపినడ్డాలను కలిసేందుకు ఢిల్లీకి వెళుతున్నారు. కొత్తగా వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం 12వతేదీ బీహార్ అసెంబ్లీలో బలపరీక్షలో నెగ్గాల్సి ఉంటుంది. ఇందుకోసం ఆయన ఢిల్లీ పర్యటనకు వెళ్లి అగ్రనేతలను కలుస్తారు. రెండు రోజులపాటు ఆయనదేశరాజధానిలోనే ఉంటారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినతర్వాత మొదటిసారిగా నితీష్ మోడీని కలిసేందుకు వెళుతున్నారు. 12వ తేదీ బలపరీక్షకోసమే ఆయన ప్రధానిమోడీ, ఇతర బిజెపి అగ్రనేతలను కలుస్తారని తెలుస్తోంది. ఇద్దరు డిప్యూటీ సిఎంలు సామ్రాట్‌చౌదరి, విజయ్‌కుమార్ సిన్హాలు కూడా ఇప్పటికే ఢిల్లీలో మకాంవేసి ఉన్నారు. ప్రధానిని కలిసిన వెంటనే రాష్ట్ర బిజెపి చీఫ్‌కూడా అయన సామ్రాట్‌చౌదరి మాట్లాడుతూ ఆర్జేడి ఎమ్మెల్యేల కొనుగోలుకు ఉపక్రమిస్తోందని ఆరోపించారు. బలపరీక్షలో తమ కూటమి నెగ్గకుండా కుట్రలు చేస్తోందని విమర్శించారు. అయితే అలాంటివేమీ కుదరవని చెపుతూ మాజీ సీఎం జితన్‌రామ్ మాంజీ కూడా తమకే మద్దతిస్తున్నట్లు తెలిపారు. ఎన్డీయే ఇప్పటికే తమకు 128 మంది ఎమ్మెల్యేల మద్దతున్నదని గవర్నర్‌కు లేఖ ఇచ్చామని, మ్యాజిక్ ఫిగర్ కేవలం 122 మాత్రమేనని సామ్రాట్‌గుర్తుచేసారు. మెజార్టీ ఉన్నపుడు మాకు కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు అవసరం లేదని అన్నారు.

# వివాదంలో యుకె ప్రధాని రిషి సునాక్




## కాంట్రాక్టులన్నీ మామకు కట్టబెడుతున్నాడన్న ఆరోపణలు

**లండన్, ఫిబ్రవరి 5:** యుకె ప్రతిపక్ష లేబర్ పార్టీ పలు మీడియా సంస్థలు బాంబు పేల్చాయి. భారత్‌కు చెందిన రెండవ అతిపెద్ద ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ యుకెలో వృద్ధి సాధించేలా, అందుకు తాను సహాయం చేయడంపై సంతోషంగా ఉన్నట్లు ఆ దేశ వాణిజ్య శాఖ మంత్రి లార్డ్ డొమినిక్ జాన్సన్ అన్నారని, అందుకు ఊతం ఇచ్చేలా కొన్ని ఫొటోల్ని, పలు కీలక డాక్యుమెంట్లను బహిర్గతం చేశాయి. ఇంతకి ఆ ఫొటోలు ఎవరివి? ఆ డాక్యుమెంట్లలో ఏముంది? లేబర్ పార్టీ విడుదల చేసిన డాక్యుమెంట్లలో యుకెలో ప్రైవేట్, ప్రభుత్వ కాంట్రాక్టులు ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలంటే అందుకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు ఇవ్వడంతోపాటు బిడ్డింగ్ నిర్వహించాల్సి ఉంటుంది. అవేం లేకుండా నేరుగా యుకె ప్రభుత్వం ఇన్ఫోసిస్‌కు ప్రైవేట్, ప్రభుత్వ కాంట్రాక్ట్‌లను అప్పనంగా కట్టబెడుతున్నాయని ప్రతిపక్ష పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. యుకెలో 750 మిలియన్ పౌండ్‌ల విలువైన కాంట్రాక్ట్‌ను రిషిసునాక్, ఆయన భార్య,ఇన్ఫోసిస్ కో ఫౌండర్ నారాయణమూర్తి కుమార్తెకు వాటాలున్న ఇన్ఫోసిస్‌కు అప్పగించే ప్రయత్నం చేస్తున్నట్లు మీడియా సంస్థలు జరిపిన అంతర్గత విచారణలో తేలినట్లు పేర్కొన్నాయి. ఇటీవల 750 మిలియన్ పౌండ్‌ల కంటే ఎక్కువ విలువైన యుకె ప్రభుత్వ కాంట్రాక్టులను పేరున్న ఐటి కంపెనీలకు అందించేలా రిషిసునాక్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రభుత్వం ఆమోదం తెలిపిన జాబితాలో ఇన్ఫోసిస్ ఉన్నట్లు సమాచారం. అంతేకాదు ఇంటెలిజెంట్ ఆటోమేషన్ అని పిలవబడే కాంట్రాక్ట్‌ను ఎన్‌హెచ్‌ఎస్ షేర్డ్ బిజినెస్ సర్వీసెస్ అనే సంస్థ యుకెలో 250 మిలియన్ పౌండ్ల కాంట్రాక్ట్‌ను 25 ఐటి కంపెనీలకు అప్పగించినట్లు, వాటిల్లో భారత్ ఐటి కంపెనీ ఇన్ఫోసిస్ ఉన్నట్లు లేబర్ పార్టీ విడుదల చేసిన ఆ డాక్యుమెంట్లలో ఉంది.

రిషి సునాక్ ప్రభుత్వ ఫైనాన్షియల్ కండక్ట్ అథారిటీ విభాగానికి ఐటి సేవలు అత్యవసరం. ఇందుకోసం 562.5 మిలియన్ల విలువైన కాంట్రాక్ట్ కోసం 62 సంస్థలు పోటీ పడ్డాయి. వాటిల్లో ఇన్ఫోసిస్ ఉన్నట్లు సమాచారం. ఇవన్నీ ఫ్రేమవర్క్ అగ్రిమెంట్ కిందకి వస్తాయి. అంటే టెండరింగ్ లేకుండా ప్రభుత్వ సంస్థలు నేరుగా కాంట్రాక్టులను ప్రైవేటు సంస్థలకు ఇచ్చేందుకు అనుమతిస్తాయి.

ఇక యుకె ప్రభుత్వం నుంచి కాంట్రాక్ట్‌లు పొందినందుకు ఎలాంటి చెల్లింపులు జరపలేదని, ట్యాక్స్ చెల్లించే అవకాశం ఉందని పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ఎఫ్‌సిఎ ప్రతినిధులు మాత్రం తాజా డిజిటల్ సర్వీసెస్ ఫ్రేమ్‌వర్క్ ఒప్పందం ప్రకారం కుదుర్చుకున్నవే తప్ప మేం ఇంకా ఎవరికి ఎలాంటి కాంట్రాక్టులను ఇవ్వలేదని చెప్పారు. పైన పేర్కొన్నట్లుగా 750 మిలియన్ల పౌండ్ల ప్రభుత్వ కాంట్రాక్ట్‌ను ఇన్ఫోసిస్‌కు అప్పగించే సమయంలో యుకె వాణిజ్య శాఖ మంత్రి లార్డ్ డొమినిక్ జాన్సన్ కీలక వ్యాఖ్యలు చేసినట్లు లేబర్ పార్టీ విడుదల చేసిన డాక్యుమెంట్లలో హైలైట్ చేసింది. తమ దేశంలో ఇన్ఫోసిస్ వృద్ధి సాధించేందుకు తన వంతు చేస్తున్న సహాయంపై జాన్సన్ సంతోషం వ్యక్తం చేసినట్లు విమర్శలు కురిపిస్తుంది. అంతేకాదు, యుకెలో ఇన్ఫోసిస్ బిజినెస్ పరంగా తన వల్ల ఎంత మేరకు లాభం చేకూరుతుందో అంత చేయాలని ఇన్ఫోసిస్ ప్రతినిధులు జాన్సన్‌తో చెప్పారని పేర్కొన్నాయి. యుకెలో వ్యాపార వ్యవహారాలకు సంబంధించిన అంశంలో భారత్‌లోని ఇన్ఫోసిస్ ప్రధాన కార్యాలయంలో బెంగళూరులో యుకె వాణిజ్య శాఖ మంత్రి డొమినిక్ జాన్సన్ ఆ సంస్థ ప్రతినిధులతో భేటీ అయిన ఫొటోల్ని విడుదల చేసింది. ఈ అంశంపై ఇన్ఫోసిస్, అటు రిషి సునాక్‌లు స్పందించాల్సి ఉంటుంది.

# హెచ్-4 వీసాదారులకు శుభవార్త

## 'వర్క్ ఆథరైజేషన్' బిల్లు ఆమోదానికి గ్రీన్ సిగ్నల్!




**వాషింగ్టన్, ఫిబ్రవరి 5:** అమెరికాలో హెచ్-4 వీసా కలిగిన వారికి ఊరటనిచ్చే కీలక బిల్లును త్వరలో సెనెట్ ఆమోదించనుంది. దీంతో సుమారు లక్ష మందికి లబ్ధి చేకూరనుంది. ఆదివారం అమెరికన్ సెనెట్‌లో రిపబ్లికన్‌లు, డెమోక్రాట్‌ల మధ్య జరిగిన సుదీర్ఘ చర్చల్లో 'జాతీయ భద్రతా ఒప్పందానికి' ఆమోదం తెలిపేందుకు ఇరు వర్గాలు అంగీకరించాయి. హెచ్-1బి వీసాదారులు జీవిత భాగస్వాములు, 21 యేళ్లలోపు వయసున్న వారి పిల్లలు ఉద్యోగం చేసుకోవడానికి వీలుగా హెచ్-4 వీసాలు జారీచేస్తుంటారు. హెచ్-4 వీసాదారులు అమెరికాలో ఉద్యోగం చేయాలంటే తప్పనిసరిగా ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్, ఐ-765 కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తు ప్రక్రియ పూర్తయి ఆథరైజేషన్ వస్తేనే వారు ఉద్యోగం చేసేందుకు అవకాశం లభిస్తుంది. అయితే ఇది పూర్తవడానికి యేడాది సమయం పడుతుంది. దీనివల్ల హెచ్-4 వీసాదారులు ఉద్యోగావకాశాలు కోల్పోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతమున్న నిబంధనలు మార్చి హెచ్-4 వీసాలు జారీ చేస్తుంటారు. హెచ్-4 వీసాదారులు అమెరికాలో ఉద్యోగం చేయాలంటే తప్పనిసరిగా ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్, ఐ-765 కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తు ప్రక్రియ పూర్తయి ఆథరైజేషన్ వస్తేనే వారు ఉద్యోగం చేసేందుకు అవకాశం లభిస్తుంది. అయితే ఇది పూర్తవడానికి యేడాది సమయం పడుతుంది. దీని వల్ల హెచ్-4 వీసాదారులు ఉద్యోగావకాశాలు కోల్పోవాల్సివస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతమున్న నిబంధనలు మార్చి హెచ్-4 వీసాదారులకు 'ఆటోమేటిక్‌గా వర్క్ ఆథరైజేషన్' కల్పించేలా రూపొందించిన బిల్లుకు ఆమోదం తెలపనున్నట్లు వైట్‌హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్తగా తీసుకొస్తున్న బిల్లు మన దేశాన్ని బలోపేతం చేయడంతో పాటు సరిహద్దులను సురక్షితం చేస్తుంది. చట్టబద్ధంగా వలసలకు అవకాశం కల్పిస్తుంది' అని బైడెన్ తెలిపారు. 'ఈ విధానం కింద యేటా 18 వేల మందికి ఉపాధి ఆధారిత గ్రీన్ కార్డులను జారీచేస్తారు. ఐదేళ్లలో సుమారు 1,58,000 మందికి లబ్ధి కలుగుతుంది. అలాగే యేడాదికి 25వేల మంది కె-1, కె-2, కె-3 వలసేతర వీసా ఉన్నవారితో పాటు, లక్ష మంది హెచ్-4 వీసాదారులకు తమ జీవిత భాగస్వామి పనిచేసే ప్రాంతంలో ఉద్యోగం చేసే అవకాశం లభిస్తుంది' అని వైట్‌హౌస్ వెల్లడించింది. హెచ్-4 వీసా కలిగిన వారు ఉద్యోగాలు చేసుకొనే అవకాశాన్ని కల్పిస్తూ 2015లో ఒబామా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందఇ. దీంతో శాస్త్ర సాంకేతిక రంగాల్లో నైపుణ్యం కలిగి ఉద్యోగం కోసం అమెరికా వెళ్లిన వారికి ఆర్థికంగా కొంత ఊరట లభించింది. ఈ వీసాలు పొందిన వారిలో ఎక్కువగా భారతీయ మహిళలే ఉన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత వీటిపై ఆంక్షలు విధించారు. దీంతో వివిధ రంగాల్లో నిపుణులైన భారతీయులు ఉద్యోగావకాశాలు కోల్పోయారు.

# నా అరెస్టులో రాజ్‌భవన్ ప్రమేయం ఉంది

## హేమంత్ సోరెన్



**రాంచీ, ఫిబ్రవరి 5:** జార్ఖండ్ మాజీ సిఎం హేమంత్ సోరెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇడి తనను అరెస్టు చేయడంలో గవర్నర్ ప్రమేయం కూడా ఉందని ఆరోపించారు. చంపయ్ సోరెన్ నేతృత్వంలోని ప్రభుత్వ బలపరీక్షలో పాల్గొనడానికి హేమంత్ సోరెన్‌కు కోర్టు అనుమతించింది. ఈ క్రమంలో ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ, తన అరెస్టును భారత ప్రజాస్వామ్యంలో నల్లఅధ్యాయం అని అన్నారు. భూ కుంభకోణంతో తనకు సంబంధం ఉందని నిరూపించాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హేమంత్ సోరెన్ సవాలు విసిరారు. చట్టాన్ని దుర్వినియోగం చేయడం ఎలాగో వారి నుంచి నేర్చుకోవాలని కేంద్రాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడారు. నేరం రుజువైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. తన అరెస్టుకు 2022 నుంచి కుట్ర చేస్తున్నారని చెప్పారు. 'మేము ఇంకా ఓటమిని అంగీకరించలేదు. నన్ను కటకటాల వెనక్కి నెట్టి విజయం సాధించగలమని భావిస్తే, జార్ఖండ్‌లో ప్రతి మూలలో గిరిజనులు, దళితులు తమ ప్రాణాలను అర్పించడానికి సిద్ధంగా ఉన్నారు' అని హేమంత్ సోరెన్ అన్నారు. కేంద్రం 2019 తర్వాత స్కామ్‌లను మాత్రమే చూస్తోంది.

2000లలో జరిగిన స్కామ్‌లను చూడలేరు. గిరిజనులు రాష్ట్రాలకు చీఫ్‌లుగా, ఐఎఎస్ లేదా ఐపిఎస్ కావాలని కేంద్రం కోరుకోవడం లేదు. గిరిజన నాయకుల ప్రభుత్వాల కాలవ్యవధిని శాంతియుతంగా పూర్తి చేయనివ్వరు. నాకు అలాంటి పరిస్థితే ఎదురవుతోంది' అని హేమంత్ సోరెన్ అన్నారు. భూ కుంభకోణం కేసులో జార్ఖండ్ మాజీ సిఎం హేమంత్ సోరెన్‌ను ఇడి అరెస్టు చేసింది. దీంతో జెఎంఎం, కాంగ్రెస్ ఆర్జేడీ సంకీర్ణ కూటమి తరపున హేమంత్ సోరెన్ సన్నిహితుడు చంపయ్ సోరెన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంచేశారు.

# జిఎస్టీ బకాయిల చెల్లింపులపై లోక్‌సభలో రగడ



## కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్, కాంగ్రెస్ ఎంపి అధీర్‌రంజన్ మధ్య వాగ్వాదం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** బడ్జెట్ సమావేశాల్లో భాగంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్, కాంగ్రెస్ ఎంపి అధీర్‌రంజన్ చౌధరి మధ్య మాటల యుద్ధంచోటుచేసుకుంది. జిఎస్టీ వాటాను విడుదల చేయకుండా బిజెపియేతర పార్టీ పాలిత రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని అధీర్ విమర్శించారు. దక్షిణ భారతదేశంపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందన్నారు.దీనిపై సీతారామన్ స్పందిస్తూ.. ఆర్థిక సంఘం సిఫార్సు మేరకే నిధులు విడుదలవుతాయని, ఇష్టానుసారం కుదరదని స్పష్టం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఎంపి ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆర్థిక సామర్థ్యంపై లోకసభలో సోమవారం చర్చ జరిగింది.

ఈ సందర్భంగా అధీర్ రంజన్ మాట్లాడుతూ.. బిజెపియేతర పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లో కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలు పెద్ద మొత్తంలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీనికి కర్ణాటకే ఉదాహరణ అని చెప్పారు.

అక్కడ బిజెపి అధికారంలో ఉన్నంతవరకు ఎప్పటికప్పుడు జిఎస్టీ చెల్లింపులు చేసేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయినప్పటి నుంచి ఆ ప్రస్తావనే లేదని విమర్శించారు. 2024 మధ్యంతర బడ్జెట్‌లోనూ కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించిందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. నిధుల విడుదల చేయకపోవడంతో 15వ ఆర్థిక సంఘం కింద ఆ రాష్ట్రానికి రూ.11 వేల కోట్లకుపైగా నష్టం వాటిల్లినట్లు సభకు వివరించారు. దీనిపై బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు ధర్నా కూడా చేపట్టనున్నట్లు తెలిపారు.

దీనిపై సీతారామన్ స్పందిస్తూ.. తన ఇష్టప్రకారం కాకుండా ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకే నిధుల కేటాయింపు జరుగుతుందని అధీర్ అర్థం చేసుకోవాలన్నారు. ఎస్‌జిఎస్‌టి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికే చెల్లుతుందని, సిజిఎస్టీ మాత్రం ఆర్థిక సంఘం సలహా మేరకు విభజిస్తామని చెప్పారు.

జిఎస్టీ వాటా విడుదలలోనూ దాని సిఫార్సులే పరిగణనలోకి తీసుకుంటామన్నారు. అంతేతప్ప ఎలాంటి రాజకీయాలకు తావుందని స్పష్టం చేశారు. 'ఆరు నెలల క్రితం వరకు కర్ణాటకలో అంతా సజావుగా సాగిందని అధీర్ చెబుతున్నారు. అందులో తప్పేముంది. చేయాల్సిన వాటిపై కాకుండా.. వేరే వాటిపై ఖర్చు చేసి.. బకాయిలు రాలేదంటే ఎలా? మీరే తప్పుచేసి.. దానిని కేంద్రంపై నెట్టివేయడం సరికాదు' అని ఘాటుగా సమాధానమిచ్చారు. మధ్యమధ్యలో అధీర్ రంజన్ కలగజేసుకుంటుండగా.. 'ఆర్థిక సంఘం చెప్పనిదే నేనేం చేయలేను. నాకు విచక్షణ లేదనుకోవద్దు.. ఇంకేమైనా కావాలనుకుంటే ఆర్థిక సంఘంతో మాట్లాడుకోండి' అంటూ కోపంగా తన సీట్లో కూర్చుండిపోయారు.

# యుపిలో ఘోర రోడ్డు ప్రమాదం

## జవాన్‌సహా ఆరుగురు మృతి

**లక్నో, ఫిబ్రవరి 5:** ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ దేహత్‌లో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ కారు అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో బిఎస్ఎఫ్‌కు చెందిన జవాన్‌సహా ఆరుగురు మృతి చెందారు. మరో ఇద్దరు గాయపడగా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. సమాచారం మేరకు.. కాన్పూర్ దేహత్‌లోని సికింద్రాలోని సందల్‌పూర్ రహదారిపై జగన్నాథ్‌పూర్ గ్రామ సమీపంలో సోమవారం వేకువజామున స్విఫ్ట్ డిజైర్ కారు అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో కారులో ఆరుగురు మృతిచెందగా.. ఇద్దరు చిన్నారులు సురక్షితంగా బయటపడ్డారు. ఔరయా జిల్లాకు చెందిన వీరంతా మధ్యప్రదేశ్‌లో భింద్‌లోని ఫుప్‌గావ్‌లో తిలక్ వేడుకలో పాల్గొని.. తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# పాక్‌లో పోలీస్‌స్టేషన్‌పై టెర్రరిస్టుల దాడి

## 10 మంది పోలీసులు మృతి



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 5:** పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. సార్వత్రిక ఎన్నికలకు మూడు రోజుల ముందు పోలీసులే లక్ష్యంగా దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో సుమారు 10 మంది పోలీసు అధికారులు ప్రాణాలు కోల్పోయారు. డేరా ఇస్మాయిల్‌ఖాన్‌లోని చోడ్వాన్ పోలీసు స్టేషన్‌పై ఉగ్రవాదులు సోమవారం దాడి చేశారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో పోలీసుస్టేషన్‌లోకి ప్రవేశించిన టెర్రరిస్టులు.. విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో దాదాపు 10 మంది పోలీసు అధికారులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఉగ్రవాదులు పోలీసు స్టేషన్‌లోకి ప్రవేశించిన తర్వాత హ్యాండ్ గ్రెనేడ్లను ఉపయోగించినట్లు స్థానిక అధికారులను ఉటంకిస్తూ ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. దీని వల్లనే ఎక్కువ నష్టం వాటిల్లినట్లు పేర్కొంది.

# రాజ్యసభ ఎంపిగా ప్రమాణం చేయలేకపోయిన ఆప్ నేత

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** జైలుఉన్న ఆప్ నేత సంజయ్ సింగ్ సోమవారం రాజ్యసభ ఎంపీగా ప్రమాణస్వీకారం చేయలేకపోయారు. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఆయన ప్రమాణానికి నిరాకరించడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ప్రివిలెజ్ కమిటీ ఆయనపై విచారణ జరుపుతోందని ఈ సందర్భంగా ధన్‌ఖడ్ వెల్లడించారు. ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో సంజయ్ సింగ్ అరెస్టయిన విషయం విదితమే. అయితే ఆయన్ను ఆప్ మరోసారి రాజ్యసభఎంపీగా నామినేట్ చేసింది. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసేందుకు, పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యేందుకు తనకు ఏడు రోజుల పాటు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఫిబ్రవరి ఒకటిన సంజయ్, ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. తర్వాత తన పిటిషన్‌ను వెనక్కి తీసుకొని ప్రమాణ స్వీకారానికి అనుమతి ఇవ్వాలని కోరారు. అందుకు కోర్టు అంగీకరించింది. జైలు అధికారులు పార్లమెంట్‌కు తీసుకువెళ్లాలని ఆదేశించింది. ఈ క్రమంలో ప్రమాణ స్వీకారం కోసం వచ్చిన ఆయనకు నిరాకరణ ఎదురైంది. సంజయ్‌తో పాటు ఢిల్లీ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ స్వాతి మాలీవాల్, నారాయణ్ దాస్ గుప్తా ఆప్ నుంచి రాజ్యసభకు నామినేట్ అయ్యారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# స్పందన అర్జీలను సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించండి : కలెక్టర్ -జగనన్నకు చెబుదాం-స్పందనలో అందిన అర్జీలు 223

ప్రభాతవార్త–ఏలూరు : జగనన్నకు చెబుదాం – స్పందన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "జగనన్నకు చెబుదాం–స్పందన" కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, డిఆర్ఓ డి.పుష్పమణి, జెడ్పి సిఇఓ కెఎస్ఎస్. సుబ్బారావు, ఆర్డీవో ఎన్ ఎస్ కె.ఖజావలి, డిఆర్డిఎ పిడి ఆర్.విజయరాజు,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భానుశ్రీ, కూడా అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం 223 అర్జీలు అందాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం – స్పందనలో స్వీకరించిన అర్జీల పరిష్కారంపై తీసుకున్న చర్యలు అర్జీదారులలో సంతృప్తి స్థాయి పెరిగేలా ఉండాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించడానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా చూసుకోవాలన్నారు. ద్వారకాతిరుమల దేవస్థానం సిబ్బంది తమ భూమిపై ప్రవేశించి మా సరిహద్దు గట్లు, చెట్లు, రాళ్లు తీసివేసి సరిహద్దులో జెండాలు పాతారని కావున తమరు మా హద్దులు సర్వే ద్వారా తెలియజేసి తమకు న్యాయం చేయమని ద్వారకా తిరుమలకు చెందిన రాజగోపాలరావు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కు అర్జీ అందజేశారు. పేరంపేట గ్రామానికి లక్ష్మీ తమ భూమి మీదుగా గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు వెళ్లిందని దానికి సంబంధించిన నష్టపరిహారం ఇప్పించమని అర్జీ అందజేశారు. కూచిపూడికి చెందిన దేవమణి తన భర్తపేరున కరెంటు సర్వీసులు మూడు కనెక్షన్లు ఉన్నట్లు తెలియజేస్తుందని వాటిని తొలగించి మాకు న్యాయం చేయుమని అర్జీ అందజేశారు. నిడమర్రు గ్రామానికి చెందిన సుమిత్ర తమ భూమికి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించమని కోరుతూ అర్జీ అందజేశారు. కె. గోకవరంకు



చెందిన రాఘవేంద్రరావు తమ రిజిష్టర్ పట్టాభూమిలో పంచాయితీ పైపులైను తీసుకువెళ్లారని దానిని తొలగించమని అర్జీ అందజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలను బాధ్యతతో పరిశీలించి న్యాయం చేయాలి : కలెక్టర్ ప్రశాంతి



భీమవరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : "స్పందన" ద్వారా వచ్చే అర్జీలను అత్యంత బాధ్యతతో పరిశీలించి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి బి.శివన్నారాయణరెడ్డి, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి డా.ఆర్సీ ఆనంద కుమార్, డియస్పి బి.శ్రీనాథ్ లతో కలసి జిల్లా కలెక్టరు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఫిర్యాదు దారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువు లోపుగా తప్పక పరిష్కారం చూపాలన్నారు. బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుల అర్జీలను పరిష్కరించాలని ఆమె అన్నారు. స్పందన పిర్యాదులు పరిష్కారంలో అలసత్వం, నిర్లక్ష్యం వహించిన అధికారులను గుర్తించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అన్నారు.ఈ రోజు స్పందన కార్యక్రమం ద్వారా అర్జీదారుల నుండి 235 అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి, జిల్లా, వార్డు గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి డా.ఆర్సీ ఆనంద కుమార్, డిఎస్పీ బి శ్రీనాథ్, జిల్లా వివిధ శాఖల అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ మెంబరు మేళ్ళం దుర్గా ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

# చలో అసెంబ్లీకి ఎటువంటి అనుమతులు లేవు

## ఎస్పీ ప్రశాంతి



ప్రభాతవార్త–ఏలూరు : ఈ నెల 6వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచ్ లు సంఘం సమస్యల పరిష్కారం కోరుతూ తలపెట్టిన "ఛలో అసెంబ్లీ" కార్యక్రమానికి ఎటువంటి అనుమతులు లేవని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆసరాగా చేసుకుని, కొన్ని అసాంఘిక శక్తులు శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్నందున శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా చలో అసెంబ్లీకి పోలీసుల అనుమతులు లేవని ఎస్పీ తెలిపారు. అలాగే ఏలూరు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్న కారణంగా ర్యాలీలకు సమావేశాలకు అనుమతులు లేవన్నారు. ఎవరైనా పోలీసుల ఆదేశాలను ధిక్కరించి ఈ కార్యక్రమంలో పాల్గొంటే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ ప్రశాంతి హెచ్చరించారు.

# కాలువలో మృతిచెందిన వృద్ధురాలు గుర్తింపు



అత్తిలి – ఫిబ్రవరి 5( ప్రభాత వార్త ):గత నెలలో అదృశ్యమైన వృద్ధురాలు కాల్వలో పడి మృతి చెందిన ఘటన వెలుగు చూసింది. తణుకు పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉంటున్న పైడిముక్కల గంగాదేవి (75) మృతదేహాన్ని సోమవారం వెంకట్రాయపురం ఆంధ్రాసుగర్స్ ఎదురుగా గోస్తనీ నదిలో లభ్యమైంది. మానసిక స్థితి బాగా లేకపోవడంతో గంగాదేవి గత నెల 18న ఇంట్లోంచి బయటకు వెళ్లారు. తిరిగి రాకపోవడంతో కుమారుడు వీరవెంకటసత్యనారాయణమూర్తి తణుకు పట్టణ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పట్లో పట్టణ ఎస్సై కె.శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే సోమవారం గోస్తనీ నదిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు వచ్చిన సమాచారంతో తణుకు రూరల్ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ఆచూకీ కోసం గాలించగా గంగాదేవి మృతదేహంగా నిర్ధారించారు. దీనిపై పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రత్యేక ఆకర్షణ గా పోలీస్ స్పందన



భీమవరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : స్పందన కార్యక్రమం ప్రజల కి అందుబాటులో ఉండాలని,జిల్లా లోని భీమవరం 1వ టౌన్ పోలీస్ స్టేషన్లోసోమవారం స్పందన కార్యక్రమం ఏర్పాటు చేసారు. స్పందన కు వచ్చిన ప్రతీ పిటిషనర్ తో ఎస్ పి అజిత వేజండ్ల మాట్లాడారు. స్పందన కార్యక్రమానికి మొత్తం 29 పిటీషన్లు వచాయి.పిషన్ల పై ఎస్ పి సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి స్పందన పిటీషన్లకు పరిష్కారం చూపాలని ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ ఆదేశాలు మేరకు స్పందన కార్యక్రమం కు విచ్చేసిన పిర్యాదు దారులుకు జిల్లా పోలీస్ అధికారులు భోజనాలు ఏర్పాటు చేసారు.ఎస్పీ మేడం స్వయంగా పిర్యాదు దారులుకు భోజనాలు వడ్డించారు.స్పందన కార్యక్రమం అనంతరం జిల్లా ఎస్పీ 1వ టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించారు, ముఖ్యమైన కేసులా వివరాలు, రికార్డ్స్ తనిఖీ చేసారు. తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ప్రజలకు సైబర్ క్రైమ్ కు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా ఆన్ లైన్ వెబ్ సైట్ www.cybercrime.gov.in ద్వారా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్ .సి .ఆర్ .పి ) లో టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయొచ్చని ప్రజలకు జిల్లా ఎస్.పి. అజిత వేజెండ్ల సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్ ) వి . భీమారావు , ఎస్బీ సి.ఐ తిలక్ ,1వ టౌన్ ఇన్స్పెక్టర్ అడబాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జనం బతుకులు మారాలి....

## – రాష్ట్రానికి కొత్త వెలుగులు రావాలి

- అర్జునుడు కాదతను అక్రమా ర్జునుడు
- జగన్ పై విరుచుకుపడ్డ చంద్రబాబు
- వాలంటరీ ఉద్యోగాలు కాదు
- ఐటీ ప్రతిభావంతులు కావాలి
- చింతలపూడి సభలో చంద్రబాబు





**ప్రభాతవార్త... చింతలపూడి టీ.. నరసాపురం..లింగపాలెం:** లక్షలాది కోట్ల కోట్ల అప్పులు తెచ్చి ఏమి అభివృద్ధి చేశాడు జగన్ అని ప్రశ్నించారు . జగన్ అర్జునుడు కాదని అక్రమార్జనుడన్నారు. లక్ష కోట్ల రూపాయలు ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిన వ్యక్తి జగన్ రెడ్డి అని ఈ వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండటానికి అనర్హుడని అన్నారు.మరో 60 రోజుల్లో జగన్ గద్దె దిగక తప్పద న్నారు . జగన్ పోలవరం పూర్తి చేయలేకపోయారని టిడిపి జనసేన ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు ఇస్తానన్నారు. రైతులకుపెద్దపీట వేస్తామని తెలిపారు.మెట్ట ప్రాంతంలోని పామాయిల్ తోటల రైతులను ఆదుకుంటామన్నారు. సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సాహం ఇస్తామన్నారు. 20 లక్షల ఉద్యోగాలు తీసి నిరుద్యోగులను ఆదుకుంటామన్నారు . నిరుద్యోగులకు ప్రతినెలా 3000 ఇచ్చి వారికి భరోసా కల్పిస్తామన్నారు . పెరిగిన విద్యుత్ ఛార్జీలను కట్టలేని పరిస్థితిలో సామాన్యులు ఉన్నారు అన్నారు . 9సార్లు విద్యుత్ బిల్లు పెరిగాయి అన్నారు. నిరుద్యోగులకుఉపాధి అంటే చికెన్ సెంటర్లలో మటన్ సెంటర్లలో ఉద్యోగాలు కాదని అన్నారు.బీసీ రక్షణ చట్టం ద్వారా బీసీలకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామన్నారు. ప్రత్యేక హెూదా తెస్తానని చెప్పి కేంద్రం మెడలు వంచుతానని చెప్పి జగన్ మెడలు వంచుకున్నా డ న్నారు . చేయని నేరానికి కోడి కత్తి శ్రీను జైల్లో ఉంటే.. వివేకానంద రెడ్డినీ హత్య చేసిన జగన్ తమ్ముడు మాత్రం ఇంట్లో హాయిగా ఉన్నాడన్నారు . త ల్లికి చెల్లికి న్యాయం చేయలేని వాడు రాష్ట్రాన్నికి ఎలా న్యాయం చేస్తారని ప్రశ్నించారు .ఏలూరు ఎంపీ కోటగిరి ముందే ఓడిపోతానని తే లిసి పోటీనుంచి తప్పుకున్నారన్నారు . చింతలపూడి ఎమ్మెల్యే ఎలిజా జగన్తో నేను ఓడిపోతానని మీరు అనడం సరికాదని మీరు కూడాఓడిపోతారు అనడం ద్వారాపార్టీ పరిస్థితి తెలుస్తుందన్నారు. పోలవరం కట్టడం అలా పెడితే పోలవరం మట్టిని అమ్ముకుని నాయకులు బతుకుతున్నారన్నారు. తెలుగు ప్రజల కోసం తన చివర రక్తం బొట్టు వరకు పోరాడుతానని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మాగంటి బాబు గంటా మురళి తదితర తదితరులతోపాటు వేలాదిమంది ప్రజలు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఒక్క వస్తువుకి ధర లు పెరిగాయని టిడిపి ప్రభుత్వహయంలో ఉన్న రేట్లు కంటే రెండంతలు పెరిగాయని మాజీ ముఖ్యమంత్రి నారావైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఒక్క వస్తువుకి ధర లు పెరిగాయని టిడిపి ప్రభుత్వహయంలో ఉన్న రేట్లు కంటే రెండంతలు



పెరిగాయని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు సోమవారం చింతలపూడిలో ఆంటోనీ నగర్ లు రా కదలిరా బహిరంగ సభ జరిగింది ఈ సభకు భారీ సంఖ్యలో మహిళలు పురుషులు ప్రజలు నాయకులు అభిమానులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా టిడిపి పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం రాగానే మూడువేల రూపాయలు ఉన్న పెన్షన్ నువ్వు పెంచుతానని ఇంటికి వచ్చి ఇచ్చే విధంగా ఏర్పాటు చేస్తానని మహిళలకు జిల్లాలో ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తానని వైసీపీ ప్రభుత్వంలో ఆగిపోయిన పోలవరం ప్రాజెక్టును నిర్మాణం చేసి ఉభయగోదావరి జిల్లా రైతులకు సాగునీరులు అందిస్తారని హామీ ఇచ్చారు నేను విజన్ జగన్ పాయిజన్

లాంటివాడని అన్నారు టిడిపి ప్రభుత్వం హయాంలో రాగానే నిరుద్యోగులకు సంవత్సరానికి 5 లక్షల ఉద్యోగాలు ఇస్తానని రాబోవు ఎన్నికల్లో జగన్ బటన్ ఏ విధంగా నొక్కుతున్నా డో మీరు ఈసారి ఎన్నికల్లో మీరు బటన్ నొక్కి జగన్ ఇంటికి పంపించాలని అన్నారు ఈ జిల్లాలో ఎంపీకి ఇంకా 2 నెలలు ఉందని కానీ ఓటమి భయంతోనే ఆయన ఎంపీగా పోటీ కి ముందుకు రాలేదని విమర్శించారు ఈ జన ప్రభంజనాన్ని చూసి టిడిపి పార్టీ గెలుస్తుందని మంచి నమ్మకం వచ్చిందని మీ ఊరింతలు కేరింతలు చూస్తుంటే వైసిపి పార్టీని చిత్తుచిత్తుగా ఓడిస్తారని అనుకుంటున్నాను అన్నారు మందు సీసా 60 రూపాయలు ఉండేది ఇప్పుడు 200 రూపాయలు చేసి ప్రజలను మోసం చేస్తున్నాడని అన్నారు మన ప్రభుత్వం రాగానే నాణ్యమైన మందు ను ఏర్పాటు చేసి తక్కువ రేట్లకి అందిస్తానని అన్నారు ఏడు నియోజకవర్గాల్లో ఉన్న ఎమ్మెల్యేల చేసిన పనులపై విమర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు జవహర్ పీతల సుజాత కొల్లు రవీంద్ర మాజీ ఎంపీలు మాగంటి బాబు కొనకళ్ళ నారాయణ మాజీ ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్ గంట మురళి రామకృష్ణ ఉభయగోదావరి జిల్లాల కోఆర్డినేర్ మందలపు రవి చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు ఏం శివాజీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి లింగపాలెం మాజీ జడ్పిటిసి గుత్తా సాయి సత్య వరప్రసాద్ నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు గరిమెళ్ళ చలపతిరావు కిలారు సత్యనారాయణ సాయిల సత్యనారాయణ మాటూరి వెంకటరామయ్య చింతలపూడి జంగారెడ్డిగూడెం టౌన్ పార్టీ అధ్యక్షులు పక్కాల వెంకటేశ్వరరావు రావూరి కృష్ణ ఆశావాహులు సొంగ రోషన్ కుమార్ బొమ్మ జీ అనిల్ ఆకుమర్తి రామారావు ఏళ్ళ లీల ప్రశాంతి పలువురు నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు చంద్రబాబు నాయుడు అన్నారు సోమవారం చింతలపూడిలో ఆంటోనీ నగర్ లు రా కదలిరా బహిరంగ సభ జరిగింది ఈ సభకు భారీ సంఖ్యలో మహిళలు పురుషులు ప్రజలు నాయకులు అభిమానులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా టిడిపి పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం రాగానే మూడువేల రూపాయలు ఉన్న పెన్షన్ నువ్వు పెంచుతానని ఇంటికి వచ్చి ఇచ్చే విధంగా ఏర్పాటు చేస్తానని మహిళలకు జిల్లాలో ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తానని వైసీపీ ప్రభుత్వంలో ఆగిపోయిన పోలవరం ప్రాజెక్టును నిర్మాణం చేసి ఉభయగోదావరి జిల్లా రైతులకు సాగునీరు అందిస్తారని హామీ ఇచ్చారు నేను విజన్ జగన్ పాయిజన్ లాంటివాడని అన్నారు టిడిపి ప్రభుత్వం హయాం రాగానే నిరుద్యోగులకు సంవత్సరానికి 5 లక్షల ఉద్యోగాలు ఇస్తానని రాబోవు ఎన్నికల్లో జగన్ బటన్ ఏ విధంగా నొక్కుతున్నా డో మీరు ఈసారి ఎన్నికల్లో మీరు బటన్ నొక్కి జగన్ ఇంటికి పంపించాలని అన్నారు ఈ జిల్లాలో ఎంపీకి ఇంకా 2 నెలలు ఉందని కానీ ఓటమి భయంతోనే ఆయన ఎంపీగా పోటీ కి ముందుకు రాలేదని విమర్శించారు ఈ జన ప్రభంజనాన్ని చూసి టిడిపి పార్టీ గెలుస్తుందని మంచి నమ్మకం వచ్చిందని మీ ఊరింతలు కేరింతలు చూస్తుంటే వైసిపి పార్టీని చిత్తుచిత్తుగా ఓడిస్తారని అనుకుంటున్నాను అన్నారు మందు సీసా 60 రూపాయలు ఉండేది ఇప్పుడు 200 రూపాయలు



చేసి ప్రజలను మోసం చేస్తున్నాడని అన్నారు మన ప్రభుత్వం రాగానే నాణ్యమైన మందు ను ఏర్పాటు చేసి తక్కువ రేట్లకి అందిస్తానని అన్నారు ఏడు నియోజకవర్గాల్లో ఉన్న ఎమ్మెల్యేల చేసిన పనులపై విమర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు జవహర్ పీతల సుజాత కొల్లు రవీంద్ర మాజీ ఎంపీలు మాగంటి బాబు కొనకళ్ళ నారాయణ మాజీ ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్ గంట మురళి రామకృష్ణ ఉభయగోదావరి జిల్లాల కోఆర్డినేర్ మందలపు రవి చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు ఏం శివాజీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి లింగపాలెం మాజీ జడ్పిటిసి గుత్తా సాయి సత్య వరప్రసాద్ నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు గరిమెళ్ళ చలపతిరావు కిలారు సత్యనారాయణ సాయిల సత్యనారాయణ మాటూరి వెంకటరామయ్య చింతలపూడి జంగారెడ్డిగూడెం టౌన్ పార్టీ అధ్యక్షులు పక్కాల వెంకటేశ్వరరావు రావూరి కృష్ణ ఆశావాహులు సొంగ రోషన్ కుమార్ బొమ్మ జీ అనిల్ ఆకుమర్తి రామారావు ఏళ్ళ లీల ప్రశాంతి పలువురు నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వికలాంగునికి కొవ్వలి ట్రస్ట్ సాయం

ప్రభాతవార్త నర్సాపురం: నరసాపురం పట్టణం పంజా సెంటర్ కు చెందిన వికలాంగుడు పోతుమూడి రాజు మెయిన్ రోడ్ లో జొన్న పొత్తులు వ్యాపారం చేసుకుంటాడు. అతను వైకల్యం వల్ల రోజు పక్క వ్యాపారస్తులు తీసుకొచ్చి మరల సాయంత్రం తీసుకెళ్తారు. అతను పడుతున్న బాధను చూసి చెలించిపోయిన కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు గారు మూడు చక్రాల సైకిల్ ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మరియు కొవ్వలి ఫౌండేషన్ వాలంటీర్స్ పాల్గొన్నారు.





# జనసేన పార్టీలోకి భారీ చేరికలు



నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు. జనసేన పార్టీలోకి పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు మరియు వివిధ వర్గాలకు చెందిన నేతలు చేరారు. లిసోమవారం ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం వద్ద పత్సమట్ల ధర్మరాజు ఆధ్వర్యంలో చేబ్రోలు గ్రామానికి చెందిన కలగా చిన్నారావు సంద్రాని సత్య నారాయణ యర్ర శ్రీనివాసరావు యర్ర శివరాం మంతెన రమేష్ మర్రి భాను కొనగల తరుణ్ కొమ్మిన ప్రవీణ్ ఆకుల ప్రవీణ్ మరియు వారితో పాటు మరికొంతమంది నేతలు జనసేన పార్టీలో చేరారు వారికి ధర్మరాజు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ జనసేన పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఇంత పెద్ద ఎత్తున జనసేన పార్టీలో చేరటం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కు మద్దతుగా వీరంతా జనసేన పార్టీలో చేరారు అని అన్నారు మీకు ఏ సమస్య వచ్చిన జనసేన పార్టీ అండగా ఉంటుంది అని తెలిపారు.వైసీపీ కనీసం ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకపోవటంతో యువత మొత్తం విసుగు చెందారు అని అన్నారు.సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే దిశగా కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సూరత్తుల అయ్యప్ప గారు,తాడిశెట్టి స్వామి తోట శ్రీను ,తాడిశెట్టి శివ ప్రసాద్ ,తానేటి జోగేశ్వరావు చేబ్రోలు జనసేన నాయకులు, ఫణింద్ర ,కలిగట్ల సత్యనారాయణ ఆకుల సతీష్ కార్యక్రమంలోనియోజకవర్గం జనసేన నాయకులు మరియు జనసేన నాయకులు, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు

# సాగర్ మృతి తీరని లోటు: గుడాల



పోడూరు, ఫిబ్రవరి-04, ప్రభాతవార్త: పోడూరు మండల పరిషత్ అధ్యక్షురాలు సుమంగళి భర్త విద్యాసాగర్ ప్రమాదవశాస్తు గాయపడి విజయవాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న పాలకొల్లు వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) వారి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుడాల మాట్లాడుతూ సాగర్ చాలా మంచి వ్యక్తి అని, ఆయన మన మధ్య లేరంటే చాలా బాధాకరం అని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సాగర్ మృతి వైకాపాకు తీరని లోటని అన్నారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా పార్టీ అన్నివేళలా తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. గుడాలతో పాలకొల్లు జడ్పీటీసీ నడపన గోవిందరాజు, నాయుడు, పోడూరు మండలం కన్వీనర్ పితాని సత్యనారాయణ, జేసిఎస్ కన్వీనర్ బళ్ళ రాజశేఖర్, సూరిబాబు, జిల్లా సేవాదళ్ సెక్రటరీ బొడ్డు సుబ్బారావు(బాబీ ) సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

# టీడీపీ తీర్థపుచ్చుకున్న పేరిచర్ల నాగశ్రీను



పెనుమంట్ర, ఫిబ్రవరి-05, ప్రభాతవార్త: పెనుగొండ మండలం వడలి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు, వైకాపా పెనుగొండ మండల మాజీ ఉపాధ్యక్షుడు పేరిచర్ల నాగశ్రీను, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు గుర్రం తాతాజీ మాజీ మంత్రి పితాని సమక్షంలో కొమ్ము చిక్కాలలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పేరిచర్ల నాగ శ్రీను, తాతాజీ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు విసుగుచెంది టిడిపిలో చేరినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని ఆకాంక్షించి టీడీపీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ఉప్పలపాటి చంటి, మాజీ సర్పంచ్ అంగర వర ప్రసాద్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ గణపతినీడి బుల్లియ్య, దేవస్థానం మాజీ చైర్మన్ మేకా శివయ్య, పెనుగొండ మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ రంభ రామారావు, కట్టా రామకృష్ణ పాల్గొన్నారు.

# ఆగిరిపల్లిపిఏసీఎస్ అధ్యక్షులుగా పల్లగాని

ఆగిరిపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.: ఆగిరిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా పల్లగాని నరసింహారావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గత మూడు పర్యాయాలుగా మండల వైసీపీ అధ్యక్షులుగా ఉన్న నరసింహారావు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప అప్పారావు ఆదేశాల మేరకు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు పిఎసిఎస్ అధ్యక్ష పదవి అప్పగించిన మేకా వెంకట ప్రతాప్ అప్పారావుకు కృతజ్ఞతలు తెలిపారు,సహకార సంఘం ద్వారారైతుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. సహకార సంఘాన్ని ప్రతిష్టపరచటానికి రైతులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనను వైయస్సార్ సిపి నాయకులు పల్లగాని అభిమానులు ఆయన సత్కరించి అభినందనలు తెలిపారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒక సక్కేశ్వరరావు, ఎం సతీష్, పి రాంబాబు, కార్యదర్శి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి తోటల సస్యరక్షణ పై అవగాహన.

ఆగిరిపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త. : మండలంలో మామిడి తోటలు పూత పిండ దశలో ఉన్నాయని వాటిని సంరక్షించుకోవడానికి ఉద్యాన శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించాలని మ్యాంగో రీసెర్చ్ స్టేషన్ ప్రధాన శాస్త్రవేత్త కే రాధా రాణి కోరారు. సోమవారం మండల పరిధిలోని బొద్దనపల్లిలో సస్యరక్షణపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడికాయలు ముందుగా రావడం కోసం కళతారు ఎక్కువగా వాడుతున్నారని దానివల్ల భూసారం తగ్గి పెరుగుదల తగ్గిపోతుందని నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఎండు పుల్లలు తీసివేయాలని నీమ్ ఆయిల్ వాడాలని సూచించారు పురుగు మందులు వాడకం తగ్గించాలని ప్రకృతి సిద్ధమైన సస్యరక్షణ ద్వారా రైతులు ఉత్పత్తులు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖాధికారిణి జ్యోతి ప్రియాంక ఎన్ఆర్ఐజిఎస్ అధికారి మీనాక్షి పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ పంట కాలానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను 15వ తేదీ నాటికి నిలుపుదల : జెసి లావణ్య

**-41,442 మంది రైతుల నుంచి రూ.710.05 విలువైన 3.25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**

ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు జిల్లాలో ఖరీఫ్ పంట కాలానికి 2023-24 నకు సంబంధించి, ధాన్యం సేకరణ ప్రక్రియకు జిల్లాలో 261 రైతు భరోసా కేంద్రాలను (ఆర్బికె) ధాన్యం కొనుగోలు కేంద్రాలు (పిపిసి) గా గుర్తించి 133 కొనుగోలు సహాయక కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం 3,36,000



మెట్రిక్ టన్నులు లక్ష్యంగా నిర్ణయించగా ఇంతవరకు 3,25,043 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. జిల్లాలో ఇంతవరకు ధాన్యం 254 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో 41,442 మంది రైతుల నుంచి 710.05 కోట్ల రూపాయల విలువైన 3,25,043 మెట్రిక్ టన్నుల ధాన్యమును కనీస మద్దతు ధరకు సేకరించామన్నారు. ప్రస్తుతం 657.85 కోట్ల రూపాయలు రైతుల యొక్క వ్యక్తిగత ఖాతాకు జమ చేయడం జరిగిందని మరో 52.20 కోట్ల రూపాయలు బ్యాంక్ వద్ద జమ చేసే ప్రక్రియలో ఉందన్నారు. ఏలూరు జిల్లాలో 2023-24 ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు నిర్ధారించబడిన లక్ష్యంలో 97% ధాన్యము రైతుల నుండి సేకరించుట జరిగిందని, అట్లు సేకరించిన ధాన్యం జిల్లాలోని ఆన్లైన్ మ్యాప్ చేయబడిన వివిధ రైస్ మిల్లులకు రవాణా చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి గాను దాదాపు చేరుకొన్నందున 2023-24 ఖరీఫ్ పంట కాలానికి సంబంధిచిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను15వ తేదీ నాటికి నిలుపుదల చేస్తున్నామని, అందువల్ల రైతులందరూ గమనించాలని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు.

# కార్పొరేట్లకి అనుకూలంగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తక్షణం రద్దు చెయ్యాలి.



భీమవరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : కార్పొరేట్ లకు అనుకూలంగా తీసుకువచ్చిన ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్య హక్కు చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని భీమవరం లో జరిగిన జిల్లా స్థాయి ప్రజాసంఘాల సదస్సు డిమాండ్ చేసింది. సోమవారం నాడు ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలు) ఆధ్వర్యంలో స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో జరిగిన ఈ సదస్సుకు లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి అధ్యక్షత వహించారు.. సదస్సులో పాల్గొన్న ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దిగుపాటి రాజగోపాల్ మాట్లాడుతూ ఈ చట్టం పూర్తిగా సామాన్య ప్రజలకు విరుద్ధమైనదని తెలిపారు.. ఆస్తి హక్కు అనేది ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు... ప్రజలు తమ ఆస్తి హక్కును కాపాడుకోవడానికి పలు చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. ప్రజలు తమ ఆస్తులకు సంబంధించి ఏవైనా వివాదాలు ఏర్పడినప్పుడు ఇప్పటివరకూ అమలులో ఉన్న చట్టాల ద్వారా తమ ఆస్తులను రక్షించుకోగలగుతున్నారని. వివరించారు..అయితే వాటిని అన్నింటినీ కాదని తెచ్చిన ఈ చట్టం వల్ల భూవివాదాల లో రాజకీయ జోక్యం విచ్చలవిడిగా పెరుగుతుందని తెలిపారు.. భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మొగళ్ళ వెంకట రమణారావు మాట్లాడుతూ ఈ చట్టం వల్ల తలెత్తే దుష్పరిణామాలను వివరిస్తూ తాము గ్రామాల్లో కూడా అవగాహన సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. రాష్ట్రంలోని రాజకీయ పక్షాలు కూడా ఈ చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.. ఈ చట్టం ప్రజలకు, రైతాంగానికి పూర్తిగా వ్యతిరేకమైనదని తెలిపారు..

# ఇరగవరం ఎంపిడిఓ గా పద్మ జ్యోతి .



అత్తిలి - ఫిబ్రవరి 5( ప్రభాత వార్త ):ఇరగవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే. పద్మ జ్యోతి విధులలో చేరారు. వీరు తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలము ఎం.పీ.డీ.ఓ గా పనిచేస్తు బదిలీ పై ఇరగవరం వచ్చారు. ఇంతవరకు ఎంపిడిఓ గా పనిచేసిన శ్రీనివాస్ తూర్పుగోదావరి జిల్లా బదిలీ అయ్యారు.

# అత్తిలి తాసిల్దార్‌గా తాతారావు

అత్తిలి - ఫిబ్రవరి 5( ప్రభాత వార్త ): అత్తిలి తాసిల్దార్ గా ఏ . తాతారావు పదవీ బాధ్యతలు స్వీకరించారు . తూర్పుగోదావరి జిల్లా అడ్డతీగలనుండి బదిలీపై వచ్చారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఇక్కడ తాసిల్దార్ గా పనిచేసిన ఏవి రామాంజనేయులు కృష్ణా జిల్లాకు బదిలీ అయ్యారు. తాసిల్దార్ తాతారావు ను రెవెన్యూ సిబ్బంది , విఆర్ ఓ లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# గోస్తనీ కాలువలో గుర్తుతెలియని మహిళ మృతదేహం

అత్తిలి - ఫిబ్రవరి 5( ప్రభాత వార్త ):తణుకు షుగర్స్ వద్ద ఉన్న గోస్తానీ నదిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం కనిపించింది .విషయం తెలుసుకున్న తణుకు పోలీసులు మృత దేహాన్ని వెలుపలకు రప్పించారు. పెద్ద సంఖ్యలో ప్రజానీకం కాలువ గట్టుకు చేరుకొని మృతురాలి వివరాల కోసం ఆరాతీస్తున్నారు.

# బస్సు ప్రయాణికులకు బహుమతులు



అత్తిలి - ఫిబ్రవరి 5( ప్రభాత వార్త ):తణుకు బస్ స్టేషన్ ప్రాంగణం లో జనవరి 16 నుండి 31 వరకు తణుకు -నర్సాపురం, తణుకు - రాజమండ్రి , తణుకు - భీమవరం ( ఈడూరు ) రూట్ల లో ప్రయాణించిన ప్రయాణికుల టికెట్స్ కు డ్రా నిర్వహించి డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ విజేతలను ప్రకటించారు. నర్సాపురం రూట్ లో పి. దుర్గ , పి జే కుమారి ,రాజమండ్రి రూట్ లో వై. ప్రమీల, పి. పెద్దిరాజు, భీమవరం రూట్ లో బి ఎన్ వి అప్పారావు, జి. పావని విజేతలు గా నిలిచారని డిపో మేనేజర్ గిరిదర్ కుమార్ తెలిపారు. జనవరి 16వ తేది డ్రా విజేతలకు షాలేం పెన్ కార్నర్ వారు అంద చేసిన బహుమతులని డిపో మేనేజర్ గిరిధర్ కుమార్, షాలేం పెన్ కార్నర్ యజమాని అమర్నాథ్ అందచేశారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ వెన్నా రమణమూర్తి, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తన్నీరు పున్నయ్య, జనరల్ ఏ డిసి రామకృష్ణ, ఏ డిసి రమణ, ఆర్ కే. రావు ప్రయాణికులు పాల్గొన్నారు.

# తణుకు తాసిల్దార్ గా ముక్తేశ్వరరావు

అత్తిలి - ఫిబ్రవరి 5( ప్రభాత వార్త ):తణుకు తహసిల్దార్ గా బీఎం ముక్తేశ్వర రావు సోమవారం విధుల్లో చేరారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నుంచి తణుకు బదిలీ పై వచ్చారు.ఇంతవరకు తాసిల్దార్ గా పనిచేసిన పిఎన్ డి. ప్రసాద్ కృష్ణా జిల్లాకు బదిలీ అయ్యారు. .

# పోడూరు తహసిల్దార్ గా మురళీకృష్ణ బాధ్యతలు స్వీకరణ



పోడూరు, ఫిబ్రవరి-05, ప్రభాతవార్త: పోడూరు నూతన తహసీల్దారుగా బి.బి. వి మురళీకృష్ణ సోమవారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పనిచేసిన తహసిల్దార్ ఆర్వి కృష్ణారావు సాధారణ ఎన్నికల దృష్ట్యా బదిలీ అయ్యారు.



**విశాఖ అర్బన్ జిల్లా జనసేన అధ్యక్షులు వంశీ కృష్ణ యాదవ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన 39వ వార్డ్ జనసైనికులుప్రభాత వార్త,**

# పెచ్చులూడిన ధ్వజస్తంభం - పట్టించుకోని అధికారులు.

ఆగిరిపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.: శ్రీ శోభనాచల లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో ఏర్పాటు చేసిన ధ్వజస్తంభం పెచ్చులు ఊడడంతో పలువురు భక్తులు ఆందోళన చెందుతున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా వైభవంగా నిర్వహించిన ధ్వజస్తంభం ప్రతిష్ట జరిగి రెండు సంవత్సరాలు కాకముందే ఈ విధంగా పెచ్చు ఊడటంతో అది ఎక్కడ కూలిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ ధ్వజస్తంభానికి ఇత్తడి తొడిగైన వేయిస్తే కొంతకాలం నిలబడుతుందని ఎండావానలకు తట్టుకుంటుందని భక్తులు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. దేవాదాయ శాఖ వారు పట్టించుకోని చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# గంజాయి స్మగ్లింగ్ లో రాష్ట్రం ముందు ఉంది: ఆరిమిల్లి

అత్తిలి - ఫిబ్రవరి 5( ప్రభాత వార్త ):తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో ఉండే ఆంధ్ర ప్రదేశ్ నేడు వైకాపా పాలనలో గంజాయి స్మగ్లింగ్ లో ముందు వరుసులో నిలవడం సిగ్గుచేటని తణుకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు తెలుగుదేశ హయాంలో రాష్ట్రానికి కంపెనీలు తీసుకొస్తే జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి గంజాయిని తెచ్చాడని అన్నారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే ఉండటం జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనమని అన్నారు. ఇప్పుడు పోలీసులు కూడా ఆ అక్రమ వ్యాపారంలోకి రంగప్రవేశం చేశారని అన్నారు. 22 కిలోల గంజాయితో కాకినాడ ఏపీఎస్పీ 3వ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్, మరో కానిస్టేబుల్ హైదరాబాద్ పోలీసులకు చిక్కడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ వ్యవస్థకు మొత్తం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, తణుకు మండల పార్టీ అధ్యక్షులు పితాని మోహన్ రావు, అత్తిలి మండల పార్టీ అధ్యక్షులు ఆనాల ఆదినారాయణ, తణుకు పట్టణ ప్రధాన కార్యదర్శి ఓమ్మి రాంబాబు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు బట్టవిల్లి నాగరాజు, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి తాతపూడి మారుతీరావు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు నల్ల భాస్కరరావు, నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి జక్కంశెట్టి వెంకటేష్, పట్టణ 6వ వార్డు అధ్యక్షులు సిర్రా సుధాకర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ సురసాహెబ్ తదితరాలు పాల్గొన్నారు.

# ఈ నెల 16, 17 తేదీల్లో భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ లో హేక్తన్ పోటీలు!



భీమవరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త స్థానిక ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈనెల 16, 17 తేదీలలో జాతీయస్థాయిలో ప్రజ్వలన 2 కె 24 , పేరిట జాతీయస్థాయి హ్యాక్తాన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు చెప్పారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ను కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ సోమవారం కళాశాల లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ పోటీలలో విజేతలకు 30 వేల రూపాయల వరకు నగదు బహుమతులు అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి విద్యార్థి బృందాలు పోటీలలో పాల్గొనేందుకు తమ పేర్లను నమోదు చేయించుకున్నారు అన్నారు. ఈ సందర్భంగా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ వి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన వెబ్ సైట్ ను కూడా సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్ఆర్కె నిశాంత్ వర్మ చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు వెల్లడించారు. కార్యక్రమానికి కోఆర్డినేటర్స్ గా ఏఐఎంఎల్ విభాగం ఇన్చార్జ్ హెడ్ డాక్టర్ జి ఎన్ వి శిరీష, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ కె కామేశ్వరరావు వ్యవహరిస్తున్నారు.

# మండల తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన - బి.బి .వి.మురళీకృష్ణ



పోడూరు, జనవర05, ప్రభాత వార్త : పోడూరు మండలం తాసిల్దార్ పనిచేసిన,ఆర్.వి.వి,కృష్ణారావు బదిలీలలో భాగంగా కోనసీమ జిల్లా బదిలీ అవ్వగా, కోనసీమ జిల్లా అమలాపురం ఆర్డీవో ఆఫీసులో డి ఏ ఓ గా పనిచేస్తూ, బదిలీపై బి.బి.వి మురళి కృష్ణ పోడూరు మండల తహసిల్దార్ గా సోమవారం బాధ్యత లు స్వీకరించి, అనంతరం ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ను తూర్పు పాలెం క్యాంప్ కార్యాలయం లో కలిసి ఆయనకు పుష్ప కుచ్చ0 అందజేశారు. అలాగే గుమ్ములూరు గ్రామంలోని జగనన్న లబ్ధిదారులకు 90 రోజుల్లో వెలువడిన రెండు ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యేచెరుకువాడ శ్రీరంగనాథరాజు,చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుంటూరి పెద్దిరాజు, మండల రెవెన్యూ ఆఫీసర్ కందుల రాంబాబు, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పిల్లి నాగన్న, పైడి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ



పెనుమంట్ర, ఫిబ్రవరి-05, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు గ్రామంలో సోమవారం కోడేరు రోడ్డులో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీకి మహిళలల నుండి విశేష స్పందన లభిస్తుంది. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఆడబిడ్డ నిధి ద్వారా చదువుకునే విద్యార్థినీ విద్యార్థులకు సంవత్సరానికి రూ15,000, తల్లికి వందనం ద్వారా నెలకు రూ. 1,500 చొప్పున సంవత్సరానికి రూ. 18,000, అన్నదాత ద్వారా ప్రతీ రైతుకు సంవత్సరానికి రూ. 20,000 యువగళం ద్వారా డిగ్రీ పూర్తిచేసి జాబ్ లేని వారికి నిరుద్యోగ భృతి నెలకు రూ. 3,000 సంవత్సరానికి రూ. 36,000 సంక్షేమంతో పాటుగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు మరియు ఉచిత బస్ సౌకర్యం పథకాలకు మహిళలల నుండి విశేష స్పందన లభిస్తుంది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కారిపల్లి భాస్కర్ రావు, ముదునూరి రాజేష్, రొబ్బి భాస్కరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితులకు జగనన్న అండ



చాట్రాయి, ఫిబ్రవరి5, ప్రభాతవార్త : కిడ్నీ బాధితులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అండగా నిలిచారని ఆరుగొలనుపేట సర్పంచ్ పుచ్చకాయల అప్పి రెడ్డి అన్నారు. చాట్రాయి మండలంలోని ఆరుగొలను పేట గ్రామానికి చెందిన కలపాల సారమ్మ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేసుకుంటున్నందున ప్రభుత్వం 10000 పెన్షన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వ్యాధిని గుర్తించడంతో ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసింది. ఈ మేరకు సర్పంచ్ అప్పిరెడ్డి చేతుల మీదగా లబ్ధిదారులకు సోమవారం పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అందువల్లే కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా డయాలసిస్ చేయటంతో పాటు పదివేల రూపాయలు పెన్షన్ మంజూరు చేసేందుకు ముందుకు వచ్చిందని చెప్పారు. ప్రజలందరూ ఆరోగ్యంతో ఉండాలని లక్ష్యంతో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు ఆరోగ్య శ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 25 లక్షల వరకు వర్తింపజేసే విధంగా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే ఉందని చెప్పారు. అంతేకాకుండా ప్రజలందరికీ కార్పొరేట్ వైద్యం అందించాలని లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రులను సైతం మెరుగైన సేవలు అందించే దిశగా సిబ్బందిని నియమించి వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని పేదలు మరిచిపోరాదని ఆయన చెప్పారు.

# రాయకుదురులో ఇంటింటికి టిడిపి జనసేన మానిఫెస్టో



వీరవాసరం, ప్రభాత వార్త, ఫిబ్రవరి 5: మండలంలోని రాయకుదురులో తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి కవురు భాస్కరరావు ఆధ్వర్యంలో సోమవారం తెలుగుదేశం జనసేన మేనిఫెస్టోతో ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో వివరాలని తెలియజేయడం జరిగినది. కార్యక్రమంలో ఎంపిపి వీరవల్లి దుర్గా భవాని, మండల అధ్యక్షుడు కొల్లేరు శ్రీనివాసు, జనసేన మండల అధ్యక్షుడు జవ్వాది బాలాజీ, గన్నమనీడి జయప్రసాద్, కడలి నెహ్రూ, వీరవల్లి సురేష్, వీరవల్లి చంద్రశేఖర్ , ఆకులు బాలరాజు, మేకా సుబ్బారావు, అడ్డాల రాము, మొఖమాట్ల ప్రసాదు, కౌరు రామ గోపి, తోట బుజ్జి, కౌరు శ్రీనివాసు, కౌరు వెంకటగిరి, తమ్మినీడి సుబ్బు తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆగిరిపల్లి ఎమ్మార్వో గా మృత్యుంజయ రావు

ఆగిరిపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త. : ఆగిరిపల్లి ఎమ్మార్వో గా బండి మృత్యుంజయ రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల నేపథ్యంలో రావులపాలెం నుంచి బదిలీపై రావడం జరిగింది. రాబోయే సార్వత్రిక ఎన్నికలు నిర్వహణకు తన వంతు కృషి చేస్తానని అందరూ సహకరించాలని ఆయన కోరారు.

## మొగల్తూరు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వెంకటరమణ



మొగల్తూరు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : మొగల్తూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా కె వెంకటరమణ ఆదివారం బాధ్యతలు చేపట్టారు గతంలో ఇక్కడ ఎస్ఐ గా పనిచేసిన ఎం వీరబాబు బదిలీపై స్పెషల్ బ్రాంచ్ కు వెళ్ళారు ప్రస్తుతం తూర్పుగోదావరిజిల్లా తాళ్ళపూడి ఎస్ఐ గా పనిచేసి కె వెంకటరమణ మొగల్తూరు బదిలీపై వచ్చారు ఆయనకు పలువురు అభినందనలు తెలియజేశారు

## ఉండి తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్



ఉండి .ఫిబ్రవరి5. ప్రభాత వార్త : ఉండి తాసిల్దారుగా శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీలలో భాగంగా ముదినేపల్లి నుండి ఉండి తాసిల్దారుగా నియామకం అయ్యారు. శ్రీనివాస్ కు డి.టి. వీరస్వామి నాయుడు ఆర్. ఐ. రేవు కార్తీక్, మండల సర్వేరు రత్నమాల, ఆనంద్, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ అధ్యక్ష కార్యదర్శులు చిన్నారావు, రాజు, సాదర స్వాగతం పలికారు. పుష్పగుచ్చం అందించే అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రెవెన్యూ రికార్డుల సక్రమంగా నిర్వర్తించటం, రైతుల భూ రికార్డులను సమస్యను పరిష్కరించటం, రైతుల సమస్యలు పరిష్కారాన్ని కి నిరంతరం అందుబాటులో ఉంటూ విధి నిర్వహణ ముందుకు సాగిస్తానన్నారు. రైతులు తమ సమస్యలపై తనను సంప్రదించవచ్చని తెలిపారు. సిబ్బంది సహకారంతో రెవెన్యూ శాఖకు మంచి గుర్తింపు తీసుకొస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రెవెన్యూ అధికారులు విజయలక్ష్మి, గౌరీ శంకరుడు, మేరీ ,గొల్లమ్మ, గుండు వరప్రసాద్, బొక్క శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ అవర్ ను సందర్శించిన మండల విద్యాశాఖ అధికారి



పెనుమంట్ర, ఫిబ్రవరి-05, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శ్రీ వేణుగోపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్టడీ అవర్ ను మండల విద్యాశాఖ అధికారి-02 ఉంగరాల నాగేశ్వరరావు సోమవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులకు తగిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ చిన్న సూర్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు సిహెచ్ వెంకట నరేంద్ర, నడిపూడి భవానీ దేవి, పడాల శారదా దేవి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన పథకం లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలి!




వేలేరుపాడు, ఫిబ్రవరి 5 ప్రభాత వార్త : వేలేపాడు మండల కేంద్రంలో స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సి ఐ టి యు ఆధ్వర్యంలోధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మడివి దుర్గారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్నం భోజన పథకాన్ని దాని లక్ష్యాలకి విరుద్ధంగా ఈ పథకాని నిర్వీర్యం చేసేదానికోసం పునుకున్నారని హెద్దేవా చేశారు. ఈ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. గత 23 సంవత్సరాల నుండి మధ్యాహ్నం భోజన పథకంలో పనిచేస్తున్నటువంటి కార్మికులను ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుందని ఆయన మండిపడ్డారు. ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు,బిల్లులు ఇవ్వాలి, మెనూ చార్జీలు 20 రూపాయలు ఇవ్వాలి, గుర్తింపు కార్డులు ఇవ్వాలి,ఉద్యోగ భద్రత కల్పించాలి, పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని,ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి, వంట చేసేటప్పుడు ప్రమాదానికి గురైన వారికి నష్టపరిహారం ఇవ్వాలని, మెటర్నటి బెనిఫిట్స్ మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని తదితర డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని సంబంధిత అధికారైన పూనెం కిట్టయ్య కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిడ్ డే మీల్స్ మండల అధ్యక్ష,కార్యదర్శులు కన్నం. నర్సమ్మ, కుంజా రంగమ్మ, సీతారామమ్మ, వెంకమ్మ, శాంతి, తదితరులు ఉన్నారు.

## మహిళా సాధికారతే వైకాపా లక్ష్యం: చెరుకువాడ శ్రీ రంగనాధరాజు



పోడూరు,ఫిబ్రవరి 05,ప్రభాతవార్త: రాష్ట్రంలో మహిళా సాధికారత, స్వావలంబన లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు అమలుచేస్తున్నారని ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాధరాజు అన్నారు. పోడూరు మండలం తూర్పు పాలెం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏడవ రోజు మనసారా ఆసరా సంబరాల్లో ఆయన మాట్లాడారు. ముందుగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం మాజీ మంత్రి రంగనాథ రాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా కింద సాయం అందిస్తున్నారన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొనేలా వైసిపి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పేద ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టి, వారు గర్వంగా తలెత్తుకొనేలా చేయడానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు.

# అసరా చెక్కుల పంపిణీ కి సర్వం సిద్ధం....

ఉండి. ఫిబ్రవరి5. ప్రభాత వార్త: వైయస్సార్ అసరా నాలుగో విడత చెక్కుల పంపిణీకి సర్వం సిద్ధం చేశారు. ఉండి గణపురం రోడ్డులో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డు వేదిక కానుంది. వేదికను వైఎస్ఆర్సిపి నాయకులు కరిమేరక శివ నాగరాజు, రణస్థల మహంకాళి, ఏడిది వెంకటేశ్వరరావు, గుండా బత్తుల సుబ్బారావు, బడుగు బాలాజీ, ఆకుల పై డియా, నాగేశ్వరరావు, ఎర్ర సుబ్బారావు, అచ్చారావు, ఏఎంసి చైర్మన్ బొక్క వెంకటేశ్వర్లు, ఎంపీపీ ఇందుకురి శ్రీహరి నారాయణరాజు లు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మంగళవారం ఉదయం 11 గంటలకు వైఎస్ఆర్సిపి ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ పి .వీ .ఎల్ . నరసింహారాజు ఇతర అతిరథ మహారథుల చేతులు మీదుగా చెక్కుల పంపిణీ జరగనున్నట్లు వారు తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాలని వారి విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రం లో మద్యపానం నిషేధించాలని మద్యం దుకాణం ఎదుట ధర్నా




వేలేరుపాడు:ఫిబ్రవరి 5 ప్రభాత వార్త : రాష్ట్రంలో మద్యం ఏరులై ప్రవహిస్తుందని మద్యపాన నిషేధం చేపట్టాలని వేలేరపాడు మండల కేంద్రంలో ఉన్న బెల్ట్ షాపు వద్ద ఏలూరు జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు వరక శ్యామల . ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే మద్యపానాన్ని నిషేధిస్తామని నమ్మపలికి ఓట్లు గడించి గద్దెనెక్కిన తరువాత మద్యపాన నిషేధం మాటనే మరిచారని అన్నారు. మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం ప్రభుత్వ ఖజానా నింపుకోవడానికి ప్రధాన ఆదాయ వనరుగా చూస్తున్నారని తెలిపారు. మద్యపానం వలన చిన్న వయసులోనే మహిళలు భర్తలను కోల్పోతున్నారని, కుటుంబ పోషణ కోసం ఆర్థిక భారాన్ని పూర్తిగా మోయవలసి వస్తుందని, మద్యం వలన మహిళలపై దాడులు విపరీతంగా జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు పిట్టా సాయమ్మ మడకం సునీత సరియం విమల మడకం దేశమ్మ కారం రాజమ్మ బంధం జ్యోతి బంధం గంగాదేవి తదితరులు ,పాల్గొన్నారు.

## టిట్కో గృహాలు వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలి

### - నిడదవోలులో జనసేన మౌన దీక్ష



నిడదవోలు ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త) :తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలో గత ప్రభుత్వ హయాములో నిర్మించిన టిట్కో గృహాలను వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జనసేన నిడదవోలు పట్టణ అధ్యక్షులు రంగా రమేష్ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా మౌన దీక్ష నిర్వహించారు. ఈ దీక్షా శిబిరాన్ని పలు రాజకీయ పార్టీలు లబ్ధిదారులు సందర్శించి తమ సంఘీభావం తెలిపారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జువ్వాల రాంబాబు తమ సంఘీభావం తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వాలు నిర్మించింది అనే సాకుతో లబ్ధిదారులకు గృహాలను మంజూరు చేయకుండా కాలయాపన చేస్తూ ఉండడంతో గృహాలు శిథిలావస్థకు చేరాయని అన్నారు. లబ్ధిదారులు లక్షలాది రూపాయలు వడ్డీలకు తెచ్చి గృహాలకు చెల్లించారని నేడు వడ్డీలు కట్టలేని స్థితిలో ఉన్నారని అన్నారు.టిడిపి పట్టణ కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. జనసేన మండలాధ్యక్షుడు పోలిరెడ్డి వెంకటరత్నం దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ దీక్షా శిబిరంలో పలువురు లబ్ధిదారులు పాల్గొని తమ బాధలను వెళ్ళబోసుకున్నారు. ప్రభుత్వం వెంటనే లబ్ధిదారులకు గృహాలను కేటాయించి అందజేయాలని వారు డిమాండ్ చేశారు.

## మానసిక దివ్యాంగులను ప్రతి ఒక్కరూ ఆదరించాలి



నిడదవోలు ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త) : మానసిక దివ్యాంగులను ప్రతి ఒక్కరూ ఆదరించాలని బ్యాడ్మింటన్ జాతీయస్థాయి క్రీడాకారుడు స్టార్ ఆఫ్ ఇండియా అవార్డు గ్రహీత బండి రామ్ గోపాల్ (రాంబాబు) అన్నారు. రోటరీ క్లబ్ నిడదవోలు అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు ఆధ్వర్యంలో నిడదవోలు మండలం శంకరాపురంలోని మానసిక దివ్యాంగుల హృదయాలయానికి అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక దివ్యాంగుల హృదయాలయానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ ఎక్స్టెన్షన్ చైర్ గోపిరెడ్డి శ్రీనివాస్, గుంటుపల్లి శివకుమార్, కాళ్ళ రాంబాబు, పొన్న సుబ్రహ్మణ్యం, గొల్లబత్తుల రామారావు, పోలదాసు శ్రీనివాసరావు, కొత్తపల్లి నాగేశ్వరరావు, పలువురు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## కష్టజీవుల జీవితాన్ని కళలు

### - ద్వారా రంగరించిన గరికపాటి:ఎం.సీతారాం ప్రసాద్



భీమవరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : కళ కళ కోసం కాదనికళ ప్రజల కోసం అని నమ్మిన గరికపాటి రాజారావు స్వాతంత్రములోనే కళారూపాలు ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేయడంలో ప్రముఖ పాత్ర వహించిన వ్యక్తి రాజారావు అని ఆయన జీవితం ఎంతో ధన్యమైనదని ఎం. సీతారాం ప్రసాద్ అన్నారు. ఈరోజు భీమవరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పశ్చిమగోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గరికపాటి జయంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వైద్యుడిగా ప్రజా కళాకారుడుగా ప్రజల కోసం తాను ఎన్నుకున్న దారిని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. మాభూమి కోలాటం చెక్కభజన బుర్రకథ పగటి వేషాలు హరికథలు జానపద కళారూపాలతో ఎక్కడికక్కడ ప్రజా ఇతివృత్తాలను కళారూపాలుగా మలుచుకొని వర్గ రహిత చైతన్యానికి పునాది వేసినటువంటి వ్యక్తి గరికపాటి రాజారావు అన్నారు. కుల ,మత ,లింగ ,భాషా ప్రాంత వైశమ్యలకు తావు లేకుండా గరికపాటి రాజారావు ఒక సైనికుడిగా పని చేశారని ఆ మహనీయుని బాట మనందరికీ ఆదర్శం కావాలన్నారు. కళా రంజని వ్యవస్థాపక అధ్యక్షులు దాశరధి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులు అన్న గురజాడ సందేశాన్ని ప్రజల మధ్యకు తీసుకెళ్లి సాంస్కృతిక వారసత్వంలో ఒక కళాతపస్విగా పనిచేసిన గరికపాటి నీ కళాకారులందరూ ఎంతో ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. ప్రజా వైద్యుడిగా ప్రజల పట్ల ఆయన చేసిన అంకిత సేవలు ఎంతో ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులు తిరుమాని కామేశ్వరరావు, నాగిడి శాంతమూర్తి, న్యాయవాది ఎం. శ్రీనివాసరావు, కాటి వెంకటరత్నం పాల్గొన్నారు. ముందుగా తిరుమని కామేశ్వరరావు విప్లవ గేయాలు ఆలపించారు.

## మావుళ్ళమ్మ అమ్మవారికి సారే అందజేత

### - సంప్రదాయ బద్ధంగా సారే తీసుకుని వచ్చిన విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తలమండలిసభ్యులు, ఆలయ సిబ్బంది అర్చకులు



భీమవరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : భీమవరం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారికి విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ చెన్నా జనార్ధనరావు, %ని% వెంకటరాజు మరియు ఆలయ సిబ్బంది అర్చకులు సారే అందించారు. సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి సంప్రదాయ బద్ధంగా అమ్మవారికి సారే అందించారు. ధర్మ ప్రచార పరిషత్ కార్యక్రమంలో భాగంగా ఊరేగింపు ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజీ ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి అమ్మవారికి సారేని అందించారు. అనంతరం విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థాన సభ్యులను ఆలయ మర్యాదలతో సత్కరించారు. కార్యక్రమంలో మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ మానేపల్లి నాగన్న బాబు, పాలకవర్గ సభ్యులు రామాయణం సత్యనారాయణ, ముత్యాల రామారావు,భాగ్యలక్ష్మి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## అలరించిన తపన చౌదరి జబర్దస్త్

జీలుగుమిల్లి-ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి గారపాటి సీతారామాంజనేయ చౌదరి (తపనా చౌదరి) విజయం కోరుతూ చేపట్టిన జబర్దస్త్ వినోద కార్యక్రమం ప్రజలకు చక్కని వినోదాన్ని పంచింది. మండలంలోని దర్భ గూడెం, జీలుగుమిల్లి, ములగలంపల్లిలో అహ్లాద వాతావరణంలో జబర్దస్త్ టీం భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన వికసిత భారత్, తపన చౌదరి చేస్తున్న సేవా కార్యక్రమాలు, ఆయన జీవితం, ఆయన విజయాలు పై ప్రశ్నలు వేసి ప్రేక్షకుల నుండి సమాధానాలు కాబట్టి బహుమతులు అందజేసి ప్రజల్లో తపన చౌదరి పేరు మ్రోగేలా ప్రచారం కల్పించారు. షో ముగిసేంత వరకు అదిరే అభి, సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్, అప్పారావు, వినోదిని, ఇమ్మానుయేల్, బాబీ హాస్యంతో కూడిన వినోదం అందించారు. గాయకులు లాస్య ప్రియ అరుణ్ కౌండిన్యలు ఆలపించిన గీతాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, ఎస్టి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొడియం శ్రీనివాసరావు, బిజెపి పోలవరం నియోజకవర్గం కన్వీనర్ రామకృష్ణ, బిజెపి జిల్లా కార్యదర్శి చాత్రాతి ప్రసాద్, ఎస్టీ మోర్చా నాయకురాలు కాంచనమాల, కొండపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## జనసేన ఝాండా స్తుపాలు ప్రారంభం



భీమవరం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : భీమవరం పట్టణంలోని 18,19 వార్డులలో నాయకులు మాగాపు ప్రసాద్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనసేన జండా స్థూపాలను ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు, భీమవరం నియోజకవర్గం ఇంఛార్జి గోవిందరావు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా స్తూపాలను ప్రారంభించారు. రాష్ట్ర పి ఏ సి సభ్యులు కనకరాజు సూరి,ఉంగుటూరు నియోజకవర్గం ఇంచార్జ్ ధర్మరాజు,పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డు అధ్యక్షులు భాష, పోతుల శ్యామ్ లు, ఎర్రంశెట్టి రాజేష్ , కూచంపూడి వాసు , సిరిగినీడి హేమంత్ ,కాజా మొహిద్దీన్,ఎస్ కె భాషా,ఎం డి అలీషా,ఎస్ . కె.రఫీ, ఆకుల మావుళ్లు,సంకు మవుళ్లు,సుంకర నరేష్ జన సైనికులు వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గణపవరం తహశీల్దార్ గా రాంబాబు



గణపవరం ప్రభాతవార్త ఫిబ్రవరి 5: గణపవరం తహసిల్దార్ వై రాంబాబు సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మమ్మిడివరం నుండి గణపవరం కు ఎన్నికల బదిలీల్లో భాగంగా వచ్చారు. ఆయనకు గణపవరం తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

## పరామర్శ



పెనుమంట్ర, ఫిబ్రవరి-05, ప్రభాతవార్త: మండలంలోని భట్ల మగుటూరు గ్రామానికి చెందిన 10-టీవీ విలేకరి సుకుమార్ కుటుంబాన్ని ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు సోమవారం పరామర్శించారు. ఇటీవల సుకుమార్ తండ్రి దిద్దే శ్యాంబాబు ఆకస్మిక మరణించారు. ఈ సందర్భంగా శ్రీ రంగనాథ రాజు మాట్లాడుతూ శ్యాం బాబు కుటుంబానికి అన్ని విధాల తన సహకారం ఉంటుదని తెలిపారు. ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు వెంట ఎంపీపీ కర్రీ వెంకటనారాయణ రెడ్డి (వాసు రెడ్డి), పెనుమంట్ర గ్రామపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ భూపతి రాజు శ్రీనివాసరాజు తదితరులు ఉన్నారు.

## రైతులు 10వ తేదీ లోపు పంటలు నమోదు చేయించుకోవాలి

గణపవరం ప్రభాతవార్త ఫిబ్రవరి 5: గణపవరం మండలంలో రబీ పంట 2023-24 సీజన్ కి సంబంధించి ఇప్పటివరకు 11,694 ఎకరాలు గాను10, 823.68 ఎకరాలకు 6017 మంది రైతులు పేరు మీద పంటల నమోదు చేయించుకోవడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి యర్రం శెట్టి వెంకట సత్యనారాయణ ప్రసాద్ సోమవారం తెలిపారు. ప్రతి ఒక్క రైతు కూడా ఫిబ్రవరి 10వ తేదీ లోపు రైతులు రైతు భరోసా కేంద్రాలు వద్ద సంప్రదించి పంట నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు. రైతులు ఈ కెవైసీ చేయించుకోవాలి, దీనివలన ప్రభుత్వం మద్దతు ధరకే అమ్ముకోవడానికి, ప్రభుత్వ పథకాలు అందుతాయని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించాలని కోరారు.

## పశ్చిమగోదావరి జిల్లా గ్రామ పంచాయతీ అధికారిగా ఆర్. విక్టర్.



భీమవరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :సోమవారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టరు పి.ప్రశాంతిని డిపిఓ ఆర్ విక్టర్ మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు. వీరు కాకినాడ డిపిఓగా పనిచేస్తూ బదిలీపై పశ్చిమ గోదావరి డిపిఓగా విధులలో జాయిన్ అయ్యారు. ఇప్పటివరకు పని చేసిన జివికె మల్లిఖార్జున రావు బదిలీపై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు డ్వామా ఏపిడిగా బదిలీపై వెళ్లారు.

## హరికథ సప్తహనికి పూర్తి సహకారం .. జంధ్యాల కృష్ణకుమారి

### భీమవరంలో ఏప్రియల్ నెలలో హరికథ సప్తహం



భీమవరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : ప్రాచీన కళగా పురాణకాలం నుంచి హరికథకు ఒక గుర్తింపు ఉందని, ఆ రోజుల్లో హరికథకు ఉళ్ళ నుంచి కాలి నడకన వచ్చి తిలకించి ఆనందించే వారని, అటువంటి హరికథకు ఆదరణ తగ్గుతున్న తరుణంలో భీమవరంలో చెరుకువాడ సోదరులు హరికథ సప్తహం నిర్వహించడం గొప్ప విశేషమని టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు ప్రముఖ భగవతారిణి జంధ్యాల కృష్ణకుమారి అన్నారు. భీమవరం వచ్చిన సందర్భంగా సప్తహ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి వారిని కలిసి సత్కరించి భీమవరంలో నిర్వహించనున్న హరికథ సప్తహం గురించి వివరించారు. ఏప్రియల్ నెలల్లో 7 రోజులపాటు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని, దీనికి మీ సహకారం అందించాలని వారు కోరారు. దీనిపై ఆమె స్పందిస్తూ హరికథ ఆద్యుడు పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు వేలాది మందికి విద్యను ఉచితంగా అందించారని, అటువంటి హరికథను 7 రోజులపాటు నిర్వహిస్తున్నందుకు నా పూర్తి సహకారం అందిస్తానని అన్నారు. హరికథ సప్తహ ప్రోత్సాహకులు గొనెళ్ళ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత ఏడాది హరికథ సప్తహం అద్వితీయంగా జరిగాయని, ఈ ఏడాది కూడా రూ 20 వేలు అందిస్తున్నానని తెలిపారు. అనంతరం కృష్ణకుమారిని సత్కరించారు.

## సుస్థిర పాలనకు ఓటు ఒక్కటే మార్గం

### - నైతిక విలువలతో ఓటు హక్కును వినియోగించుకోండి.. ఎస్పీ అజిత




భీమవరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : సుస్థిర పాలనకు ఓటు ఒక్కటే మార్గమని, నైతిక విలువలతో ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ అజిత వేజేండ్ల అన్నారు. భీమవరం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో శ్రీవిజ్ఞానవేదిక, రెవెన్యూ శాఖ అధ్వర్యంలో ఓటు హక్కు అవశ్యకత విలువ అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీ అజిత మాట్లాడుతూ సుస్థిర పాలనకు నీతివంతమైన ఓటు మార్గదర్శకమని, రాజ్యాంగ బద్ధంగా సంక్రమించిన ఓటును సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్య పరిరక్షణ పడుతుందని అన్నారు. ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఓటును ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా వేసుకోవాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఓటర్ ప్రతిజ్ఞ నిర్వహించి గత నెల రోజులుగా అన్ని చోట్ల అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నామని, ఓటుకు సంపూర్ణ అవగాహన అవసరమని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ జోన్ చైర్మన్ నందమూరి రాజేష్, ఏఎస్పీ భీమరావు, సిఐ అడబాల శ్రీనివాస్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిట్ లో మౌలిక సదుపాయాలు వేగవంతానికి చర్యలు :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : తాడేపల్లిగూడెం నిట్ యూనివర్సిటీ మౌలిక సదుపాయాల పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. సోమవారం వెలగపూడి సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని షెడ్యూల్-13 కింద ఏర్పాటుచేసిన విద్యాసంస్థలు, మౌలిక సదుపాయాలు, ప్రాజెక్టులుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడేపల్లిగూడెం నిట్ యూనివర్సిటీ పనులపై జిల్లా కలెక్టర్ ను ఆరాతీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నిట్ కళాశాల సంభందించి అప్రోచ్ రహదారులు పనులు టెక్నికల్ సమస్యలు పూర్తిచేసుకుని టెండర్లు దశలో ఉందని ఈ నెలఖరిలోపు పనులు ప్రారంభానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అలాగే మేజర్ డ్రైనేజ్ కు సంబంధించి 3.85 కోట్లు రూపాయలు అంచనాలను రూపొందించగా 2.50 కోట్లు రూపాయలు మున్సిపాలిటీ జనరల్ ఫండ్స్ నుండి కేటాయించడం జరుగుతుందని, మిగిలిన 1.35 కోట్లు ఎన్ఐటి ఖర్చు చేస్తుందని, త్వరలోనే టెండర్లు పిలవనున్నామని తెలిపారు. వాటర్ ప్లాంట్ పనులు జరుగుచున్నాయని ఏప్రిల్ 30వ తేదీన ప్రారంభోత్సవానికి సిద్ధం చేసేలా సంబంధిత అధికారుల ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం ఆర్డీవో కె.చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ ఏ.శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాతోనే అభివృద్ధి సాధ్యం: గుడాల



పాలకొల్లు (పోడూరు) ఫిబ్రవరి 05,ప్రభాతవార్త: వైకాపాతోనే అభివృద్ధి సాధ్యం అని వైకాపా పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు అన్నారు. సోమవారం పాలకొల్లు వైకాపా కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం గుడాల శ్రీహరి గోపాలరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గుడాల మాట్లాడుతూ పాలకొల్లు పట్టణం లో వైస్సార్ ఆసరా నాలుగు విడతలు ఎస్ సి, ఎస్టీ, బిసి మైనార్టీలకు సున్నా వడ్డీ మూడు విడతలు జగనన్న చేయూత 2,117 మంది మూడు విడతలు కాపు నేస్తం, మూడు విడతలు అమ్మఒడి, మూడు విడతలు పేదలందరికీ టిడ్కో హౌసెస్ 6114 మంది లబ్ధిదారులకు 2500 మంది కి ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు.

# చర్మం, జుట్టు మృదువుగా..



**కొంచెం కాఫీ తాగితే ఎంత హాయిగా ఉంటుందో.. కాఫీ ప్రియులు తరచుగా చెప్పే మాట ఇది. మూడ్‌ని ఉల్లాసంగా మార్చే కాఫీ సౌందర్య పోషణలోనూ ఉపకరిస్తుందంటున్నారు నిపుణులు. కాఫీ పొడి/గింజల వల్లఎన్నో సౌందర్యపరమైన ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు.**

**స్క్రబ్‌గా...** కాఫీపొడి చర్మానికి మంచి స్క్రబ్‌గా పని చేస్తుంది. ఇది చర్మంపై ఉన్న మృతకణాలను సులభంగా తొలగిస్తుంది. ఫలితంగా నిగనిగలాడే మేని మెరుపు సొంతమవుతుంది. ఇందుకోసం స్నానం చేసే సమయంలో కాఫీఫొడిని నేరుగా చర్మంపై రుద్దుకుంటే సరిపోతుంది. స్క్రబింగ్ కోసంకాఫీ గింజలను సైతం వాడచ్చు.

**ముడతలు పడకుండా....**
చర్మం ముడతలు పడకుండా యాంటీ ఏజింగ్ క్రీంలను ఉపయోగించడం సహజం. ఈక్రమంలో కాఫీ మంచి యాంటీ ఏజింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది. దీనికోసం రెండు కప్పుల కాఫీ గింజలకు ఒక కప్పు నీటిని, కొన్ని చుక్కలు టీట్రీ నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని బ్లెండర్‌తో బాగాకలిపి, బ్రష్‌తో ముఖానికి రాసుకోవాలి. కాసేపటి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మిశ్రమం చర్మాన్ని బిగుతుగా మార్చడంతో పాటు చర్మం మీద పేరుకున్న మృతకణాలను కూడా తొలగిస్తుంది.

**కళ్ల విషయంలో...** నిద్ర తక్కువ కావడం, ఒత్తిడికి లోనవడం వల్ల కళ్ల కింద నల్లటి వలయాలు వస్తూ ఉంటాయి. వాటి కోసం సహజమైన ఉత్పత్తులతో పాటు మార్కెట్లో దొరికే వాటిని కూడా వాడుతూ ఉంటాం. ఈ క్రమంలో ఒకసారి కాఫీపొడిని కూడా ప్రయత్నించి చూడచ్చంటున్నారు నిపుణులు. కాఫీలో ఉన్న ఔషధ గుణాలు ఒత్తిడిని తగ్గించడంతో పాటు, నిద్ర లేకపోవడం వల్ల అలసటకు గురైన కళ్లను తిరిగి సాధారణ స్థితిని తీసుకొస్తాయి. అలాగే కళ్ల కింద వచ్చే నల్లటి వలయాలను తగ్గించుకోవడానికి మనం ఉపయోగించే క్రీంలో మెత్తగా ఉండే కాఫీపొడి కొద్ది మొత్తంలో కలిపి రాసుకోవాలి. అయితే ఎప్పుడూ కాఫీ పొడిని నేరుగా మాత్రం కళ్ల కింద రాసుకోకూడదు.

**కురుల ఆరోగ్యాన్ని పెంచేలా...**
జుట్టును సంరక్షించుకోవడానికి మనం అనేక రకాల ఉత్పత్తులను ఉపయోగిస్తుంటాం. మరి కాఫీ వల్ల జుట్టుకి కలిగే ప్రయోజనమేంటి



అనుకుంటున్నారా? ఇది మంచి కండిషనర్‌గా పనిచేసి జుట్టును మృదువుగా అయ్యేలా చేస్తుంది. దీని కోసం కాఫీపొడిని నీటిలో వేసి బాగా మరిగించాలి. తర్వాత దీనిని ఒక గిన్నెలోకి వడపోయాలి. ఈ నీటిని జుట్టుకు అప్లై చేసి ఇరవై నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోవాలి. కాఫీపొడి జుట్టుకు కలరింగ్ ఏజెంట్‌లా కూడా పనిచేస్తుంది. ▫

# 'రికార్డు'ల మహిళా మంత్రి ..

**ఆదాయ, వ్యయాల్ని లెక్కకడుతూ ఇంటికి ఒక ఆర్థిక ప్రణాళిక ఎలా రూపొందించుకుంటామో.. దేశ ఆర్థిక ప్రగతిలో బడ్జెట్ పాత్ర అంతే కీలకం! కోట్లాది మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశించే ఈ కేంద్ర పద్దును ఆరోసారి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనతను అందు కున్నారు. ఇదనే కాదు.. గత ఐదేళ్లగా బడ్జెట్ ప్రవేశపెడుతూ వస్తోన్న నిర్మలమ్మ.. పద్దు విషయంలో పలు కొత్త సంప్రదాయాలకు తెరతీశారు. మరికొన్ని రికార్డులూ తన పేరిట లిఖించుకున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. తాజాగా నిర్మలమ్మ మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆమె సాధించిన పలు రికార్డుల్ని నెమరు వేసుకుందాం..**

**డిజిటల్ బడ్జెట్,..** బ్రిటిష్ కాలం నుంచి ప్రవేశపెడుతూ వస్తోన్న కేంద్ర బడ్జెట్ ప్రతుల్ని.. 2018 దాకా లెదర్ సూట్‌కేస్‌లోనే పార్లమెంట్‌కు తీసుకొచ్చేవారు. కానీ 2019 నుంచి నిర్మలమ్మ ఈ సంప్రదాయానికి చెక్ పెట్టారు. ఆర్థిక మంత్రిగా ఆ ఏడాది తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆమె.. వాటి తాలూకు ప్రతుల్ని బాహీ ఖాతా'గా పిలిచే ఎరుపు రంగు క్లాత్ బ్యాగ్‌లో తీసుకొచ్చారు. దీనిపై జాతీయ చిహ్నం కూడా అమర్చారు. తద్వారా భారతీయ సంప్రదాయానికి తెరతీద్దాం. పైగా బాహీ ఖాతా ద్వారా బడ్జెట్ ప్రతుల్ని మోసుకురావడం కూడా చాలా సులువు.' అంటూ రెండేళ్ల పాటు ఇదే సంప్రదాయాన్ని కొనసాగించిన నిర్మలమ్మ.. 2021లో డిజిటల్ బడ్జెట్ అనే కొత్త విధానాన్ని తీసుకొచ్చారు. అటు కరోనాను, ఇటు పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని.. ఈ మార్పు చేశారామె. ఇందులో భాగంగానే ఓ యాప్‌ను కూడా లాంచ్ చేశారు. బడ్జెట్‌కు సంబంధించిన ప్రతి అంశాన్నీ సరళంగా, అందరికీ అర్థమయ్యేలా దీన్ని రూపొందించారు. ఆ ఏడాది నిర్వహించిన 'హల్వా వేడిక' (ఏటా బడ్జెట్‌కు ముందు రోజు నిర్వహించే వేడుక ఇది. ఇందులో భాగంగా ఆర్థిక మంత్రి చేతుల మీదుగా బడ్జెట్. ఇందులో భాగంగా ఆర్థిక మంత్రి చేతుల మీదుగా బడ్జెట్ రూపకల్పనలో పాలుపంచుకున్న వారందరికీ హల్వాను పంచిపెడతారు)లో భాగంగా ఈ యాప్‌ను విడుదల చేశారు. ఇక ఈసారి 'దహీ-చీనీ (పెరుగు-చక్కెర) మిశ్రమంతో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నిర్మలమ్మ నోరు తీపి చేసి శుభాకాంక్షలు తెలిపారు.

**అరుదుగా ఆరోసారి ..** 2019లో ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నిర్మలమ్మ.. పూర్తిస్థాయి ఆర్థిక మంత్రిగా పనిచేసిన తొలి మహిళలగా చరిత్రకెక్కారు. ఇక అదే ఏడాది కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆమె. ఈ ఘనత సాధించిన రెండో మహిళగా నిలిచారు. 1970-71లో ఇందిరాగాంధీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తొలి మహిళగా కీర్తి గడించారు. అయితే ఆ సమయంలో ఆమె తాత్కాలిక ఆర్థిక, మంత్రిగా ఉన్నారు. కానీ పూర్తిస్థాయి ఆర్థిక మంత్రిగా పనిచేసి, బడ్జెట్ ప్రవేశపెట్టిన తొలి మహిళగా ఘనత నిర్మలమ్మకే దక్కింది. ఇక ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న వేళ.. మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టారు నిర్మలమ్మ. దీంతో వరుసగా ఆరుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన తొలి మహిళా ఆర్థిక మంత్రిగా అరుదైన కీర్తిని సొంతం చేసుకున్నారామె. గతంలో 1959-64 మధ్య కాలంలో ప్రధానిగా పనిచేసిన మొరార్జీ దేశాయ్ తర్వాత వరుసగా అత్యధిక బడ్జెట్లు ప్రవేశపెట్టిన మంత్రిగా రికార్డులకెక్కారు నిర్మలమ్మ.



**సుదీర్ఘ ప్రసంగం....** ఎక్కువసార్లు పార్లమెంటులో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిడమే కాదు.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం



చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. ఈ క్రమంలోనే 2020-21లో 162 నిమిషాల పాటు ప్రసంగించారామె. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలి ఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. ఇక 2019-20 బడ్జెట్‌లో భాగంగా 137 నిమిషాల పాటు బడ్జెట్‌ను చదివి వినించారు. అంతకుముందు 2003-04 బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జస్వంత్ సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. ఇలా ఎక్కువ సమయం బడ్జెట్ ప్రసంగం చేయడమే కాదు. ఈ సారి కనిష్టంగా 57 నిమిషాల్లోనే బడ్జెట్ ప్రసంగాన్ని ముగించారు నిర్మలమ్మ. ఈ ఆరేళ్లలో ఆమె చేసిన బడ్జెట్ ప్రసంగాల్లో ఇదే చిన్నది. ఇక గతేడాది 86 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగం చేశారామె.

**మినీ బడ్జెట్ ఘనతా ఆమెదే ...**
సాధారణంగా బడ్జెట్‌ను ఏడాదికి ఒకసారే ప్రవేశపెడతారు. అయితే కరోనా కారణంగా 2021లో ఒకేసారి పెద్ద బడ్జెట్ కాకుండా. నాలుగైదు చిన్న బడ్జెట్‌లను విడతల వారీగా ప్రవేశపెట్టారు నిర్మలమ్మ. ఆ సమయంలో చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఆర్థిక ప్యాకేజీల రూపంలో మినీ బడ్జెట్‌లను రూపొందించారు. ఇలా మినీ బడ్జెట్‌లను తొలిసారి ప్రవేశపెట్టిన ఘనత కూడా నిర్మలమ్మ ఖాతాలోనే చేరడం విశేషం. ▫

# ఇవి తింటే ఆరోగ్యమే..



**ఇంటాబయటా ఎడతెగని పని ఒత్తిడితో సతమతమయ్యే మహిళలకు విశ్రాంతే కాదు, అవసరమైన పోషకాహారం కూడా కావాలి. ఐరన్, కాల్షియం, జింక్ మొదలైనవి శరీరానికి చాల అవసరం. మరి అవన్నీ లభించే ఆహారం ఏమిటో చూసేద్దామా?**

**అయోడిన్ :** దానిమ్మ, పెరుగు, స్ట్రాబెర్రీ, బంగాళదుంప వంటి వాటిలో అధికంగా ఉంటుంది. మాంసాహారం ద్వారా కూడా అయోడిన్ పొందొచ్చు. అలానే నీళ్లు ఎక్కువగా తీసుకోవాలి.

**బి విటమిన్లు :** వయసు పైబడేకొద్దీ మనలో రోగనిరోధక శక్తి తగ్గుతూ ఉంటుంది. నీరసం, నిస్సత్తువకు లోనవుతాం. బి విటమిన్లు అధికంగా ఉండే ఆకుకూరలు, కూరగాయలు, పాలు, చేపలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి.

**కాల్షియం:** వృద్ధాప్యంలో ఎముకలు బలహీన పడడం సాధారణమే. ఆ ఇబ్బందుల నుంచి తప్పించుకోవాలంటే పాలు, గుడ్లు పుష్కలంగా తీసుకోవాలి. సీ ఫుడ్, పప్పులు, తృణధాన్యాలు, రాగులు, గోధుమ, జొన్నల్లో విటమిన్ డి ఉంటుంది. ఎముకలకు బలాన్నినిచ్చే వీటికీ ప్రాధాన్యమివ్వాలి.



**ఐరన్ :** నెలసరి సమయంలో మనలో చాలామంది ఐరన్ లోపంతో బాధపడుతుంటారు. బలహీనంగానూ కనిపిస్తుంటారు. ఐరన్ పుష్కలంగా ఉండే బచ్చలికూర, గుమ్మడి గింజలు, దానిమ్మ, మాంసం తింటే ఈ సమస్యలకు చెక్ పెట్టొచ్చు. ▫

**చెలి చిట్కా**

మిక్సీలో మినపప్పు గ్రైండ్ చేసేటప్పుడు ఫ్రిజ్‌లోని నీరు కొద్దిగా పోయండి పిండి బాగా పొంగుతుంది. ▫

# దారికి తెచ్చుకోవాలంటే..

**ఇలా ఉండొద్దు.. ఫలానాది చేయొద్దు అని పిల్లలకి ఎన్ని చెబుతాం. వాళ్లేమో మనం చెప్పింది తప్ప అన్నీ చేస్తుంటారు. కొన్నిసార్లు వద్దన్నవి చేసి కోపం కూడా తెప్పిస్తుంటారు.** ఇలాంటప్పుడు వారినెలా దారికి తెచ్చుకోవాలంటే...

రోజూ వాళ్లతో కనీసం అరగంటైనా ఆడండి. ఆ సమయంలో టివి, ఫోన్, పనులు అన్నీ పక్కన పెట్టేయాలి. ఎంత తెలివిగలవారైనా.. వయసు పెరగుతోన్నా మనతోడు, సమయమే పిల్లలు కోరుకునేది. ఆ అసంతృప్తిని మాటల్లోనే చెప్పలేక తెలియకుండానే ఒక్కోసారి పెంకి పనులు చేస్తుంటారు. ఈ అభద్రతను తగ్గించడానికి ఆటలెంతో మేలుచేస్తాయి. చిన్న పొరపాటు చేసినా మనకేమో కోపం ముంచుకొచ్చేస్తుంది. ఒకటి చేయమంటే ఇంకోటి చేసినా విసుక్కుంటాం. మన అసంతృప్తిని బయట పెడుతున్నాం అనుకుంటాంకానీ..ఆ చిన్న మనసుల్ని గాయం చేస్తున్నామని మర్చిపోతాం. వీటన్నింటినీ అదుపు చేసుకుని ప్రవర్తించండి. స్వరం పెంచడం లాంటివీ చేయొద్దు



షర్ట్ వేసుకోమంటాం.. కాలర్ సరిచేసుకో.. గుండీలు సరిగా పెట్టు అని ఒకదాని తర్వాత ఒకటి చెబుతూనే ఉంటాం. వాళ్లేదైనా చెప్పినా మధ్యలో తుంచేసి మాట్లాడే సందర్భాలూ ఎక్కువ కదూ ! ఇది వద్దు.. అది వద్దూ అని పదే పదే చెబితే వాళ్లకీ విసుగే. మరీ అవసరమైతే తప్ప ఆ తీరును పక్కన పెట్టేయండి కొన్ని నిర్ణయాలను వాళ్లకే వదిలేయండి. ఏదైనా చెబుతున్నా పూర్తిగా వినడం అలవాటు చేసుకోండి.

**నీకేం రాదు..** ఏదీ సరిగా చేయవు.. వాళ్లని చూసినేర్చుకో.. అనే మాటలతో కోప్పడుతున్నాం అనుకుంటాం కానీ ఇవి వారిపై నెగెటివ్ ప్రభావం చూపుతాయి. వీలైనంత వరకూ వీటికి మీ సంభాషణల్లో చోటివ్వొద్దు. బదులుగా వాళ్లలోని సానుకూల అంశాలను నొక్కి చెప్పండి. పిల్లలండీ..మనం అరిచామనో, పదే పదే చెప్పామనో చేయరు. చూసి నేర్చుకుంటారు. ఈ నియమాలనుగుర్తుంచుకుని పాటించండి. మనలో మార్పు, వారిలోనూ సానుకూలత సాధ్యమవుతుంది. ▫

# సోషల్ మీడియాతో సంపాదన..

**సోషల్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ మాత్రమే కాదు.. సంపాదన మార్గం కూడా! అందుకే చాలామంది అమ్మాయిలు ఇన్‌ఫ్లుయెన్సర్లుగా మారుతున్నారు.**



వ్యాపకంగా ప్రయత్నిసేనపర్లేదు కానీ.. ఆరోగ్యాన్నే పణంగా పెట్టట్లేదు కదా?

**మెలకువ రావడం ఆలస్యం..** చేయి ఫోన్ వైపు వెళ్తోందా? సమయం చూడటానికో, అలారం ఆపేయడానికో అయితే పర్లేదు. సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుకు ఎన్ని లైకులొచ్చాయి. ఎంతమంది చూశారంటూ కంగారుగా వెతికేస్తున్నారా? స్నేహితులదో, బంధువులదో ఒక ఫొటో లేదా వీడియో కళ్ల ముందు ప్రత్యక్షమవుతుంది. వాళ్ల ఆనందం మరింత బాధ పెంచేస్తున్నా.. నాకన్నా వాళ్లకే ఎందుకు గుర్తింపు వస్తోందంటూ అసహనం పెరిగిపోతోన్నా.. ఫోన్, ఇంటర్‌నెట్‌లు మీపై పెత్తనం చెలాయిస్తున్నాయనే అర్థం.

**ఎంత సమయం ? ...** సోషల్ మీడియా ఒక తరహా వినోదమే. అది అంతవరకే పరిమితమవ్వాలి. ఇంతకీ రోజులో దానికి ఎంతసేపు కేటాయిస్తున్నారు? గంట, రెండు గంటలు? అంతకు మించుతున్నా.. దానిలో వచ్చే కామెంట్లూ, లైకులూ మీ భావోద్వేగాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నా.. మీరు సమస్యల్లో ఉన్నట్లే. ఎంటర్‌టైన్‌మెంట్ పరిధి దాటి జీవితంలో ఎక్కువ భాగం ఆక్రమిస్తోందంటే ఫోన్‌కి విరామం ప్రకటించాలనే అర్థం. ▫

# నెబ్యులైజర్ వాడడం ..

సాధారణంగా చిన్న వయసులో పిల్లలు ఆడుకోవడానికి వివిధ రకాల ఆట వస్తువులను తాకుతుంటారు. వీటి నుంచి సోకే క్రిముల కారణంగా జలుబు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే వాతావరణంలో వచ్చే మార్పులు, కొత్తగా ఏదైనా ఆహార పదార్థాన్ని అలవాటు చేసినప్పుడు కూడా జలుబు చేయడం సహజం. జలుబు ఉన్నా కానీ సాధారణంగా ఆడుకుంటారు. ఎదుగుదలలో ఎలాంటి సమస్యా లేదు అంటే అది అలర్జీ వల్ల వచ్చిన జలుబుగా భావించాలి. ఇతర ఇన్ఫెక్షన్ల వల్ల జలుబు వచ్చినప్పుడు జ్వరం రావడం, సరిగా నిద్రపోకపోవడం.. వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. మొదటి రకం జలుబుకి అలర్జీకి సంబంధించిన మందులు వాడితే సరిపోతుంది. ఏదైనా ఇన్ఫెక్షన్ వల్ల జలుబు వచ్చినప్పుడు ఊపిరితిత్తులో తెమడ చేరుతుంది. ఇలాంటప్పుడు శ్వాస తీసుకోవడానికి



పిల్లలు ఇబ్బంది పడుతుంటారు. దానివల్ల వాంతులు చేసుకోవడం, నిద్రపట్టకపోవడం, ఆయాసపడడం.. వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాగే ఎక్కువసేపు ఏడుస్తుంటారు కూడా .ఇలాంటప్పుడు ఈ రకం నెబ్యులైజర్ వాడాల్సి ఉంటుంది. కానీ కొంతమంది ముక్కు దిబ్బడ తగ్గుతుందని జలుబు నుంచి వేగంగా ఉపశమనం పొందచ్చని సొంతంగానే నెబ్యులైజర్ వాడుతుంటారు. కానీ అది సరికాదు. డాక్టర్ సలహా మేరకు మాత్రమే నెబ్యులైజర్‌ని ఉపయోగించాలి. ఒకవేళ బాబుకి తరచుగా అలర్జీ సమస్య ఉంటే అత్యవసర సమయంలో నెబ్యులైజర్ వాడచ్చు. అయితే ప్రతిసారీ జలుబుకి నెబ్యులైజర్ ప్రత్యామ్నాయ చికిత్స కాదన్న విషయం మాత్రం గుర్తుపెట్టుకోండి. ▫

# ఇష్టసిద్ధి కలగాలంటే..

**ఇష్టసిద్ధి కలగాలంటే... భీష్మపితామహుడు** అంపశయ్య మీద చివరి క్షణాల కోసం నిరీక్షిస్తున్నాడు. కృష్ణపరమాత్ముడు.. పాండు పుత్రులను పిలిచి సర్వమానవ శ్రేయస్సుకు మేలుచేసే స్తోత్రాన్ని భీష్ముడి నుంచి తెలుసుకోమన్నాడు. శ్రీకృష్ణుడు తన గురించి తాను చెప్పడం భావ్యంకాదని ఆయన ద్వారా ఉపదేశం పొందేలా చేశాడు. అలా ధర్మరాజు అడగ్గా.. భీష్ముడు సర్వజగానికీ మూలమైన శ్రీమన్నారాయణుడే కృష్ణపరమాత్మగా వెలిశాడు. ఆ పాద్మాలను సేవించడమే ముక్తిదాయకం. విష్ణుసహస్ర నామ స్తోత్రంలో విష్ణు వర్ణన, సహస్రనామాలు, ఫలశృతి-అంటూ మూడు భాగాలున్నాయి. దీన్ని భక్తితో, నమ్మకంతో పఠించినవారికి అభీష్టసిద్ధి కలుగుతుంది. భయం, రోగాలు, ఆపదల నుంచి బయటపడతారు' అంటూ వివరించాడు. విశ్వాసో ఫలదాయకం-అంటే నమ్మివారికి నమ్మినంత ఫలితం. పార్వతీ పరమేశ్వర సంవాదంలో విష్ణుసహస్రనామస్తోత్ర లఘు పారాయణ గురించి పార్వతి అడగ్గా-సర్వజనులూ సులభంగా పలికే **'శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే. సహస్ర నామ తత్తులనయం రామ నామ వరాననే'** శ్లోకం చదువుకోమన్నాడు పరమశివుడు. రామ నామాన్ని మూడుసార్లు పలికితే సహస్రనామాలకు సమానమైన ఫలితాన్ని పొందవచ్చునన్నాడు. విష్ణు సహస్రనామంలో 108 శ్లోకాలున్నాయి. 27 నక్షత్రాలతో 108 పాదాలు ఏర్పడతాయి. తమ నక్షత్రం, పాదాన్ని అనుసరించి ఆ శ్లోకాన్ని పఠిస్తే గ్రహపీడలు తొలగి సర్వ శుభాలూ కలుగుతాయి. ఇది శాంతి సౌఖ్యాలను ఇస్తుందనడానికి ఎన్నో నిదర్శనాలున్నాయి. కంచి పరమాచార్య చంద్రశేఖరేంద్ర సరస్వతీ తన వద్దకు ఆర్తితో వచ్చిన భక్తులకు శ్రీ విష్ణుసహస్రనామం పారాయణ చేయమనేవారు. గేయం గీతా నామ సహస్రం అన్నది భజగోవిందంలో ఆదిశంకరుల ఉపదేశం. అంటే నిత్య భగవద్గీత, విష్ణుసహస్రనామ పారాయణ చేయమని హితోపదేశం. ▫



ఆధ్యాత్మికం

# ఆ రోజుల్లో ఏకాగ్రత కుదరదు..

**కొందరిలో నెలసరి రోజులు ఏ మాత్రం ఇబ్బంది లేకుండా హాయిగా గడిచిపోతాయి!** మరికొందరిలో ఇందుకు పూర్తి భిన్నంగా ఉంటాయి. రోజంతా దిగులుగా అనిపిస్తుంది. ఏదో కోల్పోయినట్టుంటారు. ఏ పనిచేద్దామన్నా ఏకాగ్రత కుదరదు. కళ్లు తిరుగుతాయి. వికారంగా అనిపిస్తుంది. సరిగా ఊపిరి అందని భావన నీరసం.. నిస్సత్తువ.. ఇలాంటి వాళ్ల జాబితాలో ఉన్నారా? అయితే.. మీరు రెండు విషయాలు గమనించుకోవాలి. ఒకటి నెలసరి సమయంలో రక్తస్రావం అధికంగా అవుతుందా? రెండు.. మీ ఆహారంలో మామూలుగా కంటే ఎక్కువ రక్తస్రావం అవుతుంది. అది గమనించుకోకపోతే



అనీమియాకి దారి తీయొచ్చు. ఫలితంగా పైన చెప్పిన సమస్యలన్నీ దాడిచేస్తాయి. ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందాలంటే.. పీచు, కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. ఎంత మంచి ఆహారం చికిత్స తీసుకుంటున్నా కొందరు నెలసరి సమయంలో తీవ్రమైన భావోద్వేగానికి గురవుతుంటారు. ఇందుక్కారణం.. వాతావరణ పరిస్థితులు కూడా అంటున్నాయి. యూసీఎల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లినికల్ ట్రయల్స్ అండ్ మెథడాలజీ ఆధ్వర్యంలో జరిగిన అధ్యయనాలు, ముఖ్యంగా చలికాలంలో ఈ సమస్యలు తీవ్రంగా ఉంటాయట. అందుకే ఈ సమస్యని 'వింటర్ పీరియడ్ ఫటీగ్ సిండ్రోమ్' అనీ అంటారు. అయితే ఏ కాలంలోనైనా మంచినిద్ర. సరైన పోషకాహారంతో ఈ సమస్యల్ని అధిగమించొచ్చు అంటున్నారు నిపుణులు. ▫




# రెండోటెస్టులో టీమిండియా విక్టరీ

## 106 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఓటమి

**విశాఖపట్టణం:** తొలిటెస్టులో ఆతిథ్య భారత్‌ను 28 పరుగుల తేడాతో ఓడించిన ఇంగ్లండ్ రెండో మ్యాచ్‌లోభారత్‌ముందు తలొగ్గింది. 399 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగి 292 పరుగులకే ఆలౌట్ అయింది దీనితో భారత్ 106 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఫలితంగాసిరీస్‌లో తొలివిజయం నమోదుచేసింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు మ్యాచ్‌లు ముగిసేసరికి 1-1తో సమంగా నిలిచింది. ఈమ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియాను 255 పరుగులకే ఆలౌట్‌చేసిన ఇంగ్లండ్ 400 లోపు లక్ష్యం ఛేదించాల్సి వచినచంది. మూడో రోజు ఆటముగిసే సమయానికి 67/1తో నిలిచింది. చివరి రెండురోజుల్లో ఇంగ్లండ్ విజయానికి 332 పరుగులు అవసరం అవుతాయి. ఇప్పటి వరకూ భారత గడ్డపై ఏజట్టుకూడా టెస్టుల్లో 387 పరుగులకు మించి లక్ష్యం ఛేదించలేదు. అయితే బజ్‌బాల్ టీమ్‌గా ఉన్న ఇంగ్లీష్‌జట్టు తనదైన రోజున అనూహ్య ఫలితాన్ని రాబట్టారు. దీనితో 399 రుగుల లక్ష్యం నిలతిపినా భారత్ కచ్చితంగా గెలుస్తుందని చెప్పలేనిపరిస్థితి. ఇంగ్లండ్ కాకుండా వేరేజట్టు ఏదైనా మనదే విజయమని ధీమాగా చెప్పేవాళ్లు కానీ అక్కడ ఇంగ్లండ్ కావడంతో చెప్పలేనిపరిస్థితి ఉంది. ఇంగ్లండ్ కూడా పెద్దగా పోరాడకుండానే మ్యాచ్‌ను వదిలేసింది. కీలక సమయాల్లో వికెట్లు కోల్పోయి విజయానికి దూరమయింది. నైట్ వాచ్‌మెన్ రెహాన్ అహ్మద్ 23 ఔట్ కావడంతో నాలుగోరోజు భారత్‌కు తొలి వికెట్ దకినకంది. ఆ తర్వాత ఓలీపోప్ 23, జోరూట్ 16లు సైతం త్వరగానే ఔట్ అయానయరు. జానీ బెయిర్‌స్టో 26 కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. కానీ బెన్‌స్టోక్స్ ఉండటంతో ఆజట్టువిజయంపైఆశలు పెంచుకుంది. శ్రేయస్ అయ్యర్ విసిరిన అద్భుతమైన త్రోకుబెన్‌స్టోక్స్ రనౌట్ అయ్యాడు. దీనితో భారత విజయం ఖాయమైంది. చివరిలో బెన్‌ఫోక్స్ 36, టామ్ హార్ట్లీ36 నిలబడి టీమిండియా విజయం కొంతమేర జాప్యంచేసారు. చివరకు ఇంగ్లండ్ 292 పరుగులకు ఆలౌట్ అయింది. 106 పరుగుల తేడాతో గెలిచిన భారత్ సిరీస్‌ను 1-1తో సమం చేసింది. భారత బౌలర్లలో జస్‌ప్రీత్‌బుమ్రా మూడు,రవిచంద్రన్ అశ్విన్ మూడు వికెట్లు తీస్తే ముకేష్‌కుమార్ కుల్దీప్‌యాదవ్,అక్షర్‌పటేల్‌లు తలా ఒక వికెట్ తీసారు.జట్లుస్కోర్లపరంగాచూస్తే టీమిండియా తొలి ఇన్నింగ్స్ 396 ఆలౌట్, ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 253 ఆలౌట్ కాగా టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 255 ఆలౌట్, ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 292 పరుగులకు ఆలౌట్ అయింది. మూడో టెస్టు ఈనెల 15నుంచి రాజ్‌కోట్ వేదికగా జరుగుతుంది. 3,4,5 టెస్టులకోసం టీమిండియా తన జట్టునుప్రకటించాల్సి ఉంది.

## బుమ్రా మాకు ఛాంపియన్ ప్లేయర్: రోహిత్‌శర్మ

**విశాఖపట్టణం:** ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో భారత్ విజయం సాధించిన తర్వాత రోహిత్ మాట్లాడుతూ బుమ్రా మంచి ప్రదర్శన చేసాడని, ఆతడు మాకు ఛాంపియన్ ప్లేయర్ అని అన్నాడు. ఇలాంటి



మ్యాచ్‌ల్లో గెలిచినపుడు జట్టుమొత్తం ప్రదర్శననూ చూడాలి. మేంబ్యాటింగ్‌లో రాణించామని, మ్యాచ్‌గెలవడం అంత సులువేమీ కాదని, మా బౌలర్లు మెరుగుపడాలని కోరుకున్నట్లు తెలిపారు. వారు ఉత్తమంగా రాణించారని, పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉందని, చాలామందికి మంచి స్టార్ట్ లభించినా పెద్దస్కోర్లుగా మలచలేకపోయారు. వారంతా కుర్రాళ్లు నేర్చుకుంటారని భావిస్తున్నట్లు తెలిపాడు. వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ముఖ్యమన్నాడు. ఇలాంటి యువ ఆటగాళ్లతోకూడిన జట్టునుచూస్తే గర్వంగా ఉందని, వారుస్వేచ్ఛగా ఎలాంటి ఒత్తిడిలేకుండా ఆడాలని అన్నాడు. రెండేళ్లుగా ఇంగ్లండ్ మంచి క్రికెట్‌తో ఉందని, సులువైన సిరీస్‌కాదనికూడా తనకు తెలుసునని,మరో మూడు టెస్టులున్నందున వాటిపై ఫోకస్‌పెట్టామని రోహిత్ చెప్పాడు. ఈ మొత్తం మ్యాచ్‌లో మా జట్టులో ఆండర్సన్, భారత్‌జట్టులో బుమ్రాలు అద్భుతమైన బౌలర్లు అని ఇంగ్లండ్‌కెప్టెన్ బెన్‌స్టోక్స్ అన్నాడు. కాగా భారత్‌కు విశాఖ మైదానం అచ్చొచ్చింది. ఇప్పటివరకూ మూడు టెస్టులు జరిగితే అన్నింటా విజయాలునమోదుచేసింది. 2019లో దక్షిణాఫ్రికాపై 203 పరుగులతోను, 2016లో ఇదే ఇంగ్లండ్‌పై 246 పరుగులతేడాతో విజయాలు సాధించింది.



## మూడు టెస్టులకోసం చేర్పులు కూర్పులు!

**న్యూఢిల్లీ:** వైజాగ్ టెస్టులో టీమిండియా విజయం సాధించి సిరీస్‌సమంచేసుకున్న రోహిత్‌సేన మిగిలిన మూడు టెస్టులపై ఫోకస్ పెంచింది. ఈ మూడు మ్యాచ్‌లకు బిసిసిఐ టీమిండియా జట్టును ప్రకటించాల్సి ఉంది. ఓవైపు కీలకమైన స్టార్ ఆటగాళ్లకు గాయాల బెడద, మరోవైపు ఫామ్‌లేమినేపథ్యంలో జట్టు ఎంపిక కూర్పుపై ఆసక్తి నెలకొంది. వ్యక్తిగత కారణాలతోరెండుటెస్టులకు అందుబాటులోలేని బ్యాటర్ విరాట్‌కోహ్లీమిగిలిన మ్యాచ్‌లకు వస్తాడన్నది అనుమానంగానే ఉంది. కోహ్లీ తండ్రికాబోతున్నందున కుటుంబంతో ఎక్కువ సమయం గడపాలనే ఈనిర్ణయం తీసుకున్నట్లు ఆతడి సన్నిహితుడు ఏబీడివిలియర్స్ చెప్పారు. కెఎల్‌రాహుల్, జడేజా, షమీలు గాయాలవల్ల జట్టుకు దూరం అయ్యారు. గాయంతో షమీ తొలిరెండు టెస్టులకు రాలేదు. ఎప్పుడు వచ్చేదీ స్పష్టతలేదు. తొలిటెస్టు ఆడిన జడేజా, రాహుల్ సిరీస్ మొత్తానికీ దూరమయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.పనిభారం నిర్వహణలో భాగంగారెండోటెస్టుకు విశ్రాంతినిచ్చిన సిరాజ్‌ను ఈమూడు టెస్టులకు ఎంపికచేస్తారా అన్నది చూడాలి. ఇక శుభ్‌మన్‌గిల్‌రెండో టెస్టు రెండో ఇన్నింగ్‌లో అద్భుతంగా ఆడాడు. తనపై వచ్చే విమర్శలకు చెక్‌పెట్టాడు. మరోవైపు శ్రేయస్ నిరాశపరిచాడు. యువ ఆటగాళ్లమధ్యనే తీవ్రపోటీ ఉంది. అయ్యర్‌ను తర్వాత కొనసాగిస్తారా అన్నదిచూడాలి. రెండోటెస్టులో గిల్ గాయపడటం జట్టు మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. చూపుడు వేలుకు గాయం వల్ల ఆతడిస్థానంలో సర్ఫరాజ్‌ఖాన్ మైదానానికి వచ్చాడు. గాయంతీవ్రతపైనే ఆతడు ఆడేదీలేనిది తెలియాల్సి ఉంది. ఒక వేళ శ్రేయస్ అయ్యర్‌ణు పకనకనపెట్టాల్సి వస్తే జట్టులో సర్ఫరాజ్‌ను తీసుకునే అవకాశం ఉంది. అయితేప్రస్తుతం ఉన్న స్క్వాడ్‌లో అదనపు బ్యాటర్‌లేదు. స్పిన్ ఆల్‌రౌండర్ల విషయంలో ఇబ్బంది లేకపోయినా పేస్ విషయంలో జట్టు ఆందోళన చెందాల్సిన పరిస్థితి వచినచంది. తొలిటెస్టులో ఆకట్టుకోని సిరాజ్‌ను రెండో టెస్టులో పకనకనపెట్టారు. ఆతనిస్థానంలో వచ్చిన ముకేష్‌కుమార్ ధారాళంగా పరుగులిచ్చాడు. టెయిలెండర్ వికెట్‌తప్ప ఇంకేమీ రాలేదు. దీనితో బుమ్రాపైనే ఎక్కువ భారం పడుతోంది. అందువల్ల సిరాజ్ బదులు స్క్వాడ్‌లోకి వచ్చిన ఆవేశ్‌ఖాన్ కొనసాగుతాడా లేక పూర్తిగా కొత్తపేసర్లను తెస్తారా అన్నదిచూడాలి.

## టెస్ట్ ఛాంపియన్‌షిప్ పట్టికలో రెండోస్థానంలో భారత్

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ పాయింట్లపట్టికలో టీమిండియా రెండోస్థానానికి చేరింది. విశాఖలో ఇంగ్లండ్‌తోజరిగిన రెండో టెస్టులో ఘనవిజయం తర్వాత భారత్‌స్థానం మెరుగైంది. ఈవిజయంతో రోహిత్‌సేన డబ్ల్యుటిసిలో 52.77 పాయింట్లశాతంతో దక్షిణాఫ్రికా,న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌ను దాటేయడం విశేషం. ఈ మూడు జట్ల విన్నింగ్ పర్సంటేజ్ 50శాతంగా ఉంది. ఇంగ్లండ్‌తో రెండో టెస్టుకుముందు ఐదోస్థానంలో టీమిండియా ఉంటే ఇపుడు ఆస్ట్రేలియా తర్వాత రెండోస్థానంలో కొనసాగుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా డబ్ల్యుటిసి పాయింట్లలో విన్నింగ్ పర్సంటేజ్ 55శాతంగా ఉంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25లో ఆసీస్ ఇప్పటివరకూ పది మ్యాచ్‌లు ఆడగా ఆరుగెలిచి మూడు ఓడిపోయింది. మరొకిటి డ్రాగా ముగిస్తే 66 పాయింట్లతో 55శాతంతో మొదటిస్థానంలోనిలిచింది. రెండోస్థానంలోఉన్న టీమిండియా ఆరుమ్యాచ్‌ల్లో గెలిచి రెండు ఓడిపోయింది ఒకటి డ్రాగా ముగియగా మొత్తం 38 పాయింట్లు 52.77 శాతం విజయంతో రెండోస్థానంలో ఉంది. బంగ్లాదేశ్, న్యూజిలాండ్, దక్షిణానరఫికా అన్నీ కూడా రెండు మ్యాచ్‌లు చొప్పున ఆడి ఒకటి గెలిచి మరోటి ఓడిపోయాయి. 12 పాయింట్లు 50నశాతంతో వరుసగా 3,4,5 స్థానాల్లో నిలిచాయి. ఇక ఏడు మ్యాచ్‌లకు గాను మూడు గెలిచి మూడుఓడిపోయి ఒకటి డ్రాచేసుకున్న ఇంగ్లండ్ టీమ్ 21 పాయింట్లతో 25శాతంతో ఎనిమిదోస్థానంలో ఉండటం గమనార్హం. పాకిస్థాన్ ఆరు, వెస్టిండీస్ ఏడుస్థానాల్లో ఉండగా శ్రీలంక తొమ్మిదవ స్థానంలో ఉంది. వన్డేల్లో, టి20 క్రికెట్‌లో ప్రపంచకప్ ఉన్నట్లే టెస్ట్‌క్రికెట్‌లోకూడా అత్యంతప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే టోర్నీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్. టెస్ట్‌క్రికెట్‌లో దీనిని ప్రపంచకప్‌అనే భావిసానతరు. ఐసిసి 2019లో తొలిసారి ప్రయోగాత్మకంగా టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌కు శ్రీకారంచుడితే ఒక టీమ్ రెండేళ్లకాలంలో కొన్ని జట్లతో సిరీస్‌లు ఆడుతోంది. దీంతో సిరీస్ పాయింట్లను బట్టి టాప్ రెండు జట్లకు ఫైనల్ నిర్వహించి విజేతను నిర్ణయిస్తారు. మొదటి టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ 2021లో జరిగితే టీమిండియాపై గెలిచి న్యూజిలాండ్ తొలతిసారి డబ్లునయటిసి ఛాంపియన్‌గా నిలిచింది. 2021-23 రెండో టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌లోనూ భారత్‌ఫైనల్ చేరగా ఇక్కడ ఆసీస్ ఈసారి గదను దక్కించుకుంది. ఇపుడు 2023-25 సీజన్‌కుగాను వచ్చే ఏడాది టాప్ రెండు జట్లు ఫైనల్ ఆడతాయి. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో మిగతా మూడు మ్యాచ్‌ల్లో గెలిస్తే ఇండియా అగ్రస్థానానికి చేరే ఛాన్స్ ఉంది.



## రీఎంట్రీలో వినేశ ఫొగట్ గోల్డ్!

**న్యూఢిల్లీ:** భారత స్టార్‌రెజ్లర్ రెండుసార్లుప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యపతక విజేత వినేశ్‌ఫొగట్ రీఎంట్రీలో బేష్ అనిపించింది. రాజస్థాన్‌లోని జైపూర్ వేదికగా అడ్‌హాక్‌క మిటీ నిర్వహిస్తున్న సీనియర్ నేషనల్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్స్‌లోపసిడిపతకం సాధించింది. ఈటోర్నీలో భాగంగా మహిళల 55కిలోల విభాగంలో ఆమె 4-0తేడాతో మధ్యప్రదేశ్‌కు చెందిన రెజ్లర్ జ్యోతిని ఓడించింది. 26 ఏళ్ల వినేశ్ రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్‌బోర్డు తరపున ప్రాతినిధ్యం వహిస్తోంది. ఆమె 16 నెలలపాటు రెజ్లింగ్‌కు దూరంగా ఉంది. గత ఏడాది భారత రెజ్లింగ్‌సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌పై లైంగిక ఆరోపణలపై ఆయన్ను పదవినుంచి తప్పించాలనిరాజీలేని పోరాటం చేసిన రెజ్లర్లకు వినేశ్‌కూడా మద్దతిచ్చింది. గత ఏడాది సెప్టెంబరు అక్టోబరు మధ్య జరిగిన ఆసియా క్రీడల్లో ఫొగట్ పాల్గొనలేదు. మోకాలి గాయం కారణంగా వినేశ్ 2023 ఆసియా నరకీడలనుంచి తప్పుకుంది. వినేశ్ చివరిసారిగా 2022లో బెల్‌గ్రేడ్ వేదికగా ముగిసిన ప్రపంచ ఛాంపియన్స్‌లో పాల్గొంది. ఆ తర్వాత బరిలోకి దిగడం ఇదేప్రథమం కావడం గమనార్హం.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 5:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, చివరికి అమ్మకాల ఒత్తిడితో ఆరంభ లాభాలను కోల్పోయాయి. రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను వెనక్కి లాగాయి. సెన్సెక్స్ 350కిపైగా పాయింట్లు కోల్పోగా, నిఫ్టీ 21,800 పాయింట్ల స్థాయిని కోల్పోయింది. ఉదయం 72,269.12 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్, రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొంది. ఇంట్రాడేలో 71,602.14-72,385.93 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 354.21 పాయింట్ల నష్టంతో 71,731.42 వద్ద ముగిసింది. నిఫ్టీ 82.10 పాయింట్లు పెరిగి 21,771.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.06గా ఉంది. సెన్సెక్స్ బజాజ్ ఫైనాన్స్, భారతీఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతి సుజుకి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టాటా మోటార్స్, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లోముగిసాయి. ఆసియా మార్కెట్లు చాలా వరకు నష్టాల్లోనే



ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 77.09డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, ఔన్సు బంగారం ధర 2039 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి కొత్త మైలురాయికి చేరింది. పబ్లిక్ ఇష్యూ తర్వాత కంపెనీ షేర్లు తొలిసారి రూ.1000 మార్క్‌కు చేరింది. ఓ దశలో 8.8 శాతం లాభంతో రూ.1028 కొత్త గరిష్టానికి చేరింది. చివరికి ఎన్ఎస్ఇలో 5.32శాతం లాభంతో రూ.995.75 వద్ద ముగిసింది. లిస్టింగ్‌కు వచ్చిన తర్వాత తొలిసారి ఎల్ఐసి, జనవరి 23న ఐపిఒ ధరను దాటింది. మరోవైపు పేటిఎం షేర్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగింది.

## వెయ్యిమార్కు దాటేసిన ఎల్ఐసి!

**ముంబై, ఫిబ్రవరి 5:** ప్రభుత్వ రంగంలోని జీవితబీమాసంస్థ షేర్లు వారం ప్రారంభంలో భారీ ఎత్తున పెరిగాయి. తొమ్మిది శాతం వృద్ధిని సాధించి షేరు ధర వెయ్యిరూపాయలకు పెరిగింది. దేశీయ బీమా సంస్థ తాజా గా కొత్త స్కీంను కూడా ప్రకటించింది. మంగళవారం నుంచి అందుబాటులోకి ఉంటుందని, యూనిట్ లింక్డ్ స్కీం అని వెల్లడించింది. దేశీయ మార్కెట్‌కోసం ఈ ప్లాన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఎల్ఐసి స్టాక్ 8.81 శాతం పెరిగి రికార్డుస్థాయికి చేరుకుంది. సోమవారం ఒక్కరోజే 1027.85 రూపాయలుగా నడిచింది. స్టాక్ఇప్పటివరకూ ఈ ఏడాదిలో 18శాతం పెరిగింది. ఎల్ఐసిలో అమలుచేస్తున్న డిజిటల్ పరివర్తనం వల్లనే శరవేగంగా వృద్ధిని సాధిస్తోందని పెట్టుబడుల ఉపసంహరణశాఖ కార్యదర్శి తుహిన్ కాంత పాండే ప్రకటించారు. అసెట్‌మేనేజ్‌మెంట్‌లో




కూడా ఎల్ఐసి ఆస్తులపరంగా స్థిరంగా ఉందని లాభదాయక షేర్లుగా ఇన్వెస్టర్లు భావించేదిశగా ఎల్ఐసి గణనీయంగా కృషిచేస్తోందన్నారు. కొన్నిస్కీంలను నిలిపివేయడం, కొన్ని ఎక్కువ వృద్ధిఉన్నప్పటికీ వాటిని నిలిపివేయడం, మరికొన్ని రిటైల్ స్కీంలను ప్రకటించడం ద్వారా ఎల్ఐసి శరవేగంగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. ఎల్ఐసి ఈ వారంలోనే తన త్రైమాసిక ఫలితాలను వెల్లడించనున్నది. బోర్డు తాత్కాలిక డివిడెండ్‌కూడా అదే రోజు ప్రకటిస్తుంది. ఆర్థికఫలితాలు ఆర్థిక పరిపుష్టిపై ఎల్ఐసి ఇన్వెస్టర్ల కాల్ తీసుకోనుంది. అదేరోజు వివిధ ఫండ్ సంస్థలు, సంస్థాగత ఇన్వెస్టర్లు, బ్రోకరేజీ సంస్థలు కూడా ఈ గ్రూప్‌కాల్‌లో పాల్గొంటాయి. ఎల్ఐసిలో ఇటీవలే ఇద్దరు డైరెక్టర్లు సూపరాన్యుయేట్ అయ్యారు. వారిలో ఒకరు ప్రమీలా శేఖర్, మరొకరు మాలికా ప్రసాద్‌లున్నారని సంస్థ వెల్లడించింది. ఒక్కరోజులోనే ఎల్ఐసి షేర్లు తొమ్మిదిశాతం పెరగడంతో ఇన్వెస్టర్లలో ఉత్సాహం పెరిగింది. భారీ కొనుగోళ్లు జరిగాయి. సంస్థ ఆర్థికసుస్థిరత, నిర్వహణతీరుతెన్నులపై ట్రేడర్లలో విశ్వాసాన్ని చూరగొన్న ఎల్ఐసి ఈ దిశగా మరింతగా ఆర్థిక పరిపుష్టికోసం ప్రయత్నిస్తోంది. అంతేకాకుండా ప్రతినెలా కొన్ని కొత్తకొత్త ప్లాన్లు విడుదలచేస్తూ సామాన్య మధ్య తరగతికిసైతం అందుబాటులో ఉండేవిధంగా పథకాలను ప్రకటిస్తోంది. అందువల్లనే దేశీయ, విదేశీ ఇన్వెస్టర్లలో ఎల్ఐసి పట్ల ఆసక్తిపెరుగుతున్నట్లు అంచనా. శుక్రవారం కంపెనీ తన త్రైమాసిక ఆర్థికఫలితాలను ప్రకటించనున్న క్రమంలోషేర్లు భారీఎత్తున పెరగడంపై ఇన్వెస్టర్లలో జోష్ పెరిగింది.




## 'జీ' విలీనంపై అంతర్జాతీయ ట్రిబ్యునల్‌కు సోనీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** తమతో విలీన ఒప్పందం రద్దు విషయంలో ఎన్‌సిఎల్‌టిని ఆశ్రయించకుండా జీ ఎంటర్‌టైన్‌మెంట్‌ను నిలువరించేందుకు సింగపూర్ మధ్యవర్తిత్వ కేంద్రం నిరాకరించడం తమను నిరాశ పరిచిందని సోనీ గ్రూప్ తెలిపింది. దీన్ని అంతర్జాతీయ ట్రిబ్యునల్‌లో సవాల్ చేస్తామని పేర్కొంది. ఈ విషయంలో తామే గెలుస్తామని విశ్వాసం వ్యక్తం చేసింది. ఒప్పందాన్ని రద్దుచేసుకునే హక్కు తమకు ఉందని, జీ ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి కూడా పరిహారం కోరతామని సోనీ చెప్పింది. జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్‌తో తమ భారత అనుబంధ సంస్థ కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ కుదుర్చుకున్న 10 బిలియన్ డాలర్ల అంటే సుమారు రూ.83వేల కోట్ల విలీన ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు జపాన్‌కు చెందిన సోనీ గ్రూప్ ప్రకటించిన విషయం విదితమే. ఈ ఒప్పందం రద్దుపై జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎన్‌సిఎల్‌టిని ఆశ్రయించింది. సోనీతో కుదిరిన ఒప్పందాన్ని పునరుద్ధరించేలా ఆదేశించాలని కోరింది. మరోవైపు విలీన ఒప్పందాన్ని సకాలంలో అమలు చేయడంలో జీగ్రూప్ విఫలమైందని సోనీ ఆరోపించింది. ఈ విషయంలో నిబంధనల ప్రకారం, పరిహారం కింద దాదాపు రూ.748.5 కోట్లు ఇప్పించాలని సింగపూర్ మధ్యవర్తిత్వ కేంద్రాన్ని ఆశ్రయించింది. ఎన్‌సిఎల్‌టికి వెళ్లకుండా జీ గ్రూప్‌ను నిలువరించాలని కోరింది. దీనిపై తీర్పు వెలువరించిన ఎస్ఐఎసి, ఈ అంశం తమ పరిధిలోకి రాదని తెలిపింది. ఆ సమయంలో ఎన్‌సిఎల్‌టిని ఆశ్రయించిన జీ ఒప్పందాన్ని అమలుచేయడంతోపాటు సోనీ కోరిన పరిహారాన్ని సవాల్ చేసింది. 'జీ'పిటిషన్‌ను స్వీకరించిన ఎన్‌సిఎల్‌టి సోనీకి నోటీసులు జారీ చేసింది. తిరిగిమార్చిలో దీనిపై విచారణ జరుపుతామని తెలిపింది.

## మెగాథెర్మ్ ఇండక్షన్ లిస్టింగ్ భేష్

**ముంబై, ఫిబ్రవరి 5:** మెగాథెర్మ్ ఇండక్షన్ కంపెనీ ఐపిఒ లిస్టింగ్ సోమవారం స్టాక్ మార్కెట్లో ప్రకంపనలు సృష్టించింది. స్టాక్ మార్కెట్లో జాబితా అయ్యే సమయంలో ఐపిఒ 83 శాతం ప్రీమియం రేటు రూ.198 వద్ద జాబితా చేయబడింది. లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు 5శాతం ఎగువ సర్క్యూట్‌కు చేరాయి. లిస్టింగ్ తర్వాత స్టాక్ మరింతగా పెరిగి రూ.207.90 రేటును అందుకుంది. వాస్తవానికి కంపెనీ తన ఐపిఒ కోసం ఇష్యూ ధరను రూ.100నుంచి రూ.108గా నిర్ణయించిన విషయం విదితమే. కంపెనీ షేర్లలో పెట్టుబడి పెట్టేందుకు చివరి అవకాశం జనవరి 25-31 వరకు కంపెనీ అందించింది. ఐపిఒ తన మూడు రోజుల సబ్‌స్క్రిప్షన్ సమయంలో 250 కంటే ఎక్కువ సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమైన చివరి రోజు ఐపిఒ 196.11 రెట్లు సబ్‌స్క్రయిబ్ చేయబడింది. రిటైల్ విభాగం రోజులో 200 కంటే ఎక్కువ సార్లు సభ్యత్వాన్ని పొందింది. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా మార్కెట్ల నుంచి రూ.53.91 కోట్లను విజయవంతంగా సమీకరించింది. ఇందుకోసం కంపెనీ మొత్తంగా 49.92 లక్షల తాజా షేర్లను జారీచేసింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఈ ఎస్ఎంఇ ఐపిఒలో పాల్గొనాలంటే లాట్ పరిమాణాన్ని 1200 షేర్లుగా కంపెనీ నిర్ణయించింది. గత ఆర్థిక సంవత్సరం కంపెనీ నికర లాభం రూ.1,400.41 కోట్లుగా నమోదైంది. కంపెనీ ఆదాయం గణనీయమైన వృద్ధిని సాధించింది.




## ఆర్‌బిఐ గవర్నర్‌గా రాజన్ విఫలం: కేంద్ర ఆర్థిక మంత్రి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ రాజకీయాల్లోకి వస్తున్నారంటూ ఇటీవలప్రచారం జరిగింది. ఓ పార్టీ తరపున ఎంపీగా పోటీచేస్తున్నారని మీడియాలో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి. సెంట్రల్ బ్యాంకు గవర్నర్‌గా తన బాధ్యతలను నిర్వర్తించడంలో రాఘురామ్ రాజన్ విఫలమయ్యారని నిర్మలా సీతారామన్ తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో దేశ బ్యాంకింగ్ వ్యవస్థ సంక్షోభంలో పడిందన్నారు. ఓ పక్క బ్యాంకులు ఇబ్బందుల్లో ఉంటే, ఆ సమయంలో నియంత్రణ సంస్థ ఆర్‌బిఐ పక్క చూపు చూసినట్లు పేర్కొన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను గాడిలో పెట్టడంపై ఆయన శ్రద్ధ చూపలేద న్నారు. రాజన్ బ్యాంకింగ్ రంగంపై కాకుండా మరెక్కడో దృష్టిపెట్టారని ఆర్థిక మంత్రి ఆరోపించారు. బాహ్య ఒత్తిడిని ఎదుర్కొనేందుకు బ్యాంకులు కృషి చేస్తున్నాయని, ఈ విషయంలో వాటిని గైడ్ చేస్తూ నిబంధనల గురించి తెలియ చేయాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు. ఇది చేయడంలో ఆయన విఫలమయ్యారంటూ ఓ ప్రైవేట్ ఛానెల్‌తో జరిగిన ఇంట రాక్షన్‌లో చెప్పుకొచ్చారు. ఆయన మాట్లాడే ప్రతిసారీ ఆర్థికవేత్తగానా లేదా టోపీధరించిన రాజకీయ నాయకుడిగా మాట్లాడుతున్నారా అనేది మొదట స్పష్టం చేయాలన్నారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే 9 నుంచి



10శాతంవృద్ధిని లక్ష్యంగాపెట్టుకోవాలని రఘురామ్‌రాజన్ కొద్ది రోజుల క్రితంసూచించారు. దానిపై నిర్మలా సీతారామన్ ఇలా కౌంటర్ ఇచ్చినట్లు ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.

# వాణిజ్యం

## పేటిఎం షేర్లలో భారీ పతనం

**ముంబై, ఫిబ్రవరి 5:** పేటిఎం షేర్ రోజురోజుకు దారుణంగా పడిపోతుంది. వరుసగా నాలుగు రోజుల్లో దాదాపు 45శాతం నష్టాలపాలయింది. ఒక్కరోజే 10శాతం కంపెనీ షేర్లు నష్టపోయాయి. ఈ రోజు 48.70పాయింట్లు నష్టపోయి ప్రస్తుతం షేర్ ధర రూ.438.50 వద్దకు చేరింది. ఐదురోజులకింద ఈధర రూ.760.65గా ఉండేది. వినియోగదారుల నుంచి డిపాజిట్లు స్వీకరించకుండా పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఆంక్షలు విధించిన విషయం విదితమే. 'పేటిఎం పేమెంట్స్ బ్యాంకు 2024 ఫిబ్రవరి 29 తర్వాత నుంచి డిపాజిట్లను స్వీకరించకూడదు. వినియోగదార్ల ఖాతాలు, ప్రీపెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్‌లు, వాలెట్‌లు, ఫాస్ట్‌ట్యాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డులు తదితరాల్లో క్రెడిట్ లావాదేవీలు లేదా టాప్‌అప్‌లు కూడా అప్పటి నుంచి చేయకూడదు' అని ఆర్‌బిఐ తెలిపింది. పిపిబిఎల్ నిర్ణయం తీసుకుంది. సంస్థ కొన్ని నిబంధనలు ఉల్లంఘించిందని, పర్యవేక్షణ లోపాలు ఉన్నాయని ఆడిట్‌లో తేలినందునే ఆర్‌బిఐ చర్యలు చేపట్టినట్లు తెలిసింది.

### ఎయిర్‌టెల్ లాభాలు రూ.2442 కోట్లు

**ముంబయి, ఫిబ్రవరి 5:** ప్రైవేటు టెలికాం సంస్థ భారతి ఎయిర్‌టెల్ మూడోత్రైమాసికంలో నికర లాభాలు 54శాతం పెరిగి 2442 కోట్లకు చేరాయి. సగటు వినియోగదారుడు నెలకు ఎయిర్‌టెల్‌పై 208 వరకూ ఖర్చుచేస్తున్నట్లు తెలుస్తోంది. ఎయిర్‌టెల్ రాబడులు కూడా ఆరు శాతం పెరిగి 37,900కోట్లకు చేరాయి. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో 1588 కోట్లు సాధించిన లాభాలు ఈసారి 2442 కోట్లకు పెరిగాయి. అలాగే రాబడులుకూడా 35,804కోట్లనుంచి 37,900 కోట్ల రూపాయలకు పెరిగాయి. రాబడులపరంగా కొంతమేర ఆఫ్రికా ఖండంలోని దేశాల్లో కరెన్సీ మార్పుల వల్ల కూడా కొంత ప్రభావితం అయినట్లు కంపెనీ వివరించింది. బిఎస్ఇలో ఎయిర్‌టెల్ షేర్లు మూడుశాతం దిగువన అంటే 1113.1 రూపాయలుగా ట్రేడ్ అయ్యాయి. మొత్తంగా చూస్తే కంపెనీ నికర రుణం 1.42 లక్షల కోట్లకు తగ్గింది. అంతకు ముందు ఏడాది ఇదే కాలంలో 1.54 లక్షల కోట్లుగా ఉంది. భారత్ ఎయిర్‌టెల్ రాబడులు 11.4శాతం పెరిగి 27,811 కోట్లుగా ఉన్నట్లు కంపెనీ వివరించింది. ఇప్పటి వరకూ తమకు 34.56 కోట్ల మంది కస్టమర్లు ఉండగా 4జి, 5జి డేటా కస్టమర్లు 24.5కోట్లకు పెరిగారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.